ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ ఆదివారం, 29 సెప్టెంబర్ 2024 సంపుటి: 17 సంచిక: 143 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:11 PM. దిన ఆనందాది యోగము :

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

పేదలకు న్యాయందక్కేలా చూడండి

న్యాయవ్యవస్థలోనూ కృత్రిమమేధ అమలు

నల్సార్ విద్యార్థులకు డిగ్రీలు, బంగారు పతకాలు ప్రదానం

నల్సార్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

హైదరాబాద్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమమేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. కృత్రిమ మేధ పేదలకు అందుబాటులోకి రావాలని, వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ధనికులతో పోలిస్తే పేదలు న్యాయం పొందలేక పోతున్నారని.. మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్ము అన్నారు. నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని మిగతా 2లో..

కమిషన్‌కు తప్పడు సమాచారం ఇస్తారా!?

ఈఎన్సీ వెంకటేశ్వర్లు తీరుపై జస్టిస్ పీసీ ఘోష్ ఆగ్రహం

హైదరాబాద్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లుపై జస్టిస్ పీసీ ఘోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీకెంట్ ఫైల్స్‌పై వెంకటేశ్వర్లు చెప్పిన సమాధానంపై మండిపడ్డారు. తన వద్ద ప్లాన్స్, డిజైన్స్ ఉన్నాయని... కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తారా?అని జస్టిస్ ఘోష్ ప్రశ్నించారు. గతంలో కాళేశ్వరం ఈఎన్సీగా పని చేసిన వెంకటేశ్వర్లు శనివారం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. వివిధ అంశాలకు సంబంధించి ఆయను కమిషన్ ప్రశ్నించింది. మిగతా 2లో..

అన్ని సేవలు కలిపి డిజిటల్ కార్డులు

రేసన్‌కార్డు వివరాల ఆధారంగా రూపకల్పన

మహిళల పేరుతో జారీకి సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డుల స్థానంలో అన్ని సేవలనూ కలిపి ఒకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై సిఎం రేవంత్ సమీక్షించి పథకాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలని సూచిచారు. ఈ క్రమంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ, విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి శని వారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం జారీ చేసే ఫ్యామిలీ డిజిటల్ మిగతా 12లో..

యాదాద్రి విమానగోపురానికి బంగారు తాపడం

కమిటీని వేసి అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం

భద్రాచలం విస్తరణకై భూసేకరణకు నిర్ణయం

యాదాద్రి,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సారథ్యంలో జరిగిన సమావేశాల్లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి చొరవతో దేవాలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనులు ప్రారంభించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అనుమతి ఇచ్చారు. వెంటనే ఆ పనులను ప్రారంభించాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. మిగతా 12లో..

మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

పేదల కన్నీళ్లపై అభివృద్ధి ఎలాసాధ్యం?

- మాజీమంత్రి హరీష్‌రావు విమర్శలు
- మూసీ సుందరీకరణలో రేవంత్ ఘరానా మోసం
- మూడింతలు అంచనాపెంపు వెనుక కుట్రలు: కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో జనతాగ్యారేజ్
- రండి.. సమస్యలు చెప్పండని నేతల పిలుపు
- క్యూకట్టిన హైడ్రా బాధితులు.. సమస్యలు వింటున్న నేతలు

హైదరాబాద్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): మూసీలో గోదావరి నీళ్లు పారిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. పేద, మధ్య తరగతి ప్రజల కన్నీళ్లు పారిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలని, వారి గోసలు కాదని చెప్పారు. పేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటని ప్రశ్నించారు. మీ సోదరుడికి నోటీసులు ఇచ్చి, పేదల ఇంటికి బుల్డోజర్లు పంపుతారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితులతో హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదల ఇండ్లు కూల్చి మూసీపై పెద్ద భవనాలకు అనుమతి ఇస్తామంటున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మిగతా 2లో..

హైడ్రా అంటే.. భద్రత, భరోసా

- హైడ్రాను బూచిగాచూపి తప్పడు ప్రచారం
- ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే
- హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడాలేదు
- కబ్జాల వెనుక ఎందరో పెద్దలు ఉన్నారు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ
- మూసీ నిర్వాసితుల్ని అన్నివిధాలుగా ఆదుకుంటాం
- మూసీ సుందరీకరణతో మారనున్న భాగ్యనగరం
- వర్షాకాలంలో వరదలు రాకుండా విస్తరణ
- ఇప్పటికే ప్రణాళికలు రూపొందించిన ప్రభుత్వం
- కార్పోరేషన్ ఎండి దానకిశోర్ వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ఇళ్లు, విల్లాలు కట్టుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ఉండాలంటే చెరువులను రక్షించుకోవాల్సి ఉందన్నారు. ఎండి దానకిశోర్‌తో కలసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.కొన్ని కట్టడాలు కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తోందని కితాబు ఇచ్చారు. ఇప్పుడేమో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం మిగతా 2లో..

కాంగ్రెస్ కొరివితో తలగోక్కుంటోంది

హైడ్రా కూల్చివేతల్లో అంతా హిందూ బాధితులే

కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై ఫోకస్ పెట్టిన హైడ్రా జెట్‌స్పీడులో కూల్చివేతలు చేపట్టింది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పేదలకు చెందిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా తీరుపై కేంద్ర మంత్రి స్వయంగా పాట పాడి వినిపించారు. 'పారాణి ఇంకా ఆరలేదు. తోరణాల కలవాడనేలేదు అంటూ పాట పాడి సెటైర్లు విసిరారు. ఇప్పటి వరకు జరిగిన కూల్చి వేతలన్నీ హిందువులవే అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. మిగతా 2లో..

కాంగ్రెస్‌లో బీసీలకు పెద్దపీట

త్వరలోనే కార్యవర్గం కూర్పుపై చర్చిస్తా

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): భవిష్యత్‌లో బీసీలకే ఎక్కువ సీట్లు ఇస్తామని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే టీపీసీసీ కార్యకర్గ విస్తరణ చేపడతామని.. డీసీసీ బాధ్యతలు ఎమ్మెల్యేలకు ఇవ్వాలనే ప్రతిపాదన ఉందని వెల్లడించారు. పీసీసీ కార్యకర్గ విస్తరణపై త్వరలోనే మిగతా 2లో..

హెజ్‌బొల్లా అధినేత అబ్బాస్ అల్ ముసావి హతం

ఇజ్రాయెల్ దళాలు హతమార్చినట్లు ధృవీకరణ

న్యూఢిల్లీ,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): పేజర్, వాకీటాకీలను పేల్చి హెజ్‌బొల్లాను కంగుతినిపించిన ఇజ్రాయెల్ ఆ వెంటనే ఆ గ్రూప్‌ను కోలుకోనీయకుండా నాయకత్వ హోదాలో ఉన్నవారిని మట్టుపెట్టడం మొదలు పెట్టింది. చివరకు హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను హతం చేసినట్లు తాజాగా ప్రకటించింది. దీంతో మిగతా 12లో..

కేబీఆర్ పార్కు చుట్టూ 6జంక్షన్ల అభివృద్ధి

రూ.826 కోట్ల ప్రాజెక్టుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం

హైదరాబాద్,సెప్టెంబర్28 (ప్రజాజ్యోతి): నగరంలోని కేబీఆర్ పార్కు చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.826 కోట్లతో ఆరు జంక్షన్లను అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదముద్ర వేశారు. ఇటీవల మిగతా 2లో..

బిజెపి సభ్యత్వ నమోదు లక్ష్యం చేరుకోవాలి

స్థానిక సమస్యలపైనా పోరాడుతుండాలి

పార్టీ శ్రేణులకు బిజెపి అధ్యక్షుడు నడ్డా సూచన

ముఖ్యనేతలతో సభ్యత్వంపై హైదరాబాద్‌లో సమావేశం

హైదరాబాద్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): 15 రోజుల్లో నిర్దేశించుకున్న సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి నడ్డా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ సభ్యత్వ నమోదుపై దేశ వ్యాప్తంగా పర్యటిస్తున్న ఆయన.. శనివారం పాట్నా నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట చేరుకున్నారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు రాష్ట్ర పదాధికారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పార్టీ సభ్యత్వ నమోదుపై ఆరా తీశారు. మిగతా 12లో..

సంపాదకీయం

కాశ్మీర్‌పై పాక్ ప్రేలాపనలు

కాశ్మీర్‌లో ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. ఉగ్రవాదులు విజృంభిస్తూ..భారత్‌ను అల్లకల్లోలం చేయాలన్న లక్ష్యంతో బరితెగించి కాల్పులకు తెగబడుతున్నారు. పాక్ ఉగ్రవాదులను ఎగదోస్తున్నా..అక్కడి ప్రజలు శాంతినే కోరుకుంటున్నారు. భారత్‌నుంచి విడివడ్డ మనతాను ముక్క పాక్ కుయుక్తులు ఆగడం లేదు. ఉగ్రవాదుల కంపెనీని పెట్టి మనమీదకు ఎగదోస్తూనే ఉంది. ఇది చాలదన్నట్లుగా ఐక్యరాజ్య సమితి వేదికగా పాక్ ప్రధాని షెహబాజ్ కాశ్మీర్‌పై ప్రేలాపనలు దారుణంగా ఉన్నాయి. ఇలాంటి వారిని మన ప్రజాస్వామ్య వాదులు అంటే ఇండియా కూటమి పార్టీల సభ్యులు ప్రోత్సహిస్తున్నారు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ పునరుద్ధ రిస్తామని వీరంతా కంకణం కట్టుకున్నారు.వీరికి మద్దతుగా పాక్ ప్రధాని ప్రేలుతున్నారు.దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యింది. ప్రజలంతా జనజీవన స్రవంతిలో కిశారు. ఇప్పుడు అక్కడున్న సమస్యల్లా పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం తప్ప మరోటి కాదు. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతు న్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు రావణకాష్ఠంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి ప్రభుత్వం సాహసోపేత చర్యలకు పూనుకుంది. దీనిని సమర్థించాల్సిన రాకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయం కోసం కాశ్మీర్‌ను మళ్లీ భారత్ నుంచి వేరు చేసే దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారు. అదే 370 ఆర్టికల్ పునరుద్ధరణ. ఈ దశలో పక్క దేశం పాక్ ప్రధాని కూడా వీరు కోరుకున్నట్లుగానే ఐక్యరాజ్యసమితిలో మాట్లాడారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం కారణంగా ఇంతకాలం కాశ్మీర్‌లో లక్షలాది మంది ప్రాణాలు అర్పించారు. ఈ క్రమంలో కాశ్మీర్ సమస్యలను సవాల్‌గా తీసుకుని, కాశ్మీర్‌ను జల్లెడ పట్టి ఉగ్రవాదుల ఏరివేతకు సంకల్పం తీసుకోవాలి. ఇజ్రాయిల్ తరహా లో కాశ్మీర్‌ను చక్కబెట్టుకోవాలి. శ్రీలంక తరహాలో సైనిక చర్యకు దిగాలి. ప్రపంచ దేశాలు, విపక్షాలు ఎవరు ఏమి చెప్పినా ఇక ఉపేక్షించడానికి ఇది సమయం కాదు. తక్షణమే ఉగ్రవాద నిర్మూలనమే లక్ష్యంగా కాశ్మీర్ ఆపరేషన్ జరగాలి. దేశాన్ని రక్తపాతంలోకి నెడుతున్నక ఉగ్ర మూకలను కత్తికో కండగా చీల్చి చెండాడాలి. భారత్ గడ్డపై ఉగ్రవాదం చేయలేమన్న భయం ఉగ్రవాదుల్లో, ప్రధానంగా పాక్‌లోనే కల్పించాలి. ఉగ్రమూక లను పెంచి పోషిస్తున్న పాక్‌కు మాటలు చెప్పడం మాని అవసరమైతే ఉగ్రమూకలపై దాడులకు తెగించాలి. ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయాలి. మరోమారు కాశ్మీర్‌లో అడుగు పెట్టలేమన్న రీతిలో ఉగ్రవాదులకు బుద్ధి చెప్పాలి. 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో ఉగ్రవాదులు ఘాతుకాలను అరికట్టే క్రమంలో సైన్యం చేస్తున్న కృషి అభినందనీయం. వారు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. తమ ప్రాణాలు పణంగా పెడుతున్నారు. క్రమంగా పరిస్థితి గాడిలో పడేలా చేస్తున్నారు. ఇంతకాలం ఇస్లామిక్ తీవ్రవాద ముసుగులో ఉగగ్రవాదులు హిందూ పండిట్లు లక్ష్యంగా కాల్చివేతలకు తెగబడుతూ వచ్చారు. అందుకే కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతను సీరియస్‌గా తీసుకోవాలి. అలాగే అక్కడి పండంట్లతో పాటు సామాన్య ప్రజలకు రక్షణ కల్పించాలి. 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ప్రేరేపిత్ ఉగ్రవాదులు మరింతగా పెట్రేగి పోతున్నారు. పాకిస్థాన్ కూడా ఉగ్రవాదులకు మద్దతు ఆపడం లేదు. శ్రీలంకలో తమిళ తీవ్ర వాదులను ఏరేసినట్లుగా అక్కడా ఏరి పారేయాలి. కాశ్మీర్ విషయంలో పాక్‌ను ఏకాకిని చేయడంతో పాటు అవసరమైతే ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై దాడులకు దిగాలి. ప్రధానంగా చొరబాట్లను అరికట్టడం, ఉగ్రవాద ప్రేరేపిత కార్యక్రమాలకు దూరంగా ఉండడం పాక్ చేయలేక పోతోంది. అందుకే ప్రపంచంలో దాని పరువు పోయింది. ద్వైపాక్షిక చర్చలు పట్టాలపైకి ఎక్కి, సామరస్య పూర్వక సంబంధాలు ఏర్పడాలన్న భావనను పాక్ అలవర్చుకోవడం లేదు. అంతేగాకుండా తమ ఉగ్రవాద కార్యకలాపాలను కప్పి పుచ్చుకోవడానికి ఐక్యరాజ్య సమితి వేదికగా అప్పుడప్పుడూ మాటలు పేలుతోంది. ఇరు దేశాల ప్రజల శాంతి కోరుకుంటున్నా అక్కడి పాలకులు, ఉగగ్రవాదులకు ఇస్తున్న ఊతం కారణంగా ఏళ్లుగా నరమేథం సాగుతోంది. పాకిస్తాన్‌లో రాజకీయాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా శాసించే సైన్యం, అక్కడి మత ఛాందసవాద శక్తులు భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ఎగదోయడానికి ప్రయత్నిస్తున్నంత కాలం కాశ్మీర్‌లో శాంతి నెలకొనదని గుర్తించాలి. గత అనుభవాల దృష్ట్యా సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం పాక్ ఎప్పుడూ ప్రయత్ని స్తూనే ఉంటుంది. భారత్‌తో సత్సంబంధాలు నెలకొనడం పాకిస్తాన్ సైన్యానికి కానీ, అక్కడి మత ఛాందస శక్తులకు కానీ ఎంత మాత్రమూ ఇష్టముండదు. సైన్యం, మతఛాందసవాద గ్రూపుల అభిమతానికి విరుద్ధంగా అక్కడి పాలకులు స్వతంత్రంగా వ్యవహరిస్తారా..అన్నది ప్రశ్నార్థకమే. కాశ్మీర్‌పై వేర్పాటువాద గ్రూపులకు సాయాన్ని నిలిపివేయడంలో పాక్ పాలకులు తీరు మారడం లేదు. అందువల్ల మనమే వ్యూహం మార్చాలి. కాశ్మీర్ ప్రజల్లో భరోసా కల్పించడానికి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడం ద్వారా ఏమీ సాధించలేమని గుర్తించాలి. కాశ్మీర్‌లో కల్లోలం సృష్టించేందుకు జిహాదిస్టు గ్రూపులు పాకిస్తాన్ భూ భాగాన్ని ఎట్టి పరిస్థితుల్లో ను ఉపయోగించు కోకుండా భారత్ దాడులకు తెగించాలి. సరిహద్దుకిరువైపులా వున్న విచ్ఛిన్నకర గ్రూపు లను నిర్మూలించడంలో భారత్ ముందడుగు వేయాలి. పాకిస్థాన్ గడ్డపై బలం పెంచుకున్న జైష్ ఎ మహ్మద్ ఉగ్రవాద సంస్థ పై ఇక యుద్ధం ప్రకటించాలి. ఎన్ని దాడులు చేసినా భారత్ ఏమి చేస్తుందిలే అన్న ఉగ్రవాదుల ధీమాకు గట్టి సమాధానం ఇవ్వాలి. కాశ్మీర్‌లో శాంతిని నెలకొల్పాలని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఓ రకంగా మెహబూబా ముఫ్తీ, ఒమర్ కుటుంబాలకు తోడు ఇండియా కూటమి సభ్యులు తూట్లు పొడుస్తున్నారు. అక్కడ ఉగ్రవాదులను ఏరివేయాలన్న సంకల్పాన్ని దెబ్బతీస్తున్నారు. కాశ్మీర్ అభివృద్ధికి వేలకోట్ల రూపాయను కేటాయించినా, అక్కడ యువత పాక్ ఉగ్రవాద ఉచ్చులో ఇరుక్కుంటూ భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటోంది. తొలిదశలో స్వాతంత్ర్యానంతరం నెహ్రూ అవలంబించిన విధానాల కారణంగా అక్కడ తీవ్రవాదం వేల్లూనుకుంది. ఉగ్రమూకలు తిష్టవేసి హిందువు లను ఊచకోత కోశాయి. లక్షలాది కుటుంబాలను తన్ని తరిమేశాయి. అక్కడే ఉండాలనుకున్న వారిని బలవంతంగా మతం మార్చారు. కాశ్మీర్ పండిట్లను ఊచకోత కోసి,మతం మార్చి నానాహింసలు పెట్టిన సంగతిని మరచిపోలేం. ఇన్ని ఘోరాలు జరిగినా ఏనాడు పట్టించుకోని ప్రభుత్వాలు అక్కడ రాజ్యం ఏలాయి. తమ జాగీర్‌గా వారు అధికారం సాగించారు. కశ్మీర్ సమస్య ఈనాటిది కాదని, ఎప్పటి నుంచో ఉందని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకు తగిన చికిత్స చేయాల్సిందే.

కాంగ్రెస్ కొరివితో తలగోక్కుంటోంది

మొదటిపేజీ తరువాయి..

ముస్లింలకు సంబంధించిన ఏ ఒక్క బిల్డింగ్ కూల్చలేదన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోందని అన్నారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ హైడ్రా నిర్ణయం వల్ల పేదలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. రేపు మూసీ వల్ల పేద ప్రజలకు తీరని అన్యాయం జరగనుందన్నారు. మూసి పేరిట లేని ఇబ్బందులు తెస్తున్నారని తెలిపారు. గతంలో ఒకాయన ఇలా అని ఫామ్ హౌస్ లో పడుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. జీతాలు ఇవ్వడానికి, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలకు డబ్బులు లేవని.. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఒకటే గతి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతోందంటూ కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులే అంశంగా ఎన్నికలకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సిద్ధమా అంటూ సవాల్ విసారారు. గతంలో ఇచ్చిన నిధులపై లోకల్ బాడి ఎన్నికలకు రావాలి అంటూ రెండు పార్టీలకు బండి ఛాలెంజ్ విసిరారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మనవి చేశారు. అలాగే హిందువులపై జగన్ మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి నైతికంగా ఫెయిల్ అయ్యారన్నారు. మక్కా , వాటికన్ సిటీలకు వెళితే కొన్ని నిబంధనలు ఉంటాయని.. దానిమీద మాట్లాడే దమ్ము జగన్మోహన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. హిందువులపై మాట్లాడి జగన్‌మోహన్ రెడ్డి మరింత అపవాదు మూటగట్టు కున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దళితులకు గుడి ప్రవేశం ఇవ్వలేదని.. అదే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఫాలో అవుతున్నారన్నారు. మదర్సలపై మాట్లాడే అర్హత ఒవైసీకి లేదన్నారు. ఓల్డ్ సిటీ న్యూ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్.. బండి సంజయ్‌ను బచ్చగాడు అన్నాడు.. బచ్చగాడి దమ్ము ఏంటో చూశారు అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

పేదలకు న్యాయందక్కేలా

చూడండి

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు. రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, స్నాతకోత్సవ ప్రసంగంలో చట్టంలోని వివిధ రంగాలలో నల్సార్ కృషిని ప్రశంసించారు. ప్రధానం గా నల్సార్ జంతు సంరక్షణ చటాల గురించి చేస్తున్న కృషిని ప్రస్తావించారు. ఒరిస్సా ప్రభుత్వంలో తాము మత్స్యశాఖ, జంతు వనరుల అభివృద్ధి మంత్రిగా ఆమె గతంలో పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, జంతువుల రక్షణ, సంక్షేమం గురించి ప్రజలను చైతన్యం చేయడంలో ఈ జంతు సంరక్షణ చట్టాల అవగాహన అత్యవసరం అని అన్నారు . భారతదేశంలోని ప్రాచీన భారత పరిపాలన, న్యాయ సంప్రదాయాలను గురించి మాట్లాడారు. కౌటిల్యుని అర్థశాస్త్రములో , ప్రాచీన భారత్ దేశంలో చట్టపరమైన పరిపాలనా వివరణ ఉన్నది అని తెలిపారు . దక్కన్ ప్రాంతంలో రచించబడిన అపస్తంభధర్మసూత్రాలను ఆమె ప్రస్తావించింది. దేశం ఉన్నత న్యాయ సంప్రదాయాన్ని పట్టభద్రులు గుర్తుఉంచుకోవాలని ఆమె ఉద్బోధించారు .మహాత్మా గాంధీ ,డా. బి.ఆర్ అంబేద్కర్ లనుప్రస్తావిస్తూ,కరుణ వృత్తి పర నైపుణ్యాల సమ్మేళనం ఆ మహా మానవులు అందించిన సూత్రమని అన్నారు . సున్నితత్వం న్యాయబద్ధతఅనే రెండు గుణాల కలయికగా ఆ మహా నాయకులు ఉండినారు అని ఆమె కొనియాడారు. విజయవంతమైన వృత్తి జీవితాన్ని పొందాలనుకునే న్యాయ నిపుణుల కోసం ఆ విలువలను పాటించాలి అని ఆమె చెప్పారు . మన రాజ్యాంగ విలువ లో కీలకమైన సామాజిక న్యాయం అనే భావనను లోతుగా అర్థం చేసుకోవాలని పట్టభద్రులకు ఆమె సూచించారు . నిజాయితీ, ధైర్యం విలువలకు కట్టుబడి సానుకూల సామాజిక మార్పులకు సారథులు గా నూతన స్నాతకులుఉండాలని ఆమె కోరారు. బంగారు పతకాల విజేతలలో బాలిక విద్యార్థులు పతకాలు బాలురు కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని అధ్యక్షుడు ముర్ము తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో అనేక ఉన్నత విద్యాసంస్థల్లో బాలికా విద్యార్థులు మంచి ప్రతిభను చూపుతున్నారు అనిఆమె అన్నారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ కుమార్తెలు తమ ఉన్నత ప్రదర్శన తో మనల్ని గర్వపడేలా చేస్తున్నారని ఆమె అన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన అమ్మాయిలు ఇతర మహిళలు, తక్కువ ప్రాధాన్యత కలిగిన బాలికలకు సహాయం,సాధికారత కల్పించాలని ఆమె ఉద్బోధించారు. నల్సార్ విశ్వవిద్యాలయం మహిళా న్యాయవాదులు,న్యాయ విద్యార్థులతో కూడిన దేశవ్యాప్త నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఈ నెట్‌వర్క్ మహిళలపై అఘాయిత్యాలను అరికట్టడానికి, అలాంటి అఘాయిత్యాల కేసులను ఎదుర్కోవడానికి సంఘటిత ప్రయత్నాలు చేయడానికి ఎంతో పని చేయగలదు అన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు. నల్సార్ గ్రాడ్యుయేట్‌లు సామాజిక న్యాయం అభివృద్ధికి సమర్థవంతమైన సాధనంగా ఉండాలని ,మన జాతీయ లక్ష్యాలను సాకారం చేసుకునేందుకు విలువైన సహకారం అందించాలని కోరుతూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు. నల్సార్ యూనివర్శిటీ ఆఫ్ లా వైస్ ఛాన్సలర్ ప్రొ.కృష్ణదేవరావు తన సంక్షిప్త స్వాగత ప్రసంగంలో వికలగుల హక్కుల చట్టాలు , బాలల హక్కులు, ఖైదీల హక్కులు సంస్కరణల రంగాలలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో నల్సార్స్ సాధించిన విజయాలను గురించి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయానికి ఆర్థిక సహాయం అందించినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతర్విభాగ అధ్యయనాలు చేయడం ఆధునిక విద్యారంగంలో చాలా ప్రధానం అని, నల్సార్ బోధనా అభ్యసన పరిశోధన కార్యక్రమాన్ని విస్తరించడానికి, యూనివర్శిటీ విద్య విభాగాలను వైవిధ్యపరచడానికి ఉదారంగా సహాయం అందించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా 57 బాగారు పతకాలను రాష్ట్రపతి బహూకరించారు. బీ ఏ ఎల్ ఎల్బతః కి చెందిన భవ్య జోహారి డి పది బంగారు పతకాలతో బంగారు పతకాల పట్టికలో అగ్రస్థానంలో ఉండగా, అదే తరగతికి చెందిన కుమారి అమిషి ఏడు పతకాలతో రెండవ స్థానంలో నిలిచారు. నల్సార్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ జస్టిస్ అలోక్ ఆరాధే, గౌరవ అతిథి, గౌరవనీయులైన జస్టిస్ పి.ఎస్. నరసింహ, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి పట్టభద్రులైన విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మొత్తం 582 డిగ్రీలను ప్రదానం చేశారు. వాటిలో ఎనిమిది పీహెచ్‌డీలు, లా మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో వరుసగా 68 మరియు 48 మాస్టర్స్ డిగ్రీలు ఉన్నాయి, 115 మరియు 28బ్యాచిలర్స్ డిగ్రీ ఇన్ లా మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ల లో , ప్రదానం చేయబడ్డాయి.ఆనంద ఉత్సాహాలతో స్నాతకోత్సవం ముగిసింది.తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహులు పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా ఛాన్సలర్ అలోక్ ఆరాధే ఈ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. స్నాతకోత్సవ ఊరేగింపునకు ప్రొఫెసర్.ఎన్.వాసంతి రిజిస్ట్రార్ నల్సార్ విశ్వవిద్యాలయం నేతృత్వం వహించారు.అంతకు ముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి.. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ జితేందర్ స్వాగతం పలికారు. రాష్ట్రపతి రాకతో నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

కేబీఆర్ పార్కు చుట్టూ 6జంక్షన్ల అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

ఆరు జంక్షన్ల అభివృద్ధి సమూనా వీడియోలను జీహెచ్ఎంసీ విడుదల చేసింది. హెచ్‌సీఐటీఐ ప్రాజెక్టులో భాగంగా వీటిని రెండు ప్రాజెక్టులుగా జీహెచ్ఎంసీ అభివృద్ధి చేయనుంది. మొదటి ప్యాకేజీలో రూ.421 కోట్లతో జూబ్లీహిల్స్ చెక్ పోస్టు జంక్షన్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ అభివృద్ధి చేయనున్నారు. రెండో ప్యాకేజీలో రూ.405 కోట్లతో రోడ్ నెం.45 జంక్షన్, ఫిల్మ్ నగర్ జంక్షన్, మహారాజా అగ్రసేన్ జంక్షన్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ల అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించారు.

కాంగ్రెస్‌లో బీసీలకు పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

ఏఐసీసీ పెద్దలను కలుస్తామని పేర్కొన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేరికలతో స్థానిక కాంగ్రెస్ నేతలు ఇబ్బంది పడుతున్నది వాస్తవమేనని.. కొత్త పాత నేతల మధ్య సమన్వయం కోసం ప్రయత్నిస్తు న్నామని చెప్పారు. మల్లన్న సాగర్ బాధితులకు న్యాయం చేయాలన్న బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మల్లన్న సాగర్ బాధితుల కన్నీళ్లు హరీష్

రావుకు కనిపించలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్ నిర్వాసితులను పరామర్శించేందుకు మేము వెళ్తే మమ్మల్ని పోలీసులు అరెస్ట్ చేయలేదా అని నిలదీశారు. మల్లన్న సాగర్ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా న్యాయం చేస్తోందన్నారు. హైడ్రా, మూసీ అభివృద్ధితో సామాన్యులకు కొంత ఇబ్బందైనా.. హైదరాబాద్ మొత్తానికి లాభం జరుగుతుందని స్పష్టం చేశారు.

హైడ్రా అంటే.. భద్రత, భరోసా

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నారు. అక్రమకట్టడాలను మాత్రమే కూల్చివేశాం. అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అమీన్‌పూర్‌లో ఒక ఆసుపత్రిపై అధికారులు గతంలో చర్యలు తీసుకున్నా మళ్లీ నిర్మించారు. ఆ ఆసుపత్రిని కూల్చిన సమయంలో అందులో రోగులెవరూ లేరు. వీడియోకూడా రికార్డు చేశాం. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశాం.. దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను ఎక్కడా కూల్చలేదని వివరించారు. ముందస్తు సమాచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయడంలేదు. సరైన సమయం ఇచ్చిన తర్వాతే ఆక్రమణలు కూల్చివేస్తున్నాం. ఇటీవల కూకట్‌పల్లి నల్ల చెరువులో ఆక్రమణలు కూల్చివేశాం. పేదలు, మధ్యతరగతి ప్రజలు చెరువులు ఆక్రమించరు. అక్రమ కట్టడాల వెనుక పెద్దవాళ్లు ఉన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే ముఖ్యమంత్రి హైడ్రాను తీసుకొచ్చారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తుంటే చూస్తూ ఊరుకోం. ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు చెరువులు నాలాలను కాపాడుకోలేం. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదు. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికికి చెందిన కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయి. విద్యా సంవత్సరం నష్టపోతారనే వాటిపై చర్యలుతీసుకోలేదు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత. హైడ్రాను బూచిగా చూపించి ప్రజలను భయపెడితే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుంది. చెరువులు, ప్రభుత్వ భూములను ఎవరూ కాపాడలేరు. జన్వాడ ఫామ్‌హౌస్ 111 జీవో పరిధిలో ఉంది. 111 జీవో హైడ్రా పరిధిలోకి రాదని రంగనాథ్ వివరించారు. చెరువులు, నాలాలు కాపాడడమే హైడ్రా లక్ష్యమని వెల్లడించారు. ఆర్టికల్ 21 ప్రకారం.. పరిశుభ్రమైన వాతావరణం రైట్ టూ లైఫ్ ఉద్దేశమన్నారు. హైడ్రా డిజాస్టర్ మేనేజ్మెంట్, ఎసెట్ ప్రొటెక్ట్ ఉద్దేశ్యం.. వాటి పరిరక్షణ మా బాధ్యత అని పేర్కొన్నారు. నదులు, చెరువులు, నాలాలు ప్రజల ఆస్తులేనన్నారు. సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆయన తెలిపారు. కొందరు బలవంతులు అక్రమ కట్టడాల వెనుక ఉన్నారన్నారు. అనధికార ఆస్తులను కూల్చివేశామన్న ఆయన.. ఇప్పటి వరకు 21, 22 ప్రాంతాల్లో కూల్చివేతలు చేశామన్నారు. కొంతమంది దుండిగల్, అమీన్‌పూర్ ప్రాంతంలో నకిలీ పర్మిషన్లు ఇచ్చారు. అలా పర్మిషన్లు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేశామని.. పంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేశామన్నారు. కొంతమంది ఆస్తులు కొనుగోలు చేసే ముందు సరైన విచారణ చేయకుండా కొనుగోలు చేస్తున్నారని.. పంచాయతీ పర్మిషన్లు క్యాన్సిల్ చేసిన తర్వాత కూడా కొందరు నిర్మాణాలు చేపట్టారన్నారు. తప్పులు చేసిన బిల్డర్లపై క్రిమినల్ కేసులు పెడుతున్నామన్నారు.సున్నం చెరువులో వెంకటేష్ అనే వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకున్న వ్యక్తి ట్యాంకర్ల బిజినెస్ చేస్తాడని.. ఒకరోజు ఆదాయం లక్షకు పైనే ఉంటుందన్నారు. ఎఫ్టీఎల్‌లో ప్రజలు నివాసం ఉండే సముదాయాల జోలికి వెళ్లడం లేదన్నారు. కూల్చివేతలకు సంబంధించి సంబంధిత ఇంటి యజమానులకు సమాచారం ఇస్తున్నామన్నారు. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకోవడం వెనుక వేరే కారణం ఉందన్నారు. హైడ్రా అంటే ఒక భరోసా? హైడ్రాను భూచి, రాక్షసిగా చూపించొద్దని రంగనాథ్ సూచించారు. దేశంలో ఎక్కడా హైడ్రా లాంటి వ్యవస్థ లేదన్నారు. హైడ్రాను భయంగా చూపొద్దు.. హైడ్రా అంటే బాధ్యత, భరోసా అని పేర్కొన్నారు. పర్మిషన్ ఉందని చెబుతోంది తప్పు.. ఒకవేళ పర్మిషన్ చూపినా అవన్నీ తప్పు.. వాటి సమయం ముగిసి ఎంతో కాలం అవుతుందన్నారు. మూసీ నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాన కిషోర్ తెలిపారు. మూసీ సుందరకీరణ అవసరమని, హైదరాబాద్ అభివృద్ధిలో అది ఓ భాగమని అన్నారు. దీనికి అందరూ సహకరించాలని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు, నిర్వాసితుల తరలింపు, బాధితుల ఆందోళన తదితర అంశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.గతంలో మూసీకి వరదలు భారీగా వచ్చేవి, అప్పట్లోనూ నిర్వాసితులను తరలించారు. గతంలో మూసీ సుందరీకరణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య పలు సూచనలు చేశారు. ఇటీవల ఖైరతాబాద్‌లో 20 నిమిషాల్లో 9 సె.మీ కుపైగా వర్షపాతం నమోదైంది. చిన్న వర్షాలకే హైదరాబాద్ ముంపునకు గురవుతోంది. నగరంలో ప్రస్తుతం కోటి జనాభా ఉంది. మూసీ పరివాహక ప్రాంతం మురికికూపంలా మారింది.. దాన్ని మార్చాలి. మూసీకి వరదలు వస్తే ఇబ్బందులు పడేది ప్రజలే. కుచించుకుపోయిన మూసీని విస్తరించడమే మా లక్ష్యం. మూసీ సుందరీకరణ ద్వారా ఉద్యోగ అవకాశాలు వస్తాయి. మూసీ పరిధిలోని ఎమ్మెల్యేలను తీసుకొని క్షేత్ర పర్యటనకు వెళ్తాం. 2030 కల్లా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ 250 బిలియన్ డాలర్లకు చేరుతుంది. మూసీలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. 2026 జూన్ లోపు మూసీ నదిలో మంచినీరు ప్రవహించాలని సీఎం ఆదేశించారు. నదిలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు రూ.3,800 కోట్లు వ్యయం చేస్తున్నాం. మూసీ రివర్‌ఫ్రంట్ పక్కనే పార్కులు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తాం.

55 కి.మీ పొడవైన ఈస్ట్, వెస్ట్ కారిడార్లు నిర్మిస్తాం. దీంతో నగరంలో ట్రాఫిక్ తగ్గుతుంది. 3 నెలల క్రితం మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ అధికారులు 55 కి.మీ మేర డ్రోన్ సర్వే చేసి దాదాపు 10,600 ఇళ్లు, నిర్మాణాలు.. బఫర్ జోన్, రివర్‌బెడ్‌లో ఉన్నాయని గుర్తించారు. ఏదో ఒక రోజు వారిని ఖాళీ చేయించాల్సిందే. నిర్వాసితుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశాం. డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తాం. ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల నుంచి 30లక్షల విలువ చేసే ఇళ్లు ఇస్తున్నాం. నిర్వాసితుల్ని ఎవరినీ బలవంతంగా తరలించలేదు. వారితో సామరస

భగత్‌సింగ్ గొప్ప దేశభక్తుడు

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

కొమురం భీం సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి

మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేస్తూ ప్రాణాలను సైతం అర్పించారు వీరిలో ఎప్పటికీ గుర్తుండిపోయే మహనీయులు భగత్ సింగ్ అని ప్రజా సంఘాల నాయకులు అన్నారు సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పుల మల వేయడం అనంతరం మాట్లాడుతూ ఆయన పేరు వింటే చాలు యావత్ భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుంది.

ఆయన ఆశయాలు ఆలోచనలు ఆవేశం ఎంతోమంది యువతలో స్ఫూర్తి నింపింది గొప్ప విప్లవకారుడిగా స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయే వీరుడు మన భగత్ సింగ్ భగత్ సింగ్ పంజాబ్‌లోని ఖట్కర్ కలాన్ అనే గ్రామంలో 1907 సెప్టెంబరు 28న జన్మించారు. ప్రస్తుతం ఈ ప్రాంతం పాకిస్తాన్‌లో ఉంది చిన్న వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలతో పోరాడారు మహాత్మా గాంధీ పిలుపుతో 13 ఏళ్ల వయసులోనే సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నాడు. 1919లో జరిగిన జలియన్ వాలాబాగ్

ఉదంతంతో భగత్ సింగ్ బ్రిటిషర్ల పట్ల ఆగ్రహాన్ని పెంచుకున్నారు. లాహోర్‌లోని నేషనల్ కాలేజీలో చేరిన భగత్ సింగ్ పెళ్లిని తప్పించుకోవడం కోసం నా జీవితాన్ని దేశం కోసమే అకింతం చేస్తాను నాకు మరో కోరిక లేదు అని ఉత్తరం రాసి ఇంట్లో నుంచి పారిపోయారు

23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడి తన ప్రాణాలను అర్పించిన ధైర్యశీలి భగత్ సింగ్. సరిగ్గా ఇదే రోజు 1931, మార్చి 23న రాత్రి 7.30 గంటలకి భగత్ సింగ్‌తోపాటు విప్లవకారులు సుఖ్ దేవ్ రాజ్ గురులను పాకిస్థాన్‌లోని లాహోర్‌లో హుస్సైన్‌వాలా జైల్లో బ్రిటీష్ పాలకులు ఉరి తీశారు చిరునవ్వుతోనే మృత్యువును కౌగిలించుకుని దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారు ఉరి తర్వాత వారి భౌతిక కాయాలను సగం కాల్చి సట్లెజ్ నదిలో విసిరేశారు అక్కడే ఓ స్మారకాన్ని నిర్మించారు ఘనంగా భగత్ సింగ్‌కు నివాళులు అర్పించారు భగత్ సింగ్ సుఖ్ దేవ్, రాజ్‌గురుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి కార్యక్రమంలో డివైఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు గేడం తికనంద్.గోడిసెల కార్తీక్ కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం.దినకర్.సిఐటీయు జిల్లా అధ్యక్షులు రాజేందర్ టిఏజిఎస్ జిల్లా అధ్యక్షురాలు కోరంగే మలాశ్రీ. డివైఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు.శ్రావణి.నిఖిల్.చిట్టి పాల్గొన్నారు

జైనుర్ ఘటన ముగియకముందే మరో ఘటన

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

కొమరం భీమ్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి :

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బురుగుడలో ప్రభుత్వ పాఠశాలలో 8వ

తరగతి చదువుతున్న విద్యార్థిని బడి ముగిసిన అనంతరం ఇంటికి వెళ్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన బొమ్మెనసాగర్ అమ్మాయిని ఎత్తుకొని వెళ్లి ఇంట్లో అమ్మాయిపై అత్యాచారం చేయడం బాలికను ఇంట్లోకి తీసుకొని వెళ్తున్న సమయంలో గమనించిన స్థానికులు వెంటనే తలుపులు కొట్టినప్పటికీ తీయకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు పాఠశాల విద్యార్థిని పై జరిగిన సంఘటనతో తోటి విద్యార్థులు నేషనల్ హైవేపై రాస్తారోకో నిర్వహించారు నిందితునికి శిక్ష పడే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు మృగముల వివరించిన నిందితుడిపై పై నిర్భయ చట్టాల తో శిక్షించాలని ప్రజల డిమాండ్ చేశారు

జీవో నెంబర్ 25 ను సవరించాలి.

దండేపల్లి, ప్రజాజ్యోతి: దండెపల్లి మండల స్థాయి ప్రాథమిక పాఠశాలల సముదాయ సమావేశంలో మద్యాహ్న భోజన విరామ సమయంలో ప్రాథమికపాఠశాలల ఉపాధ్యాయులు

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగాపలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల విద్యకు పునాది అయిన ప్రాథమిక పాఠశాలలనువిస్మరిస్తూ ప్రభుత్వం తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించకుండా విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని1-10 నుంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు, నుండి 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయుటకై జీవో 25ను ప్రభుత్వం తీసుకవచ్చిందన్నారు.బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీన్ చేయకుండా ఇక్కడే సర్దుబాటు చేయడం వలన ఉపాధ్యాయులుబదిలీ అయిన కానట్టేగా ఉందన్నారు. అలాగే గ్రామాల్లో పరిస్థితిఉపాధ్యాయులు లేరని పిల్లలతల్లిదండ్రులు విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలకు పంపుతున్నారన్నారు.ప్రభుత్వం ఏమో విద్యార్థులుతక్కువగా ఉన్నారని ఒకరిద్దరు ఉపాధ్యాయులతో పాఠశాలలను నడిపిస్తుందని,విద్యార్థుల్లో ఆశించిన ఫలితాలు రావాలంటే ఖచ్చితంగావిద్యార్థులతో సంబంధం లేకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుడినికే టాయించాలన్నారు. అలాగే ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుతునికేటాయించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బతుకమ్మ పాట చిత్రీకరణ

దండేపల్లి, ప్రజాజ్యోతి : బతుకమ్మ పండుగ ను పురస్కరించుకుని దండేపల్లి మండలం పాత మామిడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కలర్స్ ఫోటో స్టూడియోలో శనివారం జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన బోర్లకుంట రాజ్ వెంకట్, దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన గాయకుడు ముల్గల్ల మురళి ఆధ్వర్యంలో బతుకమ్మ పాట చిత్రీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో అతి పెద్ద

పండుగ బతుకమ్మ పండుగ కాబట్టి ప్రతి ఆడ బిడ్డ బతుకమ్మ ఆడాలనే ఉద్దేశంతో ఈ పాటలు చిత్రీకరణ నిర్వహించడం జరిగింది అన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంతో బతుకమ్మ ఆటలు ఆడి తెలంగాణ సాంప్రదాయ ఆత్మ గౌరవాన్ని కాపాడాలని కోరారు.

ఎల్ ఓసి అందజేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

దండేపల్లి, ప్రజాజ్యోతి: దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి లింగన్న గత వారం క్రితం అనారోగ్యానికి గురి కాగా హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో చేరగా శనివారం వైద్య కర్చుల కోసం మంచిర్యాల శాసనసభ్యుడు ప్రేమ్ సాగర్ రావు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఎల్ ఓ సి ద్వారా 2,50,000 (రెండు లక్షల యబది వెలు)రూపాయలు అందచేశారు.ఆపదలో ఉన్న వారి కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం త్రిమూర్తి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన.

రహదారి సూచనలు పాటించండి ప్రమాదాలకు దూరంగా ఉండండి తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్

బెల్లంపల్లి, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్

(ఐపీఎస్) ఐజి, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆదేశాలతో శనివారం రోజున తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బోయపల్లి గ్రామంలో ట్రాఫిక్ నియమావళి పై తాండూర్ ఎస్సైఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న గ్రామస్తులందరూ రహదారి నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండి తమ ప్రాణాలను జాగ్రత్తగా కాపాడుకోవాలని అందుకు సంబంధించిన సూచనలను పోలీసు శాఖ ఆధ్వర్యంలో మీ అందరికీ తెలియజేయడం జరుగుతుందన్నారు. రహదారికి ఇరువైపులా తమ గృహాలు ఉండడంతో అండర్ బ్రిడ్జి దగ్గర నుంచి చాలా దూరంగా ఉంటుందని తమ వాహనాల ద్వారా నిబంధనలు పాటించకుండా వెళ్లడం జరుగుతుందన్నారు ఇలా చేయడం వల్ల మీకు ప్రమాదాలు జరగడంతో పాటు మీ వల్ల వేరే వాళ్లకు కూడా ప్రాణ నష్టం జరుగుతుందన్నారు అదేవిధంగా ఈ గ్రామంలో రాత్రి వేళలో ఎక్కువగా పశువులు రహదారిపై రావడం జరుగుతుందని పశువు యజమానులు గమనించి తమ పశువులను ఇంటి వద్దనే ఉంచుకోవాలని రహదారి మీదకు రాకుండా చూసే బాధ్యత వారి పైన ఉందని తెలియజేశారు. మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్లరాదని ,నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు ధరించాలన్నారు. వాహన తండ్రి సమయంలో వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని లేని యెడల వారికి జరిమానా విధించడం జరుగుతుందని ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలనన్నారు. రహదారిపై యువకులు బైక్ రైడింగ్ వంటివి చేయకూడదని అలా మా దృష్టికి వస్తే వారిని అదుపులోకి తీసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మంచిగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ఏదైనా అనుకోని సంఘటనలు జరిగినా రహదారిపై ప్రమాదాలు జరిగిన పోలీసు వారికి సమాచారం 8712656575 ద్వారా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు ,గ్రామ పెద్దలు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలపై దృష్టి సారించాలి

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డా, కేంద్రే లక్ష్మణ్

సిరికొండ సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)

భారతీయ జనతా పార్టీ సభ్య త్వ నమోదు కార్యక్రమంలో భా గంగా శనివారం సిరికొండ మం డలం రాంపూర్ గ్రామంలో ఇం టింటికి వెళ్ళి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడు తూ మనమందరం చాలా అదృ ష్టవంతులమని ఓ గొప్ప రాజకీ య పార్టీలో పని చేసే అవకాశం వచ్చిందన్నారు. ఇందుకోసం పార్టీ ఇచ్చిన సభ్యత నమోదు కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరిని భా గ్యస్వామ్యులు చేయాలన్నారు. రానున్న ఏ ఎన్నికలైనా సరే బి జెపి పార్టీ గెలుపు లక్ష్యంగా ప్ర తి ఒక్కరు కృషి చే యాలన్నా రు. నేడు ముఖ్యంగా యువత మేధావులు బీజేపీ పార్టీ లో అ ధిక సంఖ్యలో సభ్యులుగా చేరి ఆరోగ్యకరమైన దేశ నిర్మాణం లో భాగస్వామ్యం అవడం అవ సరం ఎంతైనా వుందని, భవి ష్యత్తు రాజకీయాలు యువత దే అని, అన్ని వర్గాల వారికీ స భ్యత్వం నమోదు చెయ్యాలని, రాష్ట్రము లో అదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలో సభ్య త్వం నమోదు ఎక్కువ మొత్తం లో చేయాలని, రాబోవు రోజుల లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, అందుకు కా ర్యకర్తలు అందరు

కష్టపడి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకు లు, మాజీ కో ఆప్షన్ మెంబర్ కాగనే మానిక్ రావు తదితరు లు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికై విద్యార్థులు పోరుబాట పట్టాలి

విద్యార్థి అమర వీరుల ఆశయా లను సాదిద్దాం పిడి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్య క్షులు ఏం.నరేందర్ పిడి ఎస్ యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభ

ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి)

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యా ర్థి సంఘం పిడిఎస్ యూ తన 50 ఏళ్ల పోరాట చరిత్ర అజరా మమని రాష్ట్ర ఉ

పాధ్యక్షుడు ఎం.నరేందర్ అన్నారు. పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు సి డాం సాయి కుమార్ అధ్యక్ష త న శనివారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవన్ లో పి డిఎస్ యూ జిల్లా కమిటీ ఆ ధ్వర్యంలో 50 వసంతాల స్వ ర్ణోత్సవ సభను నిర్వహించా రు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం.నరేందర్ మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం చరి త్ర అజరామ%శీ% అని, విద్యార్థు లు విద్యారంగ సమస్యలకై పోరాడాలని పిలుపునిచ్చారు.

సంఘం శాస్త్రీయ విద్యా విధా నం కై పోరాడుతుందని అన్నా రు. విద్యార్థులంతా కుల మతా ల బేధాలు లేకుండా అందరూ సమ సమాజ స్థాపనకై ఉద్య మించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని విస్మరిస్తున్నాయని, విద్యార్థులు ఐక్యంగా పోరాడి తమ హక్కు లను సాధించుకోవాలని అన్నా రు. కులోన్మాద మతోన్మాద శ క్తులకు వ్యతిరేకంగా విద్యార్థు లు ఉద్యమించాలని కోరారు.

గత నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్స్, ఫీ రియాంబర్స్మెంట్ లు పెండింగ్ లో ఉన్నాయ ని, రాష్ట్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు విడుదల చేసేంత వరకు అవిశ్రాంతంగా విద్యార్థులు ఉద్యమించాలనిఅన్నారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి నంది రామయ్య, ఐఎఫ్ టియు రాష్ట్ర కార్యదర్శి కట్ల రాజన్న, మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అత్రం భుజంగ్ రావు , పిడిఎస్ యూ నాయకులు వినోద్, అశోక్, పూ ర్వ జిల్లా నాయకులు విజ్జగిరి నారాయణ,మనోజ్, ఐఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి జగన్ సిం గ్, పిఓ డబ్లు జిల్లా కార్యదర్శి లక్ష్మి, పిడిఎస్ యూ ట్ప జిల్లా నాయకులు రాణి ,విజేత, పివై ఎల్ జిల్లా కార్యదర్శి వినోద్ వి ద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ రాహుల్ 250 మంది విద్యా ర్థులు పాల్గొన్నారు.

ఘనంగా రాబిస్ దినోత్సవం..

పెంపుడు కుక్కలకు టీకాలు

దండేపల్లి, ప్రజాజ్యోతి : దండేపల్లి మండలం రెబ్బనపల్లి ప్రభుత్వ పాఠశాలలో పశువైద్యశాల ఆధ్వర్యంలో ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా మండలంలోని పెంపుడు కుక్కల

యజమానులు కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలు వేయించుకోవాలని వైద్యులు ధన్ రాజ్ అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతు పెంపుడు కుక్కల యజమానులకు,విద్యార్థులకు రేబిస్ వ్యాధి గురించి అవగాహనా కలిపించి పెంపుడు కుక్కలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెంపుడు కుక్కల యజమానులు, రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన మండల విద్యాధికారి సన్మానం

నార్నూర్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)

నార్నూర్ మండల నూతన మండల విద్యాధికారి పవార్ అనితా నార్నూర్ మండల మధ్యాన

భోజన కార్మికులు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాన భోజన రాష్ట్ర సభ్యుడు ఝూడే.నాందేవ్, మధ్యాన భోజన అధ్యక్షురాలు ఝూడే. తాయి , మన్నలబాయి, శక్రవంతినాయి, సుస్మితా, లలితాబాయి,వినా బాయి, దేవిదాష్, మెస్రం పిరాజి, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ సేవలను ప్రారంభించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీస్ ఆర్టీసీ రిజనల్ మేనేజర్ సాలొమాన్.

మావల సెప్టెంబర్ 28(ప్రజ్యాజ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా టీజీస్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో నూతనంగా గ్రాండ్ హెల్త్

ఛాలెంజ్ సేవలను ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన చేతుల మీదుగా జిల్లా ఆర్టీసీ రిజనల్ మేనేజర్ సొలొమాన్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రిజనల్ మేనేజర్ సొలొమాన్ మాట్లాడుతు డిపోలో ఉన్నటువంటి సిబ్బంది ఆర్టీసీకి వెనుముకలాంటివారని ప్రతి ఒకరు ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్యమే లక్షంగా సంస్థ కృషిచేస్తుందని ఆరోగ్యమె మహాభాగ్యం అనె దిశగా సంస్థ ముందుకు వెళుతుందని రిజనల్ మేనేజర్ తెలిపారు,అనంతరం డిపో మేనేజర్ కల్పన మాట్లాడు సంస్థ ఉద్యోగుల ఆరోగ్యం పట్ల టీజీస్ ఆర్టీసీ ప్రత్యేక దృష్టి సాధిస్తుందని సంస్థ కృషికి పాటుపడుతున్నటువంటి సిబ్బందికి ఎటువంటి లోటు లేకుండా యాజమాన్యం ఎల్లవేళలా కృషి చేస్తుదని మరియు ఆర్టీసీ కార్మికులు ప్రతి ఒక్కరు గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ సేవలు వినియోగించు కోవాలని సంస్థను అభివృద్ధి దిశగా తీసుకెలుతున్న ప్రతి ఒక్క సిబ్బందికి "డిపో మేనేజర్ కల్పన" కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఫ్ శ్రీకర్ తన్వీర్ యూసుఫ్ శ్రీరామ్ విష్ణు విజయశ్రీ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలు

-దేశ పౌరులును స్ఫూర్తిగా తీసుకొని పాలకులను ప్రశ్నించాలి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) : భగత్ సింగ్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మఖ్తల్ మరియు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం-పిడిఎస్యు వారి ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా మఖ్తల్ భగత్ సింగ్ చిత్రపటానికి పృథ్వీరాజ్ మరియు భాస్కర్ పూలమాలలు వేసి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ నేటి పాకిస్తాన్లోని పంజాబ్ రాష్ట్రంలోనీ విద్యావతి కిషన్ సింగ్ దంపతులకు జన్మించిన భగత్ సింగ్ ఒకసారి పంట పొలంలో విత్తనాలు నాటుతున్న తన తండ్రితో విత్తనాలు కాదు నాన్న , తుపాకులను నాటండి వాటితో మన దేశానికి స్వాతంత్రం తీసుకురావచ్చు అని చిన్నతనంలోనే విప్లవాన్ని వంటబట్టించుకున్న భగత్ సింగ్ లెనిన్-రష్యా విప్లవస్ఫూర్తితో భారతదేశ స్వతంత్ర సాధనకు కృషి చేశాడని,విప్లవం ద్వారానే భారతదేశానికి విముక్తి లభిస్తుందని బ్రిటిష్ పార్లమెంటుపై బాంబు దాడి చేసి ఉరి కంబాన్ని ముద్దాడి యువతలో స్వాతంత్ర స్ఫూర్తినీ నింపిన మహానీయుడు షహిద్ భగత్ సింగ్ అని కొనియాడడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు

పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఎర్ర కాగితాలను ఢిల్లీ నడివీధులలో పంచుతూ యువతను ఉ ర్రూతలూగించే ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో దేశ యువతలో స్వాతంత్ర కాంక్షను నింపిన గొప్ప విప్లవకారుడు భగత్ సింగ్ అని,నేడు దేశాన్ని పాలిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య భారతంలోని ఈ అపారఖనిజ సంపదను రక్షించాల్సింది పోయి అడ్డుపడుతున్న ఆదివాసులను పొట్టను పెట్టుకుంటున్న తీరును చూస్తే భగత్ సింగ్ పోరాటం పూర్తవ్వలేదని అనిపించక మానదు అని అభిప్రాయపడడం జరిగింది. దేశ పౌరులు భగత్ సింగ్ ని స్ఫూర్తిగా పాలకులను ప్రశ్నించాలని పిలుపునివ్వడం జరిగింది. పిడిఎస్యుయు జిల్లా కార్యదర్శి అజయ్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం పేరిట పుస్తకాలలో దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని చంద్రశేఖర్ ఆజాద్ భగత్ సింగ్ రాజు గురుదేవ్ వంటి విప్లవ వీరుల జీవితాలను మరుగున పడేసి బానిసత్వ మూలాలను, మనువాద బావాజాలన్ని విద్యార్థుల పుస్తకాలలో చోప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్,పిడిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలపల్లి నారాయణ, కర్రెన్ పెద్ద అంజయ్య, జుట్ల అంజప్ప, అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి రవికుమార్, పిడిఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యులు సంద్య, ఉప్పర్ పల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బాలకృష్ణయ్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి అజయ్, అంబేద్కర్ యువజన సంఘం క్రియ శీలక సభ్యులు తల్వార్ నరేష్,పిడిఎస్యు జిల్లా నాయకులు అజయ్,రమేష్, శేఖర్ మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అక్షయ్ కుమార్ తేజ కర్రెం రవికుమార్, తేజ వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి హక్కుల గొంతుక జార్జిరెడ్డి

గద్వాల్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 28: జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల పిడిఎస్ యు ఆధ్వర్యంలో. దాదాపుగా 500 మంది విద్యార్థులతో పాత బస్టాండ్ నుంచి కృష్ణవేణి చౌక్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ..ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు చరిత్ర ఘనమైనదని విద్యార్థులు విద్యారంగ సమస్యలకై పోరాడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులంతా కుల మతాల బేధాలు లేకుండా అందరూ సమ సమాజ స్థాపనకై ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని విష్మరిస్తున్నాయని, విద్యార్థులు ఐక్యంగా పోరాడి తమ

హక్కులను సాధించుకోవాలని అన్నారు.కులోన్మాద మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని కోరారు. గత నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్స్,ఫీ రియాంబర్స్మెంట్ లు పెండింగ్లో ఉన్న బకాయిలు రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసేంత వరకు విద్యార్థులు ఉద్యమిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి జమ్మిచేడు కార్తీక్, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు చందు, డి ఎస్ యు నాయకులు రాజు, అబూత్ రవి,చరణ్,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలి

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి) భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రశ్నించే తత్వంతో పాటు ఆయన ఆశయాలను యువత కొనసాగించాలని, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వర్ధ0 సైదులు విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా డీవైఎఫ్ఐ అచ్చంపేట డివిజన్ కమిటీ అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని చైతన్య డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ రవి వర్ధ0 సైదుల్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ పేరు వినగానే బ్రిటిష్ పాలనపై తిరుగుబాటు చేసిన పౌరుషం గుర్తువస్తుందన్నారు. చావును ధిక్కరించి దేశం కోసం ఉ రికొయ్యకు వేలాడిన వీరుడి ప్రాణత్యాగం మదిలో మెదులుతుంది, దేశభక్తిని సిసలైన ప్రతిరూపం, ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఎత్తుకొని జాతీయోద్యమన్నీ ఉ ర్రుతాలదించిన వీరుడు అని అన్నారు. ఐతే తన జీవితాన్ని పణంగా పెట్టి పోరాడిన భగత్ సింగ్ కన్నా కలలు ఈ దేశంలో ఇంకా నెరవేరలేదు అన్నారు. నేటి పాలకులు భగత్ సింగ్ యొక్క జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల నుంచి తొలగించేందుకు కుట్ర జరుగుతుందన్నారు. నేడు దేశంలో పాలకులు మనుషులను మతాల పేరిట విడగొట్టి, విభజన రాజకీయాలు చేస్తున్నారని, ముక్యంగా యువతను మతం మత్తులో ముంచి మెదళ్లను విషపు భావాలతో కలుషితం చేస్తూ, ఉన్మాదులుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ, ప్రశ్నించే చైతన్యాన్ని అలవర్చుకోవడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళ్ళు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది నవీన్ శరత్ వెంకటయ్య లక్ష్మణ్ డివైఎఫ్ఐ నాయకులు హరి మహేష్, రామకోటి కళాశాల విద్యార్థులు పావని మహిత అనిత గణేష్ పృథ్వి విద్యార్థులు పాల్గొన్నారు

యువత సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలి -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి) మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను యువత కాపాడాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లా

యువజన ,క్రీడా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ లో జిల్లాస్థాయి యువజనఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై, యువజన ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.జానపద కళాకారులు రాములు, కళాకారుని పద్మాలయ లను శాలువాతో సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యాలను కలెక్టర్ తిలకించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని దానిని బయట తీయటానికి యువజన ఉ త్సవాలుఉపయోగపడతాయన్నారు. స్వామి వివేకానందుడిని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువత తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదని అన్నారు.యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని అన్నారు.విద్యార్థులు కేవలం విద్యయే కాకుండా క్రీడలు సాంస్కృతిక కళల్లో నైపుణ్యం సాధించాలని కలెక్టర్ సూచించారు .మండల స్థాయిలో వివిధ జానపద కళల్లో ప్రతిభ ఉ న్న విద్యార్థులను గుర్తించి, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ సాధించేలా కృషి చేసి నాగర్ కర్నూల్ జిల్లాకు జాతీయస్థాయి లో మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు .యువత వివిధ జానపద కళల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా వివరించారు.యువజన ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించిన అధికారులను కలెక్టర్ అభినందించారు.

సేంద్రీయ పద్ధతుల్లో పెంచే కూరగాయలనునిల్వ ఉంచే పద్ధతులను కలెక్టర్ విద్యార్థులకువివరించారు.

వివిధ జానపద నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం నాయక్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ పాండు, డిఎస్ఓ రాజశేఖర్ రావు, జానపద

కళాకారులు,పద్మాలయ రాములు ఉ పాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వర తగిన పూర్తి చేయాలి

కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి) సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలోజరుగుతున్న అభివృద్ధి చివరి దశ నిర్మాణ పనులను అత్యంత వేగంగా రానున్న వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి కొండారెడ్డిపల్లిలో పర్యటించి లైబ్రరీ, పాలశీతలీకరణ కేంద్రం, గ్రామ పంచాయతీ, బీసీ కమ్యూనిటీ హాల్, వెటర్నరీ హాస్పిటల్, రైతు వేదికలో జరుగుతున్న పనులను పరిశీలించి, పనుల పురోగతి వివరాలు అడిగితెలుసుకున్నారు.

గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటన కోసం హెలిపాడ్ స్థలాన్ని సైతం కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీ భవన్లో సమావేశంనిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్ల విస్తరణ, లైటింగ్, సోలార్ విద్యుత్ వంటి అభివృద్ధి పనులను రానున్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్మాణాల వారీగా అధికారులను కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఏ ఏ దశలో ఏ పనులు జరుగుతున్నాయని, వాటిని రానున్న ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారన్న విషయాలను కలెక్టర్ ప్రత్యేకంగా తెలుసుకున్నారు

చివరి దశలో కొనసాగుతున్న నిర్మాణ పనులన్నీటిని అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన సోలార్ విద్యుత్ పనులను రేపటి నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామంలోని ప్రతి ఇంటి పైకప్పు పై సోలార్ ప్లేట్ల బిగింపు పనులను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.అభివృద్ధి పనులన్నీ దసరా లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దసరా నాటికి కొండారెడ్డిపల్లి గ్రామం రాష్ట్రంలోనే ఒక మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు.అదేవిధంగా గ్రామంలో కొనసాగుతున్న దేవాలయ పనుల పురోగతి తదితర వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు.దసరా పండుగ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామంలోని అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని, అందుకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే అభివృద్ధి నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, కొండారెడ్డిపల్లి అభివృద్ధి పనుల నోడల్ అధికారి డాక్టర్ జి వి రమేష్, పిడిడిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వంగూరు మాజీ జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కొండారెడ్డిపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 3 నుంచి ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలు

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 28 సెప్టెంబర్

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సప్లిమెంటరీ పరీక్షలను అక్టోబర్ 3 నుండి అక్టోబర్ 9 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి గోవిందరాజులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ స్కూల్ ఎస్ఎస్సి,ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలను నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో నిర్వహించబడతాయని,ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ ఐదవ తరగతి పరీక్షలను నాగర్కర్నూల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు నాగర్ కర్నూల్ ప్రభుత్వ పాఠశాలలో 170 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు డీఈవో తెలిపారు.అదేవిధంగా అక్టోబర్ 16వ తేదీ నుండి అక్టోబర్ 23వ తేదీ వరకు నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంల ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నిమిషాల నుండి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ విద్యార్థులకు ఆయే షెడ్యూల్లోనే పరీక్షలు ఉంటాయని మరిన్ని వివరాలకై నాగర్కర్నూల్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివప్రసాద్ ని సంప్రదించాలని డీఈఓ కోరారు.

మున్సిపాలిటీలో ఎక్కడపడితే అక్కడ తవ్వకాలు చేస్తే ఊరుకునేది లేదు

అనుమతి లేకుండా తవ్వకాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తప్పవు: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి): గత కొన్ని రోజులుగా మఖ్తల్ మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీరు నిలిచిపోవడంతో త్రాగేందుకు త్రాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మీ ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ తవ్వకాలు జరిపితే చూస్తూ ఊరుకునేది లేదని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హెచ్చరించారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్

మండల కేంద్రంలో మిషన్ భగీరథ సరఫరా నిలిచిపోయి త్రాగునీటి సమస్య ఎందుకు ఏర్పడిందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోగా మఖ్తల్ పట్టణ కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా వివిధ కంపెనీలకు చెందిన కేబుల్స్ పాడయ్యాయని ఎక్కడపడితే అక్కడ తవ్వకాలు చేపడుతున్న సందర్భంలో మిషన్ భగీరథ పైపులు పగిలిపోవడంతో త్రాగునీరు నిలిచిపోయిందని తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి జెసిబి ద్వారా తవ్వకాలు జరుపుతున్న ప్రదేశానికి వెళ్లి తవ్వకాలను నిలిపివేసి మీ ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చూస్తూ ఉండేదే లేదని వారికి హెచ్చరించారు. మఖ్తల్ మున్సిపాలిటీలో ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. మున్సిపాలిటీలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్న విషయాలపై మున్సిపల్ కమిషనర్ కొద్దిగా దృష్టి పెట్టాలని వారికి గుర్తు చేశారు.

ఎర్రవల్లిలో లో పరిశుద్ధ ఆట కెక్కించిన అధికారులు ప్రజలు పలుమార్లు చెప్పిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం

మురుగునీరు వెళ్లడానికి మార్గం ఏర్పాటు చేయండి మహాప్రభు అంటున్న కాలనీవాసులు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 28: జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో మురుగునీరు చేరి తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న సాయి నగర్ కాలనీవాసులు పట్టించుకోని అధికారులు. ప్రజాప్రతినిధులు తీవ్రమైన అనారోగ్యాలకు గురవుతున్న ప్రజలు మా బాధ మాత్రం ఎవరికీ అర్థం కావడం లేదు అని అంటున్న ఎర్రవల్లి సాయి నగర్ కాలనీ వాసులు. ఎక్కడ చెరువు కాదు ఇది మన ఎర్రవల్లి

సాయినగర్ కాలనీ ఎర్రవల్లిలో ఒక ద్వీపంలా చుట్టూ ముట్టి చుట్టుపక్కల ఇళ్ల వాళ్ళు కనీసం వాళ్ల ఇంటికి వెళ్లడానికి నడకదారి కూడా లేకుండా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు.చుట్టుముట్టు ఒక ద్వీపంలా కనిపిస్తుంది.కాలిని వాసులు చాలా రోగాలకు గురవుతున్నారు.అక్కడ దోమలు చేరి వివిధ రోగాలు వస్తున్నాయి అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎంతమందికి చెప్పిన నిమ్మకు నీరెత్తినట్టు పట్టించుకోకుండా ఉంటున్నారు.దాని వల్ల తీవ్రమైన ఇబ్బందులు ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తుంది.మరి ఎందుకు ఇంత నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు అర్థం కావడం లేదు ఈ మురికి నీరు వెళ్లిపోవడానికి మార్గం వెంటనే ఏర్పాటు చేయాలి కావున తక్షణమే చర్య తీసుకుని అధికారులు అక్కడ మురుగు నీరు క్లియర్ చేయించి ప్రజలకు సహకారం అందించాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు. బొనుగుల బట్టి దగ్గర నుండి చుట్టూ ముట్టు ఉ న్న ఏ ఇంటికి వెళ్లాలన్న నరకయాతనగా ఉన్నది పలుమార్లు ఎంతమందికి చెప్పిన పట్టించుకునే నాధుడే లేడు తూతూ మంత్రంగా అధికారులు వచ్చి ఫోటోలకు ఫోజులు ఇచ్చి వెళ్లారు తప్ప పనులు మాత్రం చేయలేదు.ఇది ఇలాగే కొనసాగితే మేము ధర్నా చేయడానికి కూడా సిద్ధమని కాలనీవాసులు వ్యక్తపరిచారు.జిల్లా కలెక్టర్,ఎమ్మార్వో చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

ఘనంగా వెల్కమ్ పార్టీ వేడుకలు

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 28 సెప్టెంబర్ నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా వెల్కమ్ పార్టీ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ సెకండ్ ఇయర్ మరియు థర్డ్ ఇయర్ విద్యార్థులు కళాశాలలో నూతనంగా చేరిన ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు స్వాగత ఉత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించి ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అరవించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ షాజహాన్ ఖమర్ సుల్తాన్ మాట్లాడుతూ ఇలాంటి వేడుకలు విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించడానికి ఎంతో గాను దోహదపడుతుందని విద్యార్థులు అందరూ ఐకమత్యంగా ఉండి మంచిగా చదువుకొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆంజనేయులు,వనిత,కోదండరాములు,ఉమాదేవిరామకృష్ణ,దశరథం, ముజఫర్,రాఘవేందర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థ ఎన్నికలలో సత్తా చాటుతాం..

* కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం..

కేసముద్రం, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థ ఎన్నికలలో సత్తా చాటుతామని డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి అన్నారు.మండలం లోని అమీనాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం గ్రామంలో సంస్తాగతంగా పార్టీని అభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించమని ,అందరం కలిసికట్టుగా రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై ఈడి దాడులు చేయించడం తీవ్రంగా ఖండిస్తున్నామని ,రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై కేంద్రంలో ఉన్న బిజెపి కుట్రపూరితంగా వ్యవహరించడం సరైనది కాదని,ఈ విధానాలు మానుకోవాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, లింగాల నేతాజీ, జన్ను కట్టయ్య, ఇనుముల కర్ణాకర్, ఆరిద్రపు కుమారస్వామి, పోతుల రవి, మందుల కృష్ణమూర్తి, లాకావత్ బాలు నాయక్, కుమ్మగిరి మంజుల, భోగం రమాదేవి, సామల శ్రీనివాస్,కొనకటి మహేందర్, కొడారి నాగేంద్రబాబు, కడారి అజయ్, కాసు సతీష్, వేల్పుగొండ ఏలియా, సంఘ రమేష్, బానోతు రవి, కొనకటి యాకన్న, సింగిరెడ్డి వెంకటరెడ్డి, కుసుమ సాంబమూర్తి, సింగిరెడ్డి కృష్ణ, కొనకటి ఐలయ్య, కుక్కమూడి సురేష్, దేవానందం, వంతడుపుల సమ్మయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలి

* డి హెచ్ పి ఎస్ నాయకులు

భూపాల్ పల్లి టౌన్, ప్రజాజ్యోతి, సెప్టెంబర్28. జయశంకర్ భూపాలపల్లి జిల్లా డి.హెచ్. పి .ఎస్ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జయశంకర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా DHPS జిల్లా కార్యదర్శి రాసపల్లి భద్రయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ దళితులకు అంబేద్కర్ యువజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో దళితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. దళితవాడలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు దళిత విద్యార్థులకు ఉపకార వేతనాలను వెంటనే విడుదల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యమంలో డి హెచ్ పి ఎస్ నాయకులు పీక రవి,సింహాద్రి, రవీందర్, శంకర్, లావణ్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్లో పోషణ మాస ఉత్సవాలు

టేకుమట్లసెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి న్యూస్ మండలంలోని సుబ్బక్కపల్లిగ్రామంలో అంగన్వాడీసెంటర్ లో పోషణమాస ఉత్సవాలు అంగన్వాడీటీచర్ రాచమల్లస్వప్న ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలలు,పిల్లలకుపోషణలోపంలేకుండా సమతుల్యఆహారం తీసుకోవాలని. రక్తహీనతలేకుండా పలుజాగ్రత్తలు తీసుకోవాలని సూచనలుచేశారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎంభాగ్యలక్ష్మి, సునీత,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,ఎండి నబి,ఆశ శ్రీమతి, ఆయ సౌందర్య,గర్భిణీలు, బాలింతలు,కిషోర బాలికలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్ కలిసిన వ్యాపారుల ప్రతినిధులు

* నూతన చైర్మన్ గంట సంజీవరెడ్డికి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపిన వ్యాపారులు

కేసముద్రం, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ని మండలంలోని కల్వలలో శనివారం మర్యాదపూర్వకంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వోలం ప్రభు కిరణ్ ఆధ్వర్యంలో వ్యాపారులు కలిశారు. ఇటీవలె నూతనంగా చైర్మన్ గా గంట సంజీవరెడ్డి నియామకమైనందుకు ఆయనకు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వోలం ప్రభు కిరణ్ మాట్లాడుతూ మార్కెట్ నిర్వహణలో నూతన చైర్మన్, పాలకమండలి తమకు సహకారం అందించాలని కోరారు. అలాగే తాము కూడా నూతన మార్కెట్ పాలక మండలికి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యాపారులు శ్రీరాం కిరణ్, గార్లపాటి ప్రదీప్, కొడకండ్ల సంపత్ రెడ్డి, కొత్త కొండ ఆకాష్, మచ్చిక అశోక్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, ఓరుగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాటికొండ, కొత్తపల్లి, ఘనపూర్ బిటి రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరణ చెయ్యాలి

* సర్దార్ సర్వాయి పాపన్న నడయాడిన గ్రామాన్ని పర్యటక ప్రాంతంగా ప్రకటించి అభివృద్ధి చేయాలి.
* సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్.

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) : మండలంలోని తాటికొండ గ్రామంలో శనివారం సిపిఎం గ్రామ మహాసభ మండల కమిటీ సభ్యులు సిద్దుల సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ జిల్లా కమిటీ సభ్యులు కొడపాక యాకయ్య హాజరయ్యారు. మండల కార్యదర్శి మునిగెల రమేష్ గ్రామ సెంటర్ లో ఎర్ర జెండాను ఆవిష్కరించారు. మహాసభను ఉద్దేశించి మాట్లాడారు తాటికొండ, కొత్తపల్లి గ్రామాల ప్రజలు మండల కేంద్రం ఘనపూర్ కు వెళ్లాలంటే రోడ్డు చిన్నగా ఉండి గుంతలు పడి ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వ అధికారులు స్పందించి డబుల్ రోడ్డు పనులకు విస్తరణ చేపట్టాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న నడయాడిన గ్రామంగా తాటికొండ గుట్టపై మరియు పరిసర ప్రాంతాలలో సర్వాయి పాపన్న నిర్మించిన కోటను పర్యటక ప్రాంతంగా ప్రకటించి అభివృద్ధి చేయాలని కోరారు. గ్రామంలో మౌలికమైన సమస్యల మీద దృష్టి పెట్టాలని ప్రభుత్వాధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మరపాక మధు, ఉమ్మగోని రాజు, తుర్పటి కనకయ్య, అనంతపురం బుచ్చయ్య, పూల శ్రీనివాస్ వైట్ల బిక్షపతి, అనంతపురం శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన సిపిఎం తాటికొండ గ్రామ శాఖ కార్యదర్శిగా సిద్దుల సుదర్శన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

మరిపెడ సెప్టెంబర్28 (ప్రజా జ్యోతి) మరిపెడ మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో ఆర్.బి. ఎస్.కే. టీం, తొర్రూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య, ఆప్తామెట్రిస్ట్ బాలాజీ పాఠశాలలోని 230 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో ఐదుగురు విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు నిర్ధారించారు. తదుపరి పరీక్షల కోసం వారినిమహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లి తగిన చికిత్స చేయించడం జరుగుతుందని చెప్పారు. తరువాత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దృష్టిలోపం రాకుండా ఉండడానికి ఆకుకూరలు,పండ్లు, పాలు స్వీకరించాలని, అందువల్ల విటమిన్ ఏ సమృద్ధిగా లభించి, దృష్టి లోపాలు రావని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్, ఉపాధ్యాయులు జనార్ధనాచారి, దేవుల,శ్రీశైలం,నెహ్రూ, స్వప్న,ప్రకాష్,శౌరి, రమేష్ రెడ్డి,లెనిన్, ప్రసాదరావు, సారయ్య,జహేదా బేగం,సురేష్, బాబురావు, రాజకుమారి,సుధా, పద్మ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కొమురయ్య మహాత్మ.. ఇనుగుర్తి ఆటగాల్ల పరమాత్మ

ఇనుగుర్తి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి): జాతీయ, అంతర్జాతీయ, క్రీడాకారులను దేశానికి అందించిన అభినవ ద్రోణాచార్యుడు వాలీబాల్ కోచ్ కొమురయ్య12 వ వర్ధంతి సందర్భంగా శనివారం ఇనుగుర్తి మండల కేంద్రంలో కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భారత మాజీ వాలీబాల్ కెప్టెన్ కన్నా వెంకటనారాయణ మాట్లాడుతూ ఇనుగుర్తి గ్రామానికి చెందిన కందునూరి జానమ్మ,పుల్లయ్య దంపతులకు మూడో కుమారుడు కొమరయ్యకు చిన్ననాటి నుంచి క్రీడల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది.గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి వున్న క్రీడా నైపుణ్యాన్ని వెలిక్కి తీయాలని తపనతో నిర్విరామంగా కృషి చేశారు.అదే విధంగా యువకులు చెడు దారిన పట్టకుండా ఉండాలంటే క్రీడలు ఒకటే మార్గం అని గ్రహించిన కొమరయ్య 1973లో ఇనుగుర్తి లో వాలీబాల్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.యువకులను క్రీడల పైన ఆసక్తి పెంచేలా చేశారు.అలా క్రీడాకారులను దాదాపుగా 50 మందికి పైగా జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దారు.అందులో భాగంగా తీర్చిదిద్దిన వారిలో ఒక్కరిని కన్నా వెంకటనారాయణను అను నేను భారత్ కెప్టెన్ గా సుదీర్ఘ సేవలందించానన్నారు.అదేవిధంగా తన ఆశయాలను కొనసాగించాలని,నేటి యువతకు వాలీబాల్ కోచ్ కొమురయ్యను ఆదర్శంగా తీసుకోని తన అడుగు జాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు పెద్ద వెంకన్న,వద్దిరాజు దేవేందర్,కన్నా సాంబయ్య,రవీంద్ర చారి,శ్రీనివాస్,వినయ్ బాబు,బొబ్బిలి వెంకన్న,బూర జంపయ్య,వేమన్ రెడ్డి, పరుపాటి రాజేందర్ రెడ్డి,కందునూరి వెంకన్న,పోతుల ఉప్పల్ రెడ్డి,శీలం రాజిరెడ్డి,బొబ్బిలి వెంకటరెడ్డి,పిఈటి రాజేందర్,తమ్మడపల్లి కుమార్, బేతమల్ల చంద్రయ్య,గండు నాగన్నతో పాటు ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేబిస్ వ్యాధి నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

*అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): రేబిస్ వ్యాధి నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ, వరంగల్ జిల్లా మరియు జంతు సంక్షేమ సంఘము (జంతు హింస నివారణ సంఘము) ఆధ్వర్యంలో శనివారం వరంగల్ నాయుడు పెట్రోల్ పంప్ వద్ద గల స్థానిక తెలంగాణ రాష్ట్ర సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలికలు)లో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా అడిషినల్ కలెక్టర్ సంధ్యా రాణి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా పంచాయితి అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 350 మంది విద్యార్థినులు మరియు పోలీసుల సహకారముతో ర్యాలి నిర్వహించి రేబిస్ వ్యాధిని గూర్చి నినాదాలు చేసి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రేబిస్ వ్యాధి వ్యాప్తి, లక్షణాలు, నివారణ చర్యలు, టీకాల గూర్చి మనుష్యులలో, పశువుల్లో, ముఖ్యంగా పెంపుడు కుక్కలు, వీధి కుక్కల గూర్చి జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖాధికారి డా.యం. బాలకృష్ణ వివరించారు. ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లాలోని ప్రాంతీయ పశు వైద్యశాలల్లో మరియు అన్ని మండల కేంద్రాల్లోని ప్రాథమిక పశువైద్య కేంద్రాల్లో మూకుమ్మడిగా (501) పెంపుడు కుక్కలకు ఉచితముగా టీకాలు వేసి రేబిస్ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించామని అన్నారు. జిల్లా పంచాయితి అధికారి జెడ్పీ సీఈవో రామిరెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు గ్రామీణ ప్రజల్లో రేబిస్ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలన్నారు. అలాగే వరంగల్ కార్పోరేషన్ నుండి డా. కరాబు గోపాల్ సహాయ సంచాలకులు పాల్గొని, కార్పోరేషన్ నుంచి వీధి కుక్కల సంతతి నియంత్రణ పట్ల తీసుకుంటున్న చర్యల గూర్చి వివరించారు. మామునూరు ప్రాంతీయ పశు సంవర్ధక శాఖ శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు డా.టి, బాలోజి ప్రసంగిస్తూ వ్యాధి తీవ్రత, తక్షణ చర్యల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో డా.బి. వెంకట్ రాజ్ , జిల్లా పశు వైద్య కార్యాలయ సిబ్బంది, మరియు కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉప ప్రధానోపాధ్యాయులు, ఇతర ఆధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు రేబిస్ వ్యాధి గురించి వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

కేసముద్రం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): మండలం లోని కల్వల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశ స్వాతంత్రం కోసం అతిపిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడి ప్రాణ త్యాగం చేసిన అమరవీరుడు భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మరియు ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా హెచ్ ఏం నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులంతా భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని, దేశభక్తి కలిగి ఉండాలని, జీవిత చరిత్రను చదవాలని,మహనీయుల జీవిత చరిత్ర ద్వారా చాలా విషయాలు తెలుస్తాయని, అవి విద్యార్థుల జీవితానికి ఉపయోగపడతాయని, క్రమశిక్షణతో మెలగడానికి దోహదపడతాయన్నారు. భగత్ సింగ్ నిరంతరం అధ్యయనం చేసేవారని, కొద్ది సమయంలోనే చాలా పుస్తకాలు చదివారని, వారి అడుగుజాడలో నడిచి పుస్తక పఠనం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆలోచన విధానాన్ని ఆచరించి, సమాజం సేవలో భాగస్వామ్యం కావడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఆర్. ఏకాంబరం, తండా సదానందం, ఎం. యాకాంబరం, రాగి బిక్షపతి, వేముల నాగేందర్, బి.బాలశౌరెడ్డి, వి రాజేంద్ర చారి, కే. రాములు, ఎం శ్రీనివాస్, కే. పార్వతి,ఎండి .జుబేర్ అలీ, ఫిజికల్ డైరెక్టర్: కొప్పుల శంకర్, వి. రాము, ఏ. సునీల్, ఎస్ .రాధకాంప్లెక్స్ సిఆర్పి ఉదయ్, ఆఫీస్ సబార్డినేట్ యు నవీన్ , లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్,బి రోడ్డు ఆక్రమణపై చర్యలు శూన్యం

కేసముద్రం, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి): కేసముద్రం మండల కేంద్రంలో పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి జ్యోతి రావు పూలే సెంటర్ వరకు ఉన్నటువంటి ఫ్లైఓవర్ సంబంధించిన ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమణకు గురవుతున్న అధికారుల చర్యలు శూన్యమని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరిశేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రయాణీకు ల నిమిత్తం రోడ్డుకు విస్తరణ చేయాల్సిన అవసరం ఉన్నందున ప్రభుత్వం స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఇట్టి స్థలాన్ని కొంతమంది ఆక్రమణ గురిచేస్తూ నిర్మాణం చేపడుతున్న సం బంధిత అధికారులు చోద్యంగా చూస్తున్నారు తప్ప చర్యలు తీసుకోకపోవడం లోపల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్న కళ్ళున్న కబోదిలాగా వ్యవహరిస్తున్న అధి కారుల తీరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రజల కోస మా లేక కబ్జా కోరుల కోసమా అని అన్నారు. అధికారుల అం డదండలతోనే జరుగుతుందా అని ప్రశ్నించారు. ఇకనైనా నిర్ల క్ష్యం వీడి తక్షణమే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఫోటోగ్రాఫర్ కుటుంబానికి సాయం చేసిన రఘునాథపల్లి మండల ఫోటోగ్రాఫర్లు

రఘునాథపల్లి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి) రఘునాథపల్లి మండల కేంద్రంలో ఎస్ ఆర్ ఆర్ స్టూడియో గంపల శ్రీనివాస్ తండ్రి కొద్ది రోజుల క్రితం అనారోగ్య సమస్యతో మరణించడు మరియు ఆంధ్ర తండా గ్రామానికి చెందినటువంటి వినోద్ తల్లి మరణించగా వీరిద్దరి కుటుంబాలకి రఘునాథపల్లి ఫోటోగ్రాఫర్స్ ప్రగాఢ సానుభూతి తెలియపరచి ఇరువురి కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం సాయం చేయడం జరిగింది. మండల అధ్యక్షుడు ముప్పిడి సాంబ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కు కానీ వారి కుటుంబానికి ఆపద వచ్చినప్పుడు ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ల సహాయం తో ముందుండి సాయం చేస్తుంటాము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముప్పిడి సాంబ, ప్రధాన కార్యదర్శి గండ్ర నవీన్, కుటుంబ భరోసా కన్వీనర్ కొయ్యడరాజు, సభ్యులు బిర్రు సతీష్, పిట్టల మహేష్, పసుల రాజ్ కుమార్, ఎం.కిషోర్, సిహెచ్ . ఉపేందర్, కే . మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 28. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా శనివారం రోజున జిల్లాలోని కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి ఆప్ నాయకులు మంత్రి రాకేష్, కొండ్ర సాయి తేజ, వాసాల శ్రావణ్ కుమార్, పూలమాల వేసి నివాళులు అర్పించారు.. అనంతరం సభను ఉద్దేశించి ఆమ్ ఆద్మీ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల వయసులోనే ఉరితాడు ముద్దాడి ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ అని దేశంలో ఉన్న యువత భగత్ సింగ్ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని కోరారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా భగత్ సింగ్ జయంతి నిర్వహించక పోవడం విడ్డూరమని అన్నారు.. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి భగత్ సింగ్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని వారు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఆమ్ ఆద్మీ పార్టీ భూపాలపల్లి జిల్లా నాయకులు మంత్రి రాకేష్ , వాసాల శ్రావణ్ కుమార్ ఆమ్ ఆద్మీ పార్టీ యువజన విభాగం జిల్లా కన్వీనర్ కొండ్ర సాయి తేజ .. తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

కేసముద్రం ,సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): ఎన్నికల హామీలో భాగంగా మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి సెక్రటేరియట్లో ఉద్యమకారులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీ మేరకు 250 గజాల స్థలం గౌరవ వేతనం స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించడం తదితర హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు చాగంటి కిషన్, గౌరవాధ్యక్షులు మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్. ఖాదర్, కోశాధికారి ధామరకొండ ప్రవీణ్ , గుగులోత్ దస్సు నాయక్, కన్నె యాకయ్య, జాటోత్ హరీష్ నాయక్, గంధసిరి సోమన్న, దండు శ్రీను, బండారి గోపి ,పింగిలి శ్రీనివాస్, బాల్ మోహన్, సోమారపు వెంకటయ్య, వేం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ చామలకు శుభాకాంక్షలు

రామన్నపేట,సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి
గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల స్థాయి సంఘం సభ్యులుగా ఎన్నికయిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ను ఎంపిక చేయడం పట్ల డిసిసి

మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిటిసి తాటిపాముల శేఖర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం అమలు, గృహ నిర్మాణం,పట్టణ వ్యవహారాల కేంద్ర మంత్రిత్వ శాఖ పనితీరు పరిశీలన వ్యవహారాలకు ప్రతినిధిగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపిక కావడం ద్వారా నియోజకవర్గ ప్రజలకు మరింత మేలు జరిగే అవకాశాలున్నాయని ఆయన తెలియజేశారు. అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇందిరమ్మ ఇల్లతో పాటు రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

గరిడేపల్లి సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):
కృషి విజ్ఞాన కేంద్రం,-గడ్డిపల్లి లో అక్టోబర్ మొదటివారంలో 40 మందికి రైతులకు, యువతకు ఐదు రోజులు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు కే.వి.కే ఇంచార్జ్ సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డి.నరేష్ తెలిపారు.ఆసక్తి కలిగిన రైతులు మరియు గ్రామీణ యువత మీ పేరు, గ్రామం,ఆధార్ కార్డు,వివరాలు తెలియజేస్తూ తమ పేర్లు నమోదు చేసుకోవడానికి సంప్రదించవలసిన చిరునామా ఏ.కిరణ్,కే.వి.కే -మృత్తిక శాస్త్రవేత్త గడ్డిపల్లి సెల్: 7893989055.

మతోన్మాదం పూర్తిగా నిర్మూలిస్తేనే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి

ఆలేరు, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): దేశంలో మతోన్మాదాన్ని నిర్మూలిస్తేనే భగత్ సింగ్కు ఘనమైన నివాళులు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కాసుల నరేష్

అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఉరిగంబనే ముద్దాడిన భగత్ సింగ్ దేశానికి ఆదర్శమని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మత ఘర్షణలకు దారి తీసే విధంగా ఆలోచనలు ఉన్నాయని అన్నారు. నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందులో మతాన్ని చూపించే విధంగా చేస్తున్నారని, దేశంలో మతోన్మాదం నిర్మూలించినాడు భగత్సింగ్కు ఘనమైన నివాళిని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కాముని ప్రణయ్, సభ్యులు చింతకింది మల్లికార్జున్, మధ్యల సాయి, గణేష్, కళాశాల విద్యార్థులు కళ్యాణి, స్వాతి, లేఖన, మౌనిక, కీర్తన తదితరులు ఉన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల పై పోరు సాగిద్దాం

30న హైదరాబాదు ఇందిరా పార్క్ వద్ద జరిగే కార్మిక మహాధర్నాను విజయవంతం చేయాలి

మహాధర్న గోడపత్రిక ఆవిష్కరణ

ఆలేరు, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక విధానాలు, నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు, ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటు పరం చేయడం, శాశ్వత ఉద్యోగుల స్థానాల్లో కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ కార్మికులను నియమిస్తూ వారి శ్రమ దోపిడికి గురి చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల నిండగొడుతూ ఈనెల 30న హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే కార్మిక మహాధర్మం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఐఎఫ్టియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్

శనివారం ఆలేరు మండలం మందన పెల్లి గ్రామంలో గోడపత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పట్ల, కార్మికులు, రైతాంగం, దేశ అభివృద్ధి పట్ల కనీస బాధ్యత లేని మోడీ దేశ సంపదను కొల్లగొట్టుకుపోవడానికి ప్రజల స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని అరించి వేయడానికి ప్రజా ఉద్యమాలను అంచి వేయడం కోసమే మూడు నూతన నేర చట్టాలను తెచ్చి అమలు చేస్తున్నాడని, మోడీ ప్రజావ్యతిరేక విధానాలను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకించకుండా మౌనంగా ఉంటుందని అన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కరించేలా వారికి పిఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధహక్కులను కల్పించాలని, భావన నిర్మాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ పథకాలను, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టడం మానుకోవాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న హైదరాబాదులో రాష్ట్రంలోని రెండు ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో వి ఎస్ టి నుండి మహా ర్యాలీ భారీ ధర్నాను నిర్వహిస్తున్నామని అన్ని రంగాలకు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు తమ్మడి రమేష్, దార యాదగిరి, కుర్రి మార్కండేయ, కర్రే స్వామి, రమేష్, సుంచు రాములు, కడకంచి స్వామి, బొందుగుల యాదగిరి, జవ్వగని వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

టాటా కంపెనీ వారి ఆధ్వర్యంలో పత్తి ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు..

పత్తి పంటలపై టాటా వారి రైతు అవగాహన సదస్సులు..

అధిక దిగుబడులు ఇస్తున్న టాటా వారి బిగేక్స్ పత్తి విత్తనాలు...

దేవరకొండ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)
టాటా కంపెనీ వారి పత్తి విత్తనాలను వేసిన ఇంట ఇక సిరులపంటే అంటున్నారు టాటా కంపెనీ యాజమాన్యం. టాటా కంపెనీకి సంబంధించిన పత్తి రకం విత్తనాలైనా బిగేక్స్ రకం పత్తి విత్తనాలను వేసిన రైతులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అత్యధిక దిగుబడులు వస్తున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేయడం సంతోషకరంగా ఉందని కంపెనీ యాజమాన్యం తెలుపుతున్నారు కంపెనీ వారు ఎన్నో రకాలుగా పత్తి ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేస్తూ రైతులకు అవగాహన కార్యక్రమాలని ఏర్పాటు చేస్తున్నారు. పత్తి పంటలో చాలా సమస్యలు వస్తున్నప్పటికీ అలాంటి సమస్యలేమి లేకుండా మంచి దిగుబడులు తీయవచ్చు అని కంపెనీవారు రైతులకు రైతు అవగాహన సదస్సు ద్వారా సూచిస్తున్నారు. వివరాల్లోకి వెళితే చంద%శీ%పేట మండలం పెద్దమూల గ్రామంలో టాటా కంపెనీ వారు రైతు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ రైతు అవగాహన సదస్సులో టాటా సీడ్స్ వేసినా రైతు చేపూరి కొండలు మాట్లాడుతూ బిగేక్స్ అనే పత్తి విత్తన రకం నేను

వేయడం జరిగిందని తెలిపాడు ఎలాంటి చీడపీడ లేకుండా అధిక పూత కాయ పడుతుందని కాయ సైజు పెద్దగా ,గొలుసుకట్టుకాత, 5 పచ్చల కాయలు, ప్రతీ పచ్చలో 8-9 గింజలు కలిగి ఉంటుందని తెలిపాడు ఈ రకమైన విత్తనం నాకు చాలా బాగుందని , ఇలాంటి పెద్దకాయలు ఉన్న పత్తికాయలు ఎప్పుడు చూడ లేదు,అని చాలా పెద్ద కాయలు ఉన్నాయని వచ్చిన రైతులు అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు అనంతరం కంపెనీ ఏఎస్ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు చాలామంది టాటా కంపెనీ వారి పత్తి రకం విత్తనాలను వాడుతున్నారని అన్నింటికంటే పెద్ద సైజు పెద్ద కాయలు మరియు అత్యధిక

బరువైన కాయలను కలిగి ఉంటుందని ఐదు పాయలు కలిగి ఉంటుందని తెలిపారు. టాటా కంపెనీ వారి పత్తి గింజలను వాడడం వలన అధిక దిగుబడులతో పాటు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. రైతు అవగాహన సదస్సులో వివిధ గ్రామాల నుండి దాదాపుగా 200 మంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు మరియు డిస్ట్రిబ్యూటర్ అయిన సత్యనారాయణ- సత్యసాయి ఎంటర్ ప్రైజేస్, నేలపట్లా నగేష్ , ఎం డి ఆర్ వెంకటేష్ సందీప్, యాదయ్యలు పాల్గొన్నారు..

ప్రతి ఒక్కరు రేబీస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి:డాక్టర్ రవి ప్రసాద్

తుంగతుర్తి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)
రేబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి, పెంపుడు జంతువులు ర్యాబిస్ వ్యాధి బారిన పడకుండా తప్పకుండా ర్యాబిస్ టీకాలు వేయించాలని సహాయ సంచాలకులు డాక్టర్ రవి ప్రసాద్ తెలిపారు.ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని పశు వైద్య శాలలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ తో కలిసి పెంపుడు శునకాలకు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు వేసి ప్రజలకు రేబిస్ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ...రేబిస్ అనే ఒక భయంకరమైన వైరస్ వల్లే వచ్చే వ్యాధి అని అన్నారు. కుక్కలు, పిల్లి, ఎలుక వంటి పెంపుడు జంతువులు కరవడం, చొంగ కార్చడం వల్ల ఇతర జంతువులకు, మనుషులకు రాబిస్ వ్యాధి వచ్చే అవకాశముందని అన్నారు.రాబిస్ వచ్చినట్లు అనుమానం వచ్చిన వెంటనే పెంపుడు జంతువులకు రాబిస్ టీకాలు వేయించాలన్నారు. ప్రతి సంవత్సరం సమీపంలోని పశు వైద్యశాలలో పెంపుడు జంతువులకు రేబిస్ టీకాలు వేయించాలని సూచించారు. పెంపుడు కుక్కలను బయటకు తీసుకెళ్లేటప్పుడు తప్పసరిగా దాని మెడకు బెల్టు ధరించాలని సూచించారు. పెంపుడు కుక్క కరిచినా వెంటనే యాంటీ వైరస్ టీకా వేయించు కోవడంతో పాటు సబ్బుతో కడిగి 15 నిముషాల పాటు ధారాళంగా వచ్చే నీటి కుళాయి కింద ఉంచాలన్నారు. ఆరు బయట సంచరించే జంతువులను ముట్టుకోరాదని అన్నారు. పెంపుడు జంతువులను ఆరుబయటకు వదలరాదని, కుక్క

కరిస్తే వ్యాధి లక్షణాలు బయట పడే వరకు వేచి చూడకుండా వెంటనే చికిత్స చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకుడు మహేందర్,సిబ్బంది బుచ్చిబాబు, గణేష్ మరియు శునకాల పెంపకం దారులు వీరయ్య, శ్రీనివాస్,నగేష్, మదు మరియు శోభ పాల్గొన్నారు.

ప్రతిభ వున్న యువత సినిమా రంగంలో రాణించవచ్చు

కావలసిన సహకారం అందజేస్తాం - నటుడు,దర్శక, నిర్మాత ప్రభాకర్

మిర్యాలగూడ లో 'రాంనగర్ బన్నీ' సినిమా యూనిట్ సందడి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,(ప్రజాజ్యోతి):
ప్రతిభ ఉన్న యువతీ,యువకులు సినిమా టీవీ రంగాలలో రాణించవచ్చని, అవసరమైన సహాయ సహకారాలు తాము అంద చేస్తామని నటుడు, దర్శక నిర్మాత ప్రభాకర్

అన్నారు. ప్రభాకర్ కుమారుడు చంద్రహాస్ హీరోగా నటించిన రాంనగర్ బన్నీ సినిమా అక్టోబర్ 4న విడుదల కాబోతున్న నేపథ్యంలో చిత్ర బృందం మిర్యాలగూడలో ప్రమోషన్ కార్యక్రమాలతో సందడి చేశారు. ముందుగా మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రమోషన్ కార్యక్రమంలో ప్రభాకర్ మాట్లాడుతూ సినిమా ప్రపంచం విజేత కళాశాల ముంగిటకు వచ్చిందని,తన జీవితంలో నాటక రంగంలో రాణించడానికి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నానని,తన వారసుడిగా తన కుమారుడు ఈ సినిమా లో హీరోగా నటించినందుకు చాలా సంతోషంగాఉందని,మిర్యాలగూడ యువతకు స్రృజనాత్మకత ఎక్కువని వారు ఈ రంగాన్ని ఎంచుకుని

ముందుకు వస్తే అవసరమైన తోడ్పాటును అందిస్తానన్నారు. సినిమా పరిశ్రమ ఎవరికి సొత్తు కాదని ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరూ రాణించడానికి అవసరమైన వేదిక అని అన్నారు.రామ్ నగర్ బన్నీ సినిమా హీరో చంద్రహాస్ మాట్లాడుతూ అత్యంత పిన్న వయసులో సినిమా రంగంలో రాణిస్తున్నందుకు సంతోషంగా ఉందని, దానికి తగినతోడ్పాటు, ధైర్యం మానాన్న అని, గ్రామీణ ప్రాంతానికి చెందిన యువతీ యువకులు ఈ రంగాన్ని ఎంచుకుని తల్లి దండ్రుల కలలను నెరవేర్చాలని, అక్టోబర్ 4 న విడుదలయ్యే నా సినిమా ను అందరూ వీక్షించి సినిమా రంగంలో నేను ఎదగాడానికి కావలసిన తోడ్పాటు ను అందించాలని మీ అందరి ఆశీస్సులతో ముందుకు సాగుతానని అన్నారు. అనంతరం చంద్రహాస్ స్టెప్పులు వేసి, డైలాగులతో ప్రాంగణంలో అదరగొట్టారు.విద్యార్థులు కూడా వారితో శ్రృతి కలిపారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ మాట్లాడుతూ నేటి యువత సరైన మార్గదర్శనం లేక గమ్యం లేని ఆందోళనకరమైన జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. అలా కాకుండా ఒక లక్ష్యం ఏర్పరచుకొని రాణించాలని కోరారు. తమ కళాశాలలో అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. అనంతరం సినిమా టీం ను అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పారామెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, సినిమా దర్శకుడు శ్రీనివాస్ మహత్ , హీరోయిన్లు విష్మయశ్రీ, రీచాజోషి, అంబికా వాణి,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల కూలీరెట్లు పెంచాలి- చేనేత సంఘం 31వ మహాసభ

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏడి ఖామిల్, డి ఓ శ్రీనివాస్

గుండాల సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం 31వ మహాసభకు సంఘం చైర్మన్ దుడుక

ఉప్పలయ్య అధ్యక్షుతన సంఘ ఆవరణలో చేనేత సహకారం సంఘం జెండాను ఆవిష్కరించి సభను ప్రారంభించి సభ అధ్యక్షుడు దుడుక ఉప్పలయ్య మాట్లాడుతూ చేనేత సహకారం పని చేస్తూ కార్మికులకు పని కల్పిస్తూ లాభాల బాటలో నడుస్తున్న ఏకైక సొసైటీ అని కొనియాడారు. ఏఈ ఖామిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడీలు లబ్దిదారులకు అందుతున్నాయని ఇక్కడ కార్మికుల ఐక్యతతో అధునాతన డిజైన్లతో వస్త్రాలను నేటి పోటీ ప్రపంచంలో ఇంత మంచి వస్త్రాలు తయారు చేస్తున్న కార్మికులను అభినందిస్తున్నామని అన్నారు ఇంత మంది కార్మికులకు ఉపాధి చూపుతున్న ఈ సొసైటీకి నా వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని అన్నారు అనంతరం కార్మికులకు బోనస్ పంపిణీ చేశారు చేనేత కార్మికులు నిర్వహించిన మహాసభను చూసి సంతోషం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల పట్ల సమస్యలను గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను అని హామీ ఇచ్చారు. గుండాల చేనేత సహకార సంఘం జిల్లాలోనే లాభాల బాటలో నడుస్తూ చేనేత కార్మికులకు అందరికీ పని కల్పిస్తూ ఈ సంవత్సరంలో నికరంగా 40000 రూపాయలు లాభం అర్ధించి ప్రభుత్వ పథకాలు త్రిప్పు నూలు పథకాలు సబ్సిడీ ద్వారా కార్మికులకు నగదు సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచు యాదగిరి, శ్రీపతి సత్యనారాయణ, చిందం ప్రకాష్, కూరపాటి రవి, చుంచు నరసమ్మ, పాషికంటి లక్ష్మీనరసమ్మ, ఏలి కృష్ణమూర్తి, సామల ఉప్పలయ్య, అకౌంటెంట్ దుడుక సత్యనారాయణ, ప్రొడక్షన్ ఇంచార్జ్ దోర్నం రమేష్, దోర్నం గోపాల్, చేనేత సభ్యులు, పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలను వేధిస్తున్న ప్రభుత్వ అధికారులు

బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న ఆర్డీవో,ఎమ్మార్వోల పై చర్యలు తీసుకోవాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

మునుగోడు సెప్టెంబర్28(ప్రజా జ్యోతి):
గత 30 సంవత్సరాలుగా మునుగోడు లోని 78 సర్వే నెంబర్లో బుడగజంగాలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వాళ్లను చండూరు

ఆర్డీవో మునుగోడు ఎమ్మార్వో వేధిస్తూ గుడిసెలను తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని శనివారం రోజున స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ బుడిగజంగాల కుటుంబాలకు ఇచ్చినటువంటి ఇంటి పన్ను రసీదులతో సహా అధికారులకు చూపించిన ఇవేమీ చెల్లవుగాక చెల్లవని వారిని బెదిరిస్తున్నారని వాపోయారు.ప్రభుత్వ భూములను కబ్జా పెట్టి మడిగలు వ్యాపార సముదాయాలు నిర్వహిస్తున్న వారి మీద చర్య తీసుకోకుండా పొట్టకూటి కోసం బ్రతికే బుడిగజంగాలని వేధింపులకు గురిచేస్తున్న ఆర్డిఓ,ఎమ్మార్వోల పై చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నో సంవత్సరాలుగా జీవిస్తున్న పేదల గుడిసెలను తొలగించాలనే నిర్ణయాన్ని ఉపసంహచుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీకి వెళ్లి పట్టా సర్టిఫికెట్లు పొందినారు ఇంటి పన్ను కూడా కడుతున్న వాళ్ళు ఉన్నారు ఎవరైనా గుడిసెలు వేసుకున్న వాళ్లు మిగతా వాళ్ళకి కూడా క్రమబద్ధీకరణ చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ పార్టీ మద్దతు వారికి అండగా నిలబడతామని చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో బుడిగ జంగాల సంఘం నాయకుడు కొండపల్లి శంకర్,సిపిఐ నాయకులు చాపల శ్రీను,తీర్పారి వెంకటేశ్వర్లు,బిసం ముత్తయ్య,బండారు శంకర్,తిరుపతయ్య, బుడగజంగాల కాలనీ

నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

మునుగోడు సెప్టెంబర్28(ప్రజా జ్యోతి): మునుగోడు మండలం కేంద్రం కమ్మగూడెంలో సీఎం సహాయనిధి చెక్కు రావెల మరియమ్మకు శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాగర్, బాలయ్య, మైకేల్, మర్నేనిగ్రెగొరీ, ప్రదీప్, మార్నేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ రూరల్ సీఐను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

బోధన్ రూరల్,ప్రజాజ్యోతి సెప్టెంబర్ 28 : బోధన్ రూరల్ ఠాణ సిఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ ను శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. ఇక్కడే విధులు నిర్వహించిన కోల నరేష్ హైడ్రా కు బదిలీ కాగ అయన స్థానంలో నిజామాబాద్ పట్టణంలో విధులు నిర్వహించిన విజయ్ కుమార్ బోధన్ రూరల్ నూతన సీఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అయనను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమయ్య,బండారి పోశెట్టీ, గంధమాల చంద్రయ్య,పట్టణ అధ్యక్షులు తాడెం అబ్బయ్య, కార్యదర్శి బొడ్డు రవి,ఎంఎస్పి నియోజకవర్గ నాయకులు జాదవ్ ఫకీర్ నాయక్,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ అద్వర్యంలో తహశీల్దార్‌కు సన్మానం

బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 28 :- సౌలుర మండలానికి నూతనంగా వచ్చిన తహసిల్దార్ శశిభూషణ్ కు ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగురావు, ఉపాధ్యక్షులు సాయిలు,చందు,గొనేవర్ నరేష్,వాగ్మారే విశాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన

బోధన్ రూరల్, ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 28 :- బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టణ సీఐ వెంకట్ నారాయణ పోలీసు కళాజాత బృందంచే విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గంలో నడవకుండా ఉండాలని చదువుపై దృష్టి సారించి ఉన్నత చదువులు చదవాలని అన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్యలపై అవగాహన కల్పించారు.

హైడ్రా పై వచ్చే వదంతులను నమ్మవద్దు

*** మున్సిపల్ చైర్ పర్సన్**

బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 28 : బోధన్ లో హైడ్రా పై వస్తున్న వదంతులను పట్టణ ప్రజలు నమ్మవద్దని మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం పట్టణంలోని పురపాలక సంఘం సమావేశం హాలులో చైర్ పర్సన్ అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోధన్ పట్టణంలో హైడ్రా తరహా కూల్చివేతలపై వస్తున్న వదంతులలో వాస్తవం లేదని,ఎలాంటి సర్వేలు జరపట్లేదని స్పష్టం చేశారు.ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు రాలేదని ప్రజలు అనవసరంగా భయ బ్రాంతులకు గురి కావద్దని అన్నారు.

రేబిస్ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

***కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్....**

కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) రేబిస్ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రపంచ రెబిస్ వ్యాధి దినోత్సవం సందర్భంగా పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేబిస్ ప్రాణాంతక వ్యాధి అని అన్నారు. కుక్క కాటుకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కుక్క కరచిన వెంటనే శుభ్రమైన నీటితో కడగాలనీ, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి అన్నారు. పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలి తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు, యువతకు, ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక అధికారి రాజేశ్వర్, జిల్లా గ్రామాభివృద్ధి అధికారి సురేందర్, సి. పి. ఒ. రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

***దిశా సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్**

ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో : ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శనివారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై ఎజెండా అంశాల వారీగా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని అన్నారు. మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి వద్ద రోడ్డు నిర్మాణంతో పాటు ఆయా చోట్ల రహదారుల నిర్మాణ పనులు మందకొడిగా సాగుతున్నాయని అన్నారు. ఈ పెండింగ్ పనుల విషయమై చర్చించేందుకు అక్టోబర్ రెండవ వారంలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులందరూ ఈ సమావేశానికి హాజరయ్యేలా చూడాలన్నారు. సకాలంలో పనులు పూర్తయి ప్రజలకు వసతులు అందుబాటులోకి వచ్చేలా అధికారులు చొరవ చూపాలని హితవు పలికారు. వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆయా పనులు ఏ దశల్లో కొనసాగుతున్నాయి, వెచ్చించిన నిధుల వివరాలను తెలుపుతూ సమగ్ర నివేదికలు తనకు సమర్పించాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, ఫారెస్ట్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి కేంద్రం ద్వారా మంజూరైన నిధుల గురించి ఎం.పీ ప్రశ్నించగా, పీఎంశ్రీ పథకం కింద జిల్లాలో 40 పాఠశాలలకు కేంద్రం ద్వారా రూ. 20 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వాటిని అదనపు తరగతి గదుల నిర్మాణాలు, లైబ్రరీలు, ప్రయోగశాలలు, క్రీడా పరికరాలు, మైదానాల అభివృద్ధి కోసం వెచ్చిస్తున్నామని డీఈఓ దుర్గాప్రసాద్ తెలిపారు. అదేవిధంగా అమృత్ పథకం కింద జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలకు రూ. 335 కోట్ల నిధులు మంజూరయ్యాయని ప్రజారోగ్య శాఖ ఈ.ఈ తిరుపతికుమార్ ఎం.పీ దృష్టికి తెచ్చారు. ఈ నిధులతో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపరుస్తున్నామని, భూగర్భ డ్రైనేజీ పెండింగ్ పనుల పూర్తికి కూడా అమృత్ పథకం నిధులను వెచ్చిస్తున్నామని అన్నారు. అటవీ శాఖకు కాంపా పథకం ద్వారా మంజూరైన నిధులను సక్రమంగా వెచ్చిస్తూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎం.పీ అర్వింద్ ఫారెస్ట్ అధికారులకు సూచించారు. పీ.ఎం విశ్వకర్మ పథకం అమలు తీరు గురించి ఎం.పీ ఆరా తీయగా, జిల్లాలో 23583 మంది దరఖాస్తులు చేసుకున్నారని, నల్గొండ తరువాత నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందని పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు 2592 మంది కి శిక్షణ కూడా పూర్తి చేశామని వివరించారు.

కాగా, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రొటోకాల్ పాటించడం లేదని ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి సమావేశంలో ఆక్షేపణ తెలిపారు. దీనిపై ఎం.పీ స్పందిస్తూ,ప్రొటోకాల్ ఉల్లంఘన జరుగకుండా అధికారులు సంబంధిత ఎం.పీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులకు తప్పనిసరి ముందస్తుగానే తగిన సమాచారం అందించాలని అన్నారు. ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్ కు సన్మానం

కాగా, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ హన్మంత్ రావు పదవీ విరమణ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని దిశా సమావేశం ముగిసిన అనంతరం ఎం.పీ అర్వింద్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. సుమారు 38 సంవత్సరాల పాటు హన్మంత్ రావు అందించిన సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తించిన సందర్భంగా ఎదురైన అనుభవాలను హన్మంత్ రావు ఈ వేదికగా పంచుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీఓ సాయాగౌడ్, వివిధ శాఖల అధికారులు, దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల హక్కులు,పోషణ్ దినంపై అవగాహన వాకతాన్

కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంను పురస్కరించుకొని వారోత్సవాలలో భాగంగా శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాల్ ఆఫీసు నుండి కొత్త బస్టాండ్ వరకు ఈ రోజు వయోవృద్ధుల హక్కులు మరియు రోజు పోషణ రోజు పై అవగాహనా వాకతాన్ నిర్వహించడం జరిగింది. కామారెడ్డి ఆర్డీవో రంగనాథ్ రావు జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి.డబ్లు. ఒ బావయ్య మాట్లాడుతూ సమాజంలో వృద్ధుల గౌరవం వారి శ్రేయస్సు కొరకు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వయోవృద్ధుల సుధీర్ఘ ఆరోగ్యవంతమైన జీవితం కొరకు మంచి ఆహారపు అలవాట్లు, అదేవిదంగా శారీరక వ్యాయమ అలవాట్లు అవసరమని, నడక హృదయ ఆరోగ్యానికి, రక్త పోటును అదుపులో ఉండటానికి, ఒత్తిడి తగ్గించడానికి, మెదడు చురుకుదనంకి, మేలు చేస్తుందని తెలియజేయడం జరిగింది. వయోవృద్ధులు ప్రతి రోజు తీసుకునే ఆహారంలో సమీకృత తృణదాన్యాలు, పీచు పదార్థాలు, మాంసకృతులు, ఖనిజాలతో కూడిన ఆహారం, తక్కువ కొవ్వును కలిగిన ఆహారం, తీసుకోవడం వలన మధుమొహం, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల జబ్బులు, జీర్ణశయ సమస్యలు రాకుండా చేస్తాయని తెలియజేశాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికీ రాగి జావా, కమల పండ్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ సిటిజెన్స్ ఫోరం అధ్యక్షుడు పున్నా రాజేశ్వర్ గారు, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, సూపర్ వైజర్లు, అంగన్వాడి టీచర్స్ మరియు వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హెల్త్ శిబిరంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్

కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో గడికోట దుబ్బ బంగ్లాలో కామారెడ్డి శ్రీరామ్ హాస్పిటల్ వారు నిర్వహిస్తున్న ఉచిత హెల్త్ శిబిరము లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్. అనంతరము శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆడం శంకర్ రెడ్డి కాంగ్రెస్ , టౌన్ అధ్యక్షుడు సీతారాం మధు పాల్గొన్నారు అనంతరం డాక్టర్ గైనలిస్ట్, రవళి,ఆర్థోపెడిక్స్ రాకేష్ మాట్లాడుతూ శ్రీరామ్ ఆస్పత్రి నుండి దోమకొండలో గడికోట ట్రస్ట్ దుబ్బ బంగ్లాలో ప్రజలందరికీ చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలందరికీ ఉచిత వైద్య శిబిరము నిర్వహిస్తున్నమని, వారికి కావాల్సిన కీళ్లనొప్పులు గాని మోకాళ్ళ నొప్పులు గాని, కాళ్లు చేతులు విరిగిన వారికి టెస్టులు చేసి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వారికి కావలసిన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు

కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మాజీ కామారెడ్డి శాసనసభ్యులు గంప గోవర్ధనన్న బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ముజీబ్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా దేవునిపల్లిలోభగత్ సింగ్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుంబాల రవి యాదవ్ బిఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షులు చెలిమెల భాను ప్రసాద్ మాట్లాడుతూ, భగత్ సింగ్ దేశ స్వతంత్రం కోసం వీరోచిత పోరాటం చేసిన గొప్ప యోధుడని భగత్ సింగ్ అన్నారు. దేశ స్వతంత్రం కోసం పార్లమెంట్లో బాంబులు వేసి మరి తమను తమ నిరసన తెలియజేసి ఈ దేశానికి స్వతంత్రం ఇవ్వాల్సిందేనని బ్రిటిష్ పాలకులను హెచ్చరించిన యోధుడు భగత్ సింగ్ అని అన్నారు. యువకులను పోగుచేసి స్వతంత్రం మనకు ఎంత ముఖ్యమో యువకులను చెప్పి యువకులను స్వతంత్ర ఉద్యమం వైపు నడిపించిన గొప్ప నేత భగత్ సింగ్ అని అన్నారు ఈ దేశానికి స్వతంత్రం రావడం కోసం బ్రిటిష్ పాలకుల చేతిలో చావద్దని జైలు జీవితం గడిపి పూరి కంబాన్ని సైతం ఎక్కి నాకు దేశ స్వతంత్రం ముఖ్యం నా ప్రాణాలు ముఖ్యం కాదని చెప్పి దేశం కోసం ఉరికంబాడిన ముద్దాడిన యోధుడు భగత్ సింగ్ అని ఆయన అన్నారు. భగత్ సింగ్ చరిత్ర నేటి యువత తెలుసుకొని భగత్ సింగ్ మార్గంలో నడవాలని భగత్ సింగ్ ఆశయ సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు పోలీస్ కృష్ణజి రావు, కాసర్ల స్వామి,టిఆర్ఎస్ పట్టణ నాయకులు నరేష్, భాను, రాజ కుమార్,బాలస్వామి, రవి, విశాల్, బాల కిషన్,సత్యం తదితరులు పాల్గొన్నారు.

తుది ఓటర్ జాబితా ప్రచురణ ...

కామారెడ్డి బ్యూరో/ దోమకొండ సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితాను శనివారం మండల పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డు పై ఎంపిడివో ప్రవీణ్ కుమార్ ప్రచురించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా మండలంలోని 9 గ్రామ పంచాయతీల తుది ఓటర్ జాబితాను అన్ని గ్రామ పంచాయతీల నోటీస్ బోర్డు లతో పాటుగా మండల పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డు పై ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రవీణ్ కుమార్, పర్యవేక్షకులు మనోహర్, సీనియర్ అసిస్టెంట్ మానిక్ రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఉన్న, మున్సిపాలిటీ కానీ దోమకొండ...

*** దోమకొండ ,సమితి, తాలూకా, తర్వాత మండలంగా మారిన అధికార ప్రభుత్వ శాఖలు తరలిపోయిన వైనం..**

కామారెడ్డి బ్యూరో/ దోమకొండ సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా దోమకొండకు గతం ఎంతో గణం, ప్రస్తుతం అంతా శూన్యమే, కొన్ని శాఖలు తరలిపోయిన మరికొన్ని శాఖలు తరిగిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికైనా స్థానిక నాయకులు ముందు జాగ్రత్తగా మండలం నుండి ప్రభుత్వ శాఖలు తరలిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత నాయకులపై ఉందని మండల ప్రజలు భావిస్తున్నారు.పేరుకే రాజకీయ నాయకులుగా ఉన్నప్పటికీ ప్రభుత్వ శాఖలు తరలి పోవడంపై ప్రజలు విశ్వయం వ్యక్తం చేస్తున్నారు. పాత తాలూకా ఉన్న దోమకొండ మండల కేంద్రంలో ఎస్ టి ఓ కామారెడ్డి పట్టణానికి తరలించారు, హౌసింగ్ ఎడి కామారెడ్డికి తరలింది, ఎమ్మెల్సీ పాయింట్ భిక్కనూరు మండలానికి తరలించడానికి ప్రయత్నించిన దోమకొండ నాయకులు అడ్డుకున్నారు. గతంలో సివిల్ సీఐ పోలీస్ కార్యాలయాన్ని దోమకొండ నుంచి బిక్కనూరు తరలించారు. వ్యవసాయ శాఖ ఏడి కార్యాలయాన్ని కామారెడ్డికి తరలించారు. నేడో రేపో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను అక్రమార్కులు కబ్జా చేస్తూ తరలించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు.బిబిపేట శివారులో ఇరిగేషన్ గెస్ట్ హౌస్ నీరుపియోగంగా ఉంచారు. ఇరిగేషన్ శాఖ గెస్ట్ హౌస్ విషయంలో ఇరిగేషన్ శాఖ అధికారులను ప్రశ్నించగా మా రికార్డులో లేదని చెప్పడం విడ్డూరం. బిబిపేట గ్రామంతో గ్రామాలకు చెరువు ద్వారా 8 గ్రామాలకు పంటలకు నీరు అందుతుంది. ప్రస్తుత సిద్ధిపేట జిల్లాలో కొన్ని గ్రామాలకు నీరందిస్తుంది. బిబిపేట చెరువు శేరువు శిఖం గతంలో 565 ఎకరాలు ఉండగా ప్రస్తుతం పక్కపక్క ఉన్న గ్రామాలు రైతులు కబ్జాతో చెరువు కుంచుకు పోయింది. తమల పాకుల తోట బిబి పేట జిల్లాలోని పేరు పొందినప్పటికీ,అప్పటి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 36 మండలాలు ఉండగ దోమకొండ మండలం క్రమ సంఖ్య (36) దోమకొండ , బిబిపేట పోలీస్ స్టేషన్లు మండలంలో రెండు లో ఉండేవి. మండలంలో బలమైన నాయకుడు లేక ఉన్న నాయకుల్ని ఎదగనీయక పట్టణం మున్సిపాలిటీగా అవకాశమున్న ఏర్పాటు కాలేదు?

- దోమకొండ పట్టణం గెస్ట్ హౌస్ పై ఆర్ అండ్ బి,డి శ్రీనివాస్ ని ప్రజా జ్యోతి ప్రతినిధి వివరణ కోరగా కబ్జాకు గురైందని ఫిర్యాదుతో కొలతలు వేసి, తాసిల్దార్, సర్వేయర్, ఆధ్వర్యంలో గెస్ట్ హౌస్‌కు మరమ్మత్తుల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపించామని దోమకొండ నుండి గెస్ట్ హౌస్ తరలిపోదని అన్నారు.

రక్తదానం చేసి మరొకరి ప్రాణాన్ని కాపాడండి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) రక్తదానం చేసి మరొకరి ప్రాణాన్ని కాపాడండి అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్త దాన శిభిరంను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహించాలని, అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆరోగ్యవంతంగా ఉన్న వారు రక్తాన్ని దానం చేయవచ్చని, రక్తం దానం చేయడం ద్వారా మరొకరి ప్రాణం కాపాడగలిగిన వారమవుతామనీ తెలిపారు. డి.ఆర్. డి. ఎ. ఆధ్వర్యంలో 35 మంది నుండి రక్తాన్ని సేకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సి. పి. ఒ. రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

భారతీయ కిసాన్ సంఘ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలం భారతీయ కిసాన్ సంఘ్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా కొంరెడ్డి కాంత రెడ్డి,ఉపాధ్యక్షులుగా గడ్డం ధర్మారెడ్డి, ఈటెల యేసులు,కోడె మల్లేశం కార్యదర్శిగా జ్ఞానాజీ విష్ణు రావు,సహాయ కార్యదర్శులుగా కొంటూరి రాజులు,అంజా గౌడ్ కోశాధికారిగా కొండన్నగారి శివారెడ్డి, సలహాదారులుగా భూమ రాంచందర్ గౌడ్ నాగరాజుగౌడ్, రఘురాం, నారాయణరెడ్డి,నట్ట రమ ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గాంధారి కన్వీనర్ శంకర్ రావు మాట్లాడుతూ పార్టీలు వేరైనా రైతులంతా ఒక్కటే అని ప్రతి రైతు ఈ విషయాన్ని అర్థం చేసుకుని స్వచ్ఛందంగా సమావేశానికి హాజరై రైతుల ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూ పోరాటానికి మీ వంతు మద్దతు చేయాలని అన్నారు. రాజకీయంగా రైతు ఏ పార్టీలో ఉన్నప్పటికీ రైతుల సమస్యల కోసం ఐక్యతతో ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని రైతులు తన రంగం అభివృద్ధి చెందడం కోసం ఒక జెండా కిందికి రావటం చాలా అవసరం ఐకమత్యంగా వుంటేనే రైతు హక్కులను సాధించుకొగలమన్నారు కాబట్టి రైతులంతా ఏకమై మన సమస్యల్ని ప్రభుత్వానికి తెలియజేయడం కోసం అక్టోంబర్ 05 నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర మహాసభ సమావేశానికి తప్పక హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్య క్రమంలో కామారెడ్డి జిల్లా ముఖ్య అధ్యక్షులు దేవిరెడ్డి విఠ ల్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి,విద్యుత్ వినియోగదారుల ఫోరంమెంబర్ రాజాగౌడ్, నాగిరెడ్డిపేట్ మండల కన్వినర్ భూపతి రాజు, మండల ముఖ్య అధ్యక్షులు రాజారెడ్డి, మండలంలోని ఆయా గ్రామల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ తుదిజాబితా ప్రచురణ

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి) నాగిరెడ్డిపేట్ మండల తుది ఓటర్ జాబితాను శనివారం మండల పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డుపై ప్రచురించినట్లు ఎంపిడివో ప్రభాకర్ చారీ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మండలంలోని 27 గ్రామపంచాయతీల తుది ఓటర్ జాబితాను నోటీసు బో ర్డుపై ప్రచురించామని అదేవిధంగా ఆయా గ్రామ పంచా యతీలలో నోటీస్ బోర్డులతో పాటుగా మండల పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డు పై ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

దేశం కోసం జీవితాన్నే అంకితం చేసిన వీరుడు భగత్ సింగ్

* చిత్రంతో ఘన నివాళులు అర్పించిన రామకోటి రామరాజు

రాయపోల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి: దేశం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహా గొప్ప వీరుడు భగత్ సింగ్ భగభగ మండే అగ్నిఖనిక, విప్లవ వీరకిశోరం షాహిద్ భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా సుద్ద ముక్కలను ఉపయోగించి 2రోజులు శ్రమించి భగత్ సింగ్ అపురూప చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ 24 ఏళ్ల వయసులో నిండు నూరేళ్ల జీవితాన్ని ఆనందంగా ఉరికంబానికి అంకితం చేసిన మహా దేశభక్తుడు భగత్ సింగ్ అన్నాడు. అయన జన్మించిన ఈ రోజు మనకందరికి పండుగ రోజు అన్నారు. ఒకటే ఆవేదన భరతమాత నీ కోసం నేనేం చేయగలను నీ నుదుటిన సింధూరం చెరిగిపోకుండా నా రక్తాన్ని దర్పణంగా ఇస్తున్నా నా ఒంట్లో ఉన్న చివరి రక్తపు బొట్టు నీ కోసమీ అన్న మహనీయుని మాట మరువొద్దన్నారు.

భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలి

జగదేవపూర్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి) నేటి యువత సర్దార్ భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని మాజీ ఎంపిటిసి మంజుల మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిక్షపతి పేర్కొన్నారు. భగత్ సింగ్117వ జయంతి సందర్భంగా జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో జయంతి వేడుకలు నిర్వహించారు. భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే భగత్ సింగ్ దేశకోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణాలనే త్యాగం చేసి ఘనత భగత్ సింగ్ కే దక్కిందన్నారు. నేటి యువత చెడు దారిన వెళ్లకుండా భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య, వివిధ పార్టీల నాయకులు సుధాకర్ రెడ్డి, బిక్షపతి, లింగం, ఈశ్వర్, మహేందర్ రెడ్డి, ఆంజనేయులు, నితీష్ రెడ్డి, సైదయ్య, మల్లారెడ్డి, సిద్దారెడ్డి, కృష్ణ మూర్తి, జర్నలిస్టు పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

దసరాలోపు రైతు భరోసా అందించాలి

* బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు యాదవరెడ్డి

జగదేవపూర్, సెప్టెంబర్28(ప్రజాజ్యోతి) రైతు సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమైం దని బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి అంకిళ్ల యాదవ రెడ్డి అన్నారు. శనివారం జగదేవపూర్లో విలేక రులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి కట్టుబడి పని చేశారని గు ర్తు చేశారు. ప్ర స్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రాజ్యం అని చెప్పి రైతు లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. వానకాలం పంట పూర్తయినప్పటికీ రైతు భరోసా ఇవ్వలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రైతులు సాగు చేసే వరి పంటలకు బోనస్ ఇస్తామని చ చెప్పిన అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫి చెప్పి నేటికీ ఇంకా 40 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని, దసరా లోపు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అధిక వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఖమ్మంపల్లిలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక: ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించినప్పుడే పర్యావరణం పరిశుభ్రంగా ఉంటుందని సేవ్ ఎర్త్ సేవ్ లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్ యాదగిరి అన్నారు. శనివారం ఖమ్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకుని భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదభరితమైన వాతావరణం అందించే బాధ్యత నేటి తరం విద్యార్థులపై ఉందని, విద్యార్థులంతా పర్యావరణ పరిరక్షణకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని కాపాడాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపాల్, శ్రీకాంత్, దేవయ్య, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అస్తమించిన సాహిత్య శిఖరం డాక్టర్ బోయి విజయభారతి

* ప్రముఖ అంబేద్కరిస్ట్ డాక్టర్ బోయి విజయభారతి మృతి తీరనిలోటు
* సీనియర్ జర్నలిస్టు బండారు రాజు

రాయపోల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి తెలుగు అకాడమీ పూర్వపు డైరెక్టర్ బోయి విజయభారతి అస్తమయం సమాజానికి తీరనిలోటని సీనియర్ జర్నలిస్టు బండారు రాజు అన్నారు.తెలుగు నేలపై బాబాసాహెబ్ అంబేద్కర్ భావజాలాన్ని, మహాత్మ పూలే సంస్కరణ ఉద్యమాలను తన రచనల ద్వారా ప్రచారం చేశారని గుర్తుచేశారు. బోధిసత్వ అంబేద్కర్, మహాత్మ పూలే జీవిత చరిత్రలను రాసి సమాజానికి స్ఫూర్తిని నింపిన మహనీయురాలని ఆయన పేర్కొన్నారు. దళిత బహుజన వర్గాలకు నిరంతరం నిఘంటువులా పనిచేసిన వాళ్లలో ప్రథమురాలిగా బోయి విజయభారతి నిలుస్తుందని అన్నారు. 1967 లోనే ఉస్మానియా యూనివర్సిటీ నుంచి తెలుగు శాఖలో పీహెచ్ డి పట్టా పొందిన రెండో మహిళగా చరిత్ర సృష్టించారని వివరించారు. నిజామాబాద్ గిరిరాజా కాలేజీలో తెలుగు శాఖ అధ్యక్షురాలిగా సుమారు దశాబ్దం పైగానే ఆమె విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారని గుర్తు చేశారు. బహుజన సాహిత్యంలో పరిశోధన ఒకవైపు, మరోవైపు అస్పృశ్యత, కులవివక్షతలపై విమర్శనాత్మకంగా తను రచనలు మనసంగించారని అన్నారు. ఆమె కలం ద్వారా అంధకారంలో ఉన్న సమాజాన్ని వెలుగుల వైపు నడిపించిన చరిత్ర విజయభారతి సొంతమని కొనియాడారు. దళిత బహుజన హక్కుల కోసం పోరాడిన నేత దివంగత బొజ్జా తారకం సతీమణిగా సమాజం పట్ల నిబద్ధత, అంకితభవంతో సాగిన ఆమె జీవిత చరిత్ర నేటి సమాజానికి ఎంతో అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. తన 84 ఏళ్ల వయసులోనూ సాహిత్యం మీద ఉన్న మక్కువతో నా ఆత్మ కథ పేరుతో పుస్తకాన్ని తీసుకువచ్చే క్రమంలోని విజయ భారతి మరణించడం చాలా దురదృష్టకరమని బండారు రాజు ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయుడిగా పని చేసిన కవి బోయి భీమన్న కూతురుగా ఆమె ఎంతో పేరు వ్యాఖ్యాతులు సంపాదించారని అన్నారు. ఆమె భౌతికంగా మన మధ్య లేకున్నా ఆమె సాహిత్యం, ఆలోచన విధానం సమాజానికి నిత్యం తోడుండి సామాజిక, ఆత్మగౌరవ ఉద్యమాలకు దిక్సూచిలా నిలుస్తాయని పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్గా పనిచేసిన రాహుల్ బొజ్జా విజయభారతి కుమారుడు కావడం విశేషమన్నారు. విజయ భారతి సేవలు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమైన ఆయన పేర్కొన్నారు. ఆమె మరణం దళిత బహుజన వర్గాలకు తీవ్ర లోటని పేర్కొన్నారు.

చంద్లపూర్‌లో యూనియన్ బ్యాంక్

* మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కృషి తో బ్యాంక్ ఏర్పాటు
* త్వరలో అందుబాటులోకి రానున్న బ్యాంక్ సేవలు
* మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుnకి కృతజ్ఞతలు తెలిపిన మాజీ జడ్పి చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ, గ్రామ ప్రజలు

సిద్దిపేట(చిన్నకోడూరు)ప్రజాజ్యోతి: మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కృషి తో సిద్దిపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న క్రమం లో ప్రజలకు బ్యాంక్ సేవల్లో ఆదర్శం గా నిలిచింది. సిద్దిపేట నియోజకవర్గం లో దాదాపు 30కు పైగా బ్యాంక్ లు అందుబాటులోకి తెచ్చారు.యూనియన్ రీజినల్ బ్యాంక్, ఎస్ బీ ఐ రీజినల్ బ్యాంక్ లతో పాటు ఇతర బ్యాంక్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. చిన్నకోడూర్ మండలం లో, జక్కపూర్ గ్రామం లో ఇప్పటికే యూనియన్ బ్యాంక్ సేవల తో పాటు డిసిసిబి బ్యాంక్ సేవలు లాంటివి కుడా ఏర్పాటు చేశారు అందులో భాగంగా చిన్నకోడూర్ మండలం చంద్లపూర్ గ్రామంలో కొత్తగా యూనియన్ బ్యాంక్ సేవలు అందుబాటులో కి రానున్నాయి. బ్యాంక్ ప్రారంభం చేసిందుకు ప్రజలకు సేవలకు అందించెందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలోనే ప్రారంభం కానుంది.త్వరలో చంద్లపూర్ లో యూనియన్ బ్యాంక్ సేవలుచిన్నకోడూర్ మండలం చంద్లపూర్ గ్రామం లో యూనియన్ బ్యాంక్ సేవలు అందుబాటులో కి రానున్నాయ్. చంద్లపూర్ గ్రామం లో రంగనాయక సాగర్.. ఇరిగేషన్ శాఖ కార్యాలయాలు, ఫార్మసీ కళాశాల, వెటర్నరీ పాలిటెక్నీక్, ఉమేన్స్ పాలిటెక్నీక్ ఇలా అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో బ్యాంక్ సేవలు ఇక్కడ అవసరం ఉన్నాయి కావునా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ముందు చూపుతో.. భవిష్యత్ కు ఉపయోగపడేవిధంగా గతం లోనే యూనియన్ బ్యాంక్ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేశారు త్వరలోనే అందుబాటులోకి రానుంది..

ఎన్నో ఏళ్లకల... ప్రజలకు బ్యాంక్ సేవలు

చందలాపూర్ గ్రామం లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కృషి తో బ్యాంక్ సేవలు అందుబాటులోకి రానున్నాయని గ్రామ ప్రజల పక్షాన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుకి మాజీ జడ్పి చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ గారు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం, జనాభా పెరగడం, ఈ ప్రాంతం లో విద్యాలయాలు, ఇరిగేషన్ ప్రాజెక్టు లు ఏర్పాటు కావడం ఇక్కడ రైతులు, దాదాపు 2వేల మంది పెన్షన్ దారులు ఉన్న దృష్ట్యా ఎమ్మెల్యే హరీష్ రావుని ప్రజలు కోరరు ఈ మేరకు గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటు అయింది.. ఈ సేవలు త్వరలోనే ప్రజలకు అందుబాటులో కి రావడం చాలా సంతోషం, ఏన్నో ఏళ్ల కల నేరేవరిందని చెప్పారు..త్వరలోనే ప్రజలకు అందుబాటులో కి వస్తుందని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

మార్క్సిజమే మానవాళి విముక్తికి మార్గం

చేర్యాల ప్రజాజ్యోతి: నేడు కులాల పేరుతో ,మతాల పేరుతో, ప్రైవేటీకరణ పేరుతో, మానవ మనుగడ ను హరించే విధంగా నేడు బడా కార్పొరేట్లు ప్రభుత్వాల అండతో కోటీశ్వరులు శతకోటీశ్వర్లుగా అందలం ఎక్కుతూ వీరు అనుసరించే విధానాల వల్ల పేదలు మరింత పేదలుగా మారుతున్నారని ఇది దేశ ప్రగతికి, ప్రజలకు ఆటంకంగా తయారైందని ప్రజల విముక్తికి మార్క్సిజమే సరైన మార్గమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రోజున చేర్యాల మండలం శభాష్ గూడెం సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ దాసరి కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై న ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ నేడు ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రస్తుత అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానమేనని ఈ ప్రభుత్వ విధానాలను ఎండగట్టే మార్గమే మార్క్సిజమని , మార్క్సిజం అజేయమని దీనితో నే సమ సమాజం సాధ్యమవుతుందని అన్నారు. గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలపై సిపిఎం కార్యకర్తలు అలుపెరుగని పోరాటాలు నిర్వహించాలని, రైతులను, వ్యవసాయ కూలీలను, గ్రామీణ పేదలను కలుపుకొని ఐక్య సంఘటనతో మార్క్సిజం వెలుగులో పోరాటాలు గ్రామాల్లో నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా దండ్ల రమేష్, సోషల్ మీడియా గ్రామ బాధ్యునిగా బొడ్డు ప్రకాష్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మండల కమిటీ సభ్యులు మోకు దేవేందర్ రెడ్డి, నాగపురి కనుకయ్య, గొర్రె శ్రీనివాస్, ఎస్ డి ఇస్మాయిల్, మోకు ఇంద్రం, ఆముదాల రంజిత్ రెడ్డి, గంధాల బాలు, ధన్న కొమరయ్య, బండ కింది సంపత్, నగేష్, గొలుసుల సురేష్, రాజు, కిరణ్, మౌనిక, లలిత, సువార్త, భాను శ్రీ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

* ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి
* విద్యాభివృద్ధికి దాతలు కృషి చేయాలి
* మండల విద్యాధికారి ఏ సత్యనారాయణ రెడ్డి
* బాధ్యతలు స్వీకరించి మండల నూతన విద్యాధికారి

రాయపోల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి పదవ తరగతి పరీక్షల్లో మండలాన్ని జిల్లాలోని వందశాతం ఉత్తీర్ణత సాధించాలని రాయపోల్ మండల నూతన విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. కొత్తగా ఏర్పడిన రాయపోల్ మండలానికి శనివారం మండల ఎంఆర్సి కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని ప్రతి విద్యార్థులు పాఠశాలొ చదువుకొని పాఠశాలకు గ్రామాలకు తల్లిదండ్రులకు గుర్తింపు తేవాలని ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు . మండలంలో ఆయా గ్రామాల్లో ఉన్నత పాఠశాలలు. ప్రాథమిక. ప్రాథమికోన్నత పాఠశాల విద్యాభివృద్ధికితన వంతు కృషి చేస్తానని దీనికి ఆయా గ్రామాల్లోని దాతలు. పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. జిల్లాలోని రాయపోల్ మండలాన్ని విద్యాభివృద్ధిలో ముందంజలో ఉంచాలన్న లక్ష్యంతోనే తాము పనిచేస్తున్నామని ఆయన స్పష్టం విద్యార్థులు చెడు అలవాట్లకు స్వస్తి పలికి ప్రభుత్వం అందిస్తున్న కార్పొరేట్ స్థాయి ఉన్నత చదువులను ప్రభుత్వ పాఠశాలలో ముందు ఉంచిందని దీనిని ప్రతి విద్యార్థి సద్వినియం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు. ప్రాథమిక. ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయపోల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు. బేగంపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి. పి ఈ టి గోవర్ధన్ రెడ్డి. సి ఆర్ పి లు స్వామి యాదగిరి తదితరులున్నారు.

విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

* జక్కాపూర్ స్కూలుకు రూ. లక్ష విలువైన జీరాక్స్ మిషన్ అందజేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి

సిద్ధిపేట(చిన్నకోడూరు) ప్రజాజ్యోతి: విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి మంచి పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం నారాయణరావుపేట మండల పరిధిలోని జక్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. లక్ష విలువగల జిరాక్స్ మిషన్ ను ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయనను విద్యార్థులు ఘనంగా ప్రారంభించారు. ఆఫీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిరాక్స్ యంత్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. జక్కాపూర్ గ్రామం తో తనకు అనుబంధం ఉందని చిన్ననాటి రోజులను గుర్తు చేశారు. విద్యార్థులు మంచి భవిష్యత్తు నిర్మాణం చేసుకోవడంలో పాఠశాల స్థాయి ప్రత్యేక పాత్రను పోషిస్తుందన్నారు. బట్టి చదువులతో కాకుండా ప్రతి అంశాన్ని అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. భవిష్యత్తులో పాఠశాల కోసం తన వంతుగా సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షౌకత్ అలీ, మాజీ సర్పంచ్ పరుశరాములు, మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి, మాజీ సర్పంచ్ కోడి దేవేందర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మాట్ల లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ పల్లె కనకంబరం పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

రాజీ లేని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి

* ఘనంగా నిర్వహించిన జహీరాబాద్ పద్మశాలి సంఘం

జహీరాబాద్, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్) ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అసిఫాబాద్ తాలూకా వాకండి గ్రామంలో పోశెట్టి అక్కమ్మ దంపతులకు తేదీ 27/ 9 /1915లో జన్మించారు. వీరిది నిరుపేద కుటుంబం .(1) 1952 సంవత్సరంలో తొలిసారిగా అసిఫాబాద్ నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందారు.(2)1957 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతిగా ఎన్నికైనారు. (3) 1960లో దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో ఎక్సైజ్, చేనేత మరియు చిన్న తరహా పరిశ్రమల మంత్రిగా బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గంలో కార్మిక సమాచార మంత్రిగా పనిచేశారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన చేనేత కార్మికుల కష్టాలను తొలగించేందుకు చేనేత సహకార సంఘంలను స్థాపించి వాటి బలోపేతానికి కృషి చేసినారు. 1969లో తెలంగాణ ఉద్యమము తీవ్ర రూపము దాల్చినప్పుడు తన మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ఏ పదవిని స్వీకరించనని శపథం చేసినారు తెలంగాణ తొలి దశ మలిదశ పోరాటానికి స్ఫూర్తి ప్రదాత. జహీరాబాద్ మునిసిపల్ మాజీ కౌన్సిలర్ రాములు నేత మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తన సొంత ఇల్లు జలదృశ్యమును టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావసమయంలో ఇచ్చినారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను మన మందరము ముందుకు తీసుకుని వెళ్లాలని అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీజీవిత చరిత్రను పుస్తకాల్లో పొందుపరచాలని మరియు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి పేరుతో రాష్ట్రంలో ఒక జిల్లాకు నామకరణం చేయాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్, కార్యదర్శికర్దాసు మనోహర్ ,కోశాధికారి గడ్డం నాందేవ్ ,ఒగ్గు విట్టల్ ,దోమల పండరి ,రాములు నేత ,బండారి సుదర్శన్ ,బండారి సుధీర్, సగ్గంవిటల్ , సగ్గంశ్రీనివాస్ ,జట్ల శివకుమార్ , పెగడ శ్రీనివాస్ ,మరేల్లి వెంకటయ్య ,కోస్గిప్రభు ,గుండ్ల మల్లయ్య, కొప్పర లక్ష్మణ్ ,గాజుల రామలింగం, కర్దాస్ పవన్ కుమార్, మాడిశెట్టి జగదీష్, బిజెపి నాయకులు అప్పం శ్రవణ్ పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

* సీనియర్ సివిల్ జడ్జి కె. సూరికృష్ణ

జహీరాబాద్, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్)ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు స్థానిక జహీరాబాద్ కోర్టు ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని సీనియర్ సివిల్ జడ్జి కె. సూరి కృష్ణ మరియు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అనూష కోర్టు సిబ్బందితో సంయుక్తంగా నిర్వహించారు. న్యాయ మూర్తులు మాట్లాడుతూ కోర్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి కర్తవ్యం అని తెలిపారు. కోర్టు పరిసరాల్లో చెత్త చెదారం లేకుండా చూడాలని, నీరు నిలబడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్ గారు, కోర్టు సిబ్బంది, న్యాయ వాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలి

* మాజీ సర్పంచ్ ఫారం అధ్యక్షుడు బొగ్గుల జగదీశ్వర్

జహీరాబాద్, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్) ఝరాసంగం మండలంలో సర్పంచులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మండల్ మాజీ సర్పంచ్ ఫారం అధ్యక్షుడు బొగ్గుల జగదీశ్వర్ మాట్లాడుతూ ఝరాసంగం మండల గ్రామ పంచాయతీ అయిన ప్పటికీ రాబడి లేక పోయినా పంచాయతీ అభివృద్ధి కోసం ఎంతో కష్టపడి అప్పులు చేసి పనులు చేపించానని నాకు రావలసిన బిల్లులు ఇంకా ఉన్నాయని పనులు చేయకపోతే మీకు సోకజ్ నోటీసులు ఇస్తామని ఆనాటి అధికారులు మ మ్మల్ని భయభ్రాంతులకు గురి చేసి పనులు చేపించారని కానీ ఈరోజు వరకు మాకు రావాల్సిన బిల్లు ఇప్పటివరకు రాలేదని నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్ ఆర్ జి ఎస్ నిధులలో చేసిన ఏ ఒక్క రూపాయి కూడా మాకు రాలేదని మాకు వెంటనే ఆ నిధు లు విడుదల చేయాలని. మాకు రావలసిన పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వ హించాలి. రాష్ట్ర అభివృద్ధి చేసి ఆర్థి కంగా చిదిగిపోయిన మమ్మల్ని ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల్లో ముందు సర్పంచు లకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా మాజీ ప్రజాప్రతి నిధుల కు సర్పంచులకు గ్రామపంచాయతీలకు ఇవ్వడం లేదు గ్రా మాలలో ఐదు సంవత్సరాలుగా సేవ చేసి వేధింపులకు గురి చేయకుం డా తక్షణమే

ఈ ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి లేనిచో భవిష్యత్తులో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకోవడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలను కూడా అడ్డుకుంటామని తెలియజేస్తున్నాము జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి కలెక్టర్కు వినతిపత్రం అందజేస్తాం ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి లేనిచో రాష్ట్రస్థాయిలో మాజీ సర్పంచుల సం ఘం ఆధ్వర్యంలోఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దామగుండం అడవి పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో... బహుజన బతుకమ్మ గోడ పత్రిక ఆవిష్కరణ

పరిగి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):
వికారాబాద్ జిల్లా పూడూరు మండలం కేంద్రంలోని దామగుంలో 2900 ఎకరాల భూమిని నేవీ రాడర్ స్టేషన్ కొరకు అడవుల విధ్వంసాన్ని వ్యతిరేకిస్తూ, ఈ అడవిలో

రాడార్ స్టేషన్ ఏర్పాటుతో అడవి కి జరిగే పర్యావరణ నష్టాన్ని ఆపాలని వికారాబాద్ జిల్లా దామగుండం అడవి పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 6 వ తేదీన ఏర్పాటు చేయబోయే బహుజన బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరించారు. జేఏసీ చైర్మన్ దేవినోని గుడా వెంకటన్న, పుదూరు మాజీ ఎంపీపీ మల్లేశం, రైతు కూలీ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ మంచన్పల్లి సత్తయ్య చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసి కోఆర్డినేటర్లు సునంద బుగ్గన యాదవ్, రామన్న మాదిగ, ఎరన్ పల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, మంచన్పల్లి ఆనంద్, జంగయ్య,అరుణోదయ రాజు, దత్తు, సింగం, ఆనంద్, గట్టుపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీకి నిర్దిష్ట తేదిని ప్రభుత్వం ప్రకటించాలి

సకాలంలో మాఫీ చేయకపోతే వడ్డీని ప్రభుత్వమే భరించాలి.

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ ::

కోడంగల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్ ::
రూ.2 లక్షల పైన రుణం తీసుకున్న వ్యవసాయ రైతులకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి గంటి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల ప్రచారంలో దసరా లోపు రైతు భరోసాను అమలు చేస్తామని చెప్పిందని.. దానిని దసరా లోపే అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న వ్యవసాయ రైతులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా గాలికోదిలేసిందన్నారు. 2023 డిసెంబరు 9 వరకు రైతులకు ఉన్న రుణాలను వాటిపై ఉన్న వడ్డీతో సహా మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ మాఫీ చేయలేదన్నారు. వ్యవసాయ రైతుల వాటా ఎప్పుడు చెల్లించాలనే విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వము నిర్దిష్ట తేదీని ప్రకటించకపోవడంతో రైతులు అయోమయంలో ఉన్నారని అన్నారు. వ్యవసాయ రైతులు తీసుకున్న రుణాలను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లిస్తే వడ్డీ రాయితీ వస్తుందన్నారు. గడువు దాటితే రాయితీ పోవడంతో పాటు అధిక వడ్డీలు రైతులు భరించాల్సి వస్తుందన్నారు. సకాలంలో రుణాలను చెల్లిస్తే రుణమాఫీ జరిగి రెన్యువల్ చేసుకునే వెసులుబాటు రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రభుత్వము సకాలంలో రుణాలను చెల్లించకపోవడం, నిర్దిష్ట తేదీని ప్రకటించకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. రైతులు స్వచ్ఛందంగా రెన్యువల్ చేసుకునే స్థాయికి రాష్ట్ర ప్రభుత్వం దిగజార్చిందని మండిపడ్డారు . నేటికైనా రెండు లక్షలు ఆపైన రుణం తీసుకున్న వ్యవసాయ రైతులకు రుణమాఫీ చేసే తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి.. వారికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

ఉచిత దంత పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి
-స్టార్ కిడ్స్ స్కూల్ యజమాన్యం

పటాన్ చెరు సెప్టెంబర్28 (ప్రజాజ్యోతి)
ఉచిత దంత పరీక్షల సేవ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని స్టార్ కిడ్స్ స్కూల్ యజమాన్యం తెలిపారు. ఆదివారం రోజు ఉదయం అన్నారంలోని స్టార్ కిడ్స్ పాఠశాల ఆవరణలో ఇండో అమెరికన్ దంత వైద్యశాల (ఆసుపత్రి) ఆధ్వర్యంలో ఈ ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తారని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు.

పోషన మాస మహోత్సవాలకు మంచి స్పందన

-ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు
-తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలి
-తాండూర్ సిడిపిఓ కాంతారావు
-ఏసిడిపిఓ శ్రీలక్ష్మి

తాండూర్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి:-
పోషణ మాస మహోత్సవాలకు మంచి స్పందన లభించిందని తాండూరు సిడిపిఓ కాంతారావు, ఎసిడిపిఓ శ్రీలక్ష్మి వెల్లడించారు. తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో శనివారం నిర్వహించిన ఏడవ రాష్ట్రీయ పోషణ మాసం వేడుకలు స్థానిక అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి తాండూర్ సీడీపీఓ కాంతారావు, ఏసీడీపీఓ శ్రీ లక్ష్మి ,స్థానిక ప్రధానోపాధ్యాయుడు యాదయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు గర్భిణీలకు ఎసిడిపిఓ శ్రీలక్ష్మి

శ్రీమంతాలు నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు , 0-6 సంవత్సరాల లోపు పిల్లలకు అందవలసిన పోషణ ఆహారం తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిదంగా పుట్టిన బిడ్డ తక్కువ బరువుతో ఉంటే అట్టి పిల్లలకు అందించే పోషక ఆహారం పై తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల సూచనలు చేశారు . గర్భిణీలు, బాలింతలు,పిల్లలలో రక్తహీనత లేకుండా ఉండేందుకు పోషకాలతో కూడిన ఆహారాన్ని తప్పనిసరిగా రోజు తీసుకోవాలని తెలియజేసారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు అందించడం ఎంతో అవసరమని తల్లిపాల ఆవశ్యకతను

తెలియజేశారు. 18 ఏళ్ల లోపు బాలికలు శక్తివంతమైన మహిళలుగా ఉండేందుకు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం ఆరు నెలలు పైబడిన పిల్లలకు అన్నప్రాసన్న కార్యక్రమంతో పాటు అంగన్వాడి కేంద్రాలలో నమోదైన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు . అంతే కాకుండా ప్రతి అంగన్వాడి సెంటర్ పరిధి లోని గర్భిణీలు, బాలింతలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందేవిదంగా చూడాలన్నారు. 0-6 సంవత్సరాల లోపు పిల్లల యొక్క పోషణ స్తితిని ప్రతి నెల మానిటరింగ్ చేసేలా అంగన్వాడీ టీచర్లు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుశీల,రాణి ,పలువురు అంగన్వాడి టీచర్లు మహిళలు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు, సమరయోధుడు...

భగత్ సింగ్ 117 వ జయంతి
- స్వాతంత్ర ఉద్యమ భావజాలాన్ని యువతరంలో నింపిన స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్
-మంచనపల్లి శ్రీనివాస్

పరిగి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):
బ్రిటిష్ పార్లమెంటుపై బాంబు పేల్చి వారి గుండెల్లో గుబులు పుట్టించిన విద్యార్థి, యువకుడు ఢిల్లీ వీధులలో ఎర్ర కాగితాలు ఎగరవేసి ప్రజల్లో ధైర్యం నింపిన విప్లవ వీరుడు, భూమిలో తుపాకీ నాటి, ఎక్కువ తుపాకులు పుట్టాలని తండ్రితో చెప్పిన స్వతంత్ర విప్లవకారుడు భగత్ సింగ్ అని అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి, జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత మంచనపల్లి శ్రీనివాస్ అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వా వెన్నులో ఒణుకు పుట్టించిన 23 సంవత్సరాలకే బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసారని అన్నారు. భగత్ సింగ్ ను ఉరి తీసే ముందు బ్రిటిష్ వాళ్ళు అప్పటి అతివాదుల గురించి చెపితే వదిలేస్తామని చెప్పిన కానీ భగత్ సింగ్ ఒప్పుకోలేదు తాను ఊరి కంభం ఎక్కడాని అన్నారు. 1907/సెప్టెంబర్/ 28 నుండి 1931/మార్చి /23. అప్పట్లో పాకిస్తాన్లో ఉన్న పంజాబ్ రాష్ట్రం లయన్ జిల్లా బంగ్లా గ్రామంలో ఐరోపా విప్లవాన్ని చదివి చైతన్యమైన భగత్ సింగ్, భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో లాలజపతిరాయిని చంపిన బ్రిటిష్ పోలీస్ అధికారి డయ్యర్, ఇంగ్లాండ్ దేశానికి పోయి డయ్యర్ చంపేసి దేశభక్తి స్వతంత్ర సమరయోధ విప్లవకారుడు అని భగత్ సింగ్ ను కొనియాడారు. బ్రిటిష్ ప్రభుత్వము భగత్ సింగ్ ను అరెస్టు చేసి జైల్లో పెట్టి సమయంలో తల్లిదండ్రులు బ్రిటిష్ ప్రభుత్వాన్ని క్షమాభిక్ష అడిగారు. అట్టి క్షమాభిక్ష ను వ్యతిరేకించిన ధైర్యశాలి భగత్ సింగ్. ఒక్క భగత్ సింగ్ లక్షలాదిమంది భగత్ సింగ్ పుడుతారు అని నినాదం చేసిన యువ నాయకుడు దేశంలో లక్షలాదిమంది యువతకు విద్యార్థులకు భగత్ సింగ్ ఆదర్శంగా నిలిచాడని మంచనపల్లి శ్రీనివాస్ అన్నారు.

రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

-పంటలపై వచ్చే తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు
-అధిక వర్షాలతో పంటలపై అధిక ప్రభావం
-తాండూర్ వ్యవసాయ శాస్త్రవేత్త రాజేశ్వర్ రెడ్డి, తాండూర్ ఎడిఎ రుద్రమూర్తి

తాండూర్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి :-
రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను విధిగా పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాండూర్ ఎడిఎ రుద్రమూర్తి , తాండూరు

వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త రాజేశ్వర్ రెడ్డి రైతులకు సూచించారు. శనివారం రోజు మండలంలోని బెల్కటూరు, ఐనెల్లి, గౌతాపూర్ అనుబంధ గ్రామం గోపన్ పల్లి గ్రామాలలోన్ని పంటపొలాలను సందర్శించారు. అనంతరం అక్కడి రైతులతో మాట్లాడిన అధికారులు అధిక వర్షాలతో పంటలు పాడైపోవడమే కాకుండా అనుకొని తెగుళ్లు సోకాయని గుర్తించిన వ్యవసాయ అధికారులు వాటి నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు చేశారు. పంట దశను బట్టి నష్ట తీవ్రత ఉంటుందన్నారు . అంతేగాకుండ పంటల యందు చీడ పీడలు అధికమై నష్టం కలుగ జేస్తాయని పంట దిగుబడి తగ్గి నాణ్యత తగ్గడం వల్ల రైతుకు నికర ఆదాయం కూడ తగ్గుతుందన్నారు . జూన్ మాసంలో 64.6 మి.మి, జూలై మాసంలో 191.7 మి.మి వర్షపాతం నమోదయిందని చెప్పారు . మరో 4- 5 రోజుల వరకు భారీ వర్ష సూచనలు ఉన్నాయని . ఇప్పటికే చాలా వరకు పంటలు నీటి

ముంపుకు గురయ్యాయని చెప్పారు . అందువల్ల సరైన యజమాన్యం చేయడం వల్ల పంటలను అధిక వర్షాలనుండి కాపాడుకోవచ్చన్నారు. వర్షాధార పంట అయిన కంది, పత్తి పంటలో వర్షపు నీరు నిలువకుండా ఎప్పటికప్పుడు పొలం నుండి నీరు తీసివేయాలన్నారు అదేవిధంగా . 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను లీటరు నీటికి కలిపి ఆకులు, కాండం మొక్క మొదళ్లు బాగా తడిచేలా పిచికారి చేయాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులతో పైటోప్తోరా మాడు/ ఎండు తెగులుకు అత్యంత అనుకూలం. కావున తెగులు సోకినా పంట పై లీటరు నీటికి 2.5 గ్రా. మేటలాక్సిల్ 25 శాతం డబ్ల్యు. పి. మందును కలిపి పిచికారి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లు రైతులు పాల్గొన్నారు.

ఎన్నో సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరచుకున్న నిరుపేదల ఇండ్లు కూల్చి వేయడం సరికాదు...

హైడ్రా చేస్తున్న అరాచకాలతో నిరుపేద ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు....
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :
ఎన్నో సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరచుకొని ఉంటున్న నిరుపేదల ఇండ్లను కూల్చివేయడం రాత్రి సమయాలలో డ్రోన్లు పెట్టి వీడియోలు తీయడం

ప్రభుత్వానికి సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో హైడ్రా కూల్చివేతలు చేపడుతున్న భయానికే బుచ్చమ్మనే మహిళ ఉరి పెట్టుకొని చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాధితుల కుటుంభాన్ని పరామర్శించారు. అదేవిధంగా రాత్రి సమయాలలో డ్రోన్లతో వీడియోలు తీస్తున్నారని భయభ్రాంతులకు గురవుతున్న రాజీవ్ గాంధీ నగర్ కాలనీవాసుల తో కలిసి సమస్యలను తెలుసుకొని, ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దు అని అండగా నిలబడతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ హైడ్రా చేస్తున్న అరాచకాలతో పేద ప్రజల ప్రాణాలు బలవుతున్నాయని అందులో భాగంగానే బుచ్చమ్మ అనే మహిళ తన ముగ్గురు బిడ్డలకు పెళ్లిళ్ల కానుకగా ముగ్గురికి ఇంటి స్థలాలను కట్నంగా ఇచ్చిందన్నారు. అందులో ఇద్దరి కూతుర్లకు నల్లచెరువు సమీపంలో ఇండ్లు ఏర్పాటు చేసుకున్నారని వాటి చుట్టుపక్కల ప్రాంతాలలో షెడ్లను కూల్చివేయడంతో పాటు వారి బిడ్డలు ఉంటున్న ఇండ్లను కూడా ఖాళీ చేయాలని అధికారులు చెప్పారని, ఆ మనస్థాపంతో గత నాలుగు రోజులుగా మనోవేదనకు గురై శుక్రవారం రోజు ఉరేసుకొని చనిపోయిందని దానికి కారణం తన బిడ్డల ఇండ్లు కూల్చివేస్తే ఎక్కడ రోడ్డు పాలు అవుతారని మనస్థాపంతోనే చనిపోయిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు కనీస వివరాలు వాడకుండా తప్పుడు సమాచారాలను పై అధికారులకు ఇవ్వడం సరైన పద్ధతి కాదని చనిపోయిన కుటుంబాలకు అండగా నిలబడితే తమ కుటుంబంలో ఉన్న వారైనా మంచిగా ఉంటారని ఎమ్మెల్యే అన్నారు. రాజీవ్ గాంధీ నగర్ లో డ్రోన్లతో వీడియోలు తీసి రాత్రి సమయాలలో ప్రజలకు భయభ్రాంతులకు గురిచేస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకునే విధంగా స్థానిక కార్పొరేటర్ సభిహా గౌసిద్దిన్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, పగుడాల బాబురావు, మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్ మరియు నాయకులు పాల్గొన్నారు.

పారా హుసార్.. తస్మాత్ జాగ్రత్త..

దసరా పండుగ ముసుగులో డిపెన్స్, ఢిల్లీ మద్యం
కొనుగోలు చేసి మోసపోకండి .. అంటున్న ఎక్సైజ్ శాఖ
ఢిల్లీ గోవా, హర్యానా మద్యం పేరుతో ఘరానా మోసగాళ్లు
నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్‌శాఖ ఉక్కు పాదం

"నకిలీ" మద్యం అక్రమార్కులు హైదారాబాద్ చుట్టు వలలు పన్నుతున్నారు. డిపెన్స్, ఢిల్లీ, గోవా, హర్యానా మంచి మద్యం అంటూ అమ్మకాలకు తెర లేపుతున్నారు. వీరి ఉచ్చుపడి నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ కొనుగోలు చేసి చిక్కుల్లో పడ వద్దాని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ హెచ్చరిస్తుంది. పట్టుబడితే కేసులు, పరువు నష్టం, కల్తీ మద్యం తాగితే శరీరం గుల్లా, జేబులోని పర్స్‌కు చిల్లులు పడే అవకాశ ముంటుందని అధికారులు అంటున్నారు. దసరా పండుగ సందార్భంగా నాన్ డ్యూటి లిక్కర్ వినియోగంపై గట్టి నిఘా ఉందని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ చెపుతుంది. మద్యం ప్రియులు నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌పై 'బి కేర్ ఫుల్ " ఎక్సైజ్ శాఖ హెచ్చరిస్తుంది.

హైదారాబాద్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):
తెలంగాణలో పండుగోచ్చినా.. పబ్బమోచ్చిన చుక్కు..ముక్క లేనిదే నడువదు . ఇంటికి అల్లుడోచ్చినా.. చుట్టాలోచ్చినా, స్నేహితులోచ్చిన టీ కాఫీ కంటే ముందు గ్లాసుల్లో మద్యం పోయడమే అనవాయితీ. దసరా పండుగ వచ్చిదాంటే చాలు మద్యాం ప్రియులు పిల్ల దసరాతో మద్యాం తాగడం మొదలెట్టి..ఉతార్ దసరా దాకా మద్యాం సేవిస్తారు. బారసాల నుంచి మొదాలయ్యే దావత్‌లు చీర కట్టించే పంక్షన్ వరకు, పుట్టిన రోజు పండుగల నుంచి ఇంట్లో ఏ కష్టం వచ్చిన, సంతోషం వచ్చిన అందరిని మొప్పించేది ముక్క, చుక్కనే. మద్యాం, మాంసం తెలంగాణ సంస్కృతిలో ఒక భాగం. పల్లె నుంచి పట్టణాలదాక తెలంగాణ మద్యం సేవించడం, మర్యాద%-%, గౌరవంగా భావిస్తారు. దేశంలో ఉన్న రాష్ట్రాల్లో మద్యం అమ్మకాల్లో మొద%-%టి రెండో స్థానాల్లో పోటీ పడుతున్న రాష్ట్రం తెలంగాణ. ఒక్కడ మద్యం అమ్మకాలకు జోరు ఎక్కువనే. గాలోచ్చినప్పుడే వడ్లను తూర్పాల పట్టుకోవాలంటారు. ఈ తీరులోనే తెలంగాణలో మద్యం డిమాండ్‌ను గుర్తించిన

కొందరు అక్రమార్కులు మద్యం ప్రియులకు నకిలీ మద్యం అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకొవడానికి చాల మంది చాల రకాల కల్తీ మద్యాం అమ్మకాలకు దిగి ఎక్సైజ్ యంత్రానికి పట్టు బడుతున్న సంఘటనలు అనేకంగా ఉన్నాయి. కాని శతకోటి ఉపాయాలకు అనంత కోటీ మార్గాలు అన్నట్లుగా నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ (ఎన్‌డిపిఎల్)ను కట్టడి చేయడానికి ఎక్సైజ్ శాఖ అన్ని ప్రయత్నాలు చేస్తున్నా....కొందరు అక్రమార్కులు వివిధా మార్గాల్లో నకిలీ మద్యాం అమ్మకాలు చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు.

పాత బంగారు కంసాలి ఇంటికి చేరున్నట్లగా ఎన్‌డీపిఎల్ లిక్కర్‌ను ఎక్సైజ్ అధికారులు ఎక్కడిక్కడ అడ్డుకుంటూ అక్రమార్కుల పాలిటి సింహ స్వప్నం మవుతున్నారు.

హైదరాబాద్ కేంద్రాంగా..
దేశంలోని మహానగరాల్లో హైదారాబాద్ ఒకటి. అన్ని నగరాల్లో కంటే హైదారాబాద్‌లోభిన్న సంస్కృతి. అన్ని రాష్ట్రాలతోపాటు అన్ని దేశాలకు సంబంధించిన జనాలు సమ్మలితంగా కలిసి ఉంటారు. వీటికి తోడు ఐటి, ఫార్మా ఇండస్ట్రీ, పరిశ్రమలు, బిగేస్టు వ్యాపారాలు ఇలా ఒకటేమిటి మహానగరంలో లేనిది అంటు ఏమి లేదు . వీకెండు వచ్చిదాంటే చాలు హైదారాబాద్‌లో పని ఒత్తడి నుంచి సేదా తీరడానికి కావాల్సిన సౌకర్యాలన్ని అందరికి అందు బాటులో హైదారాబాద్‌లో ఉన్నాయి. ఇదే అదనుగా భావించిన అక్రమార్కులు విదేశీ మద్యం అంటూ, మంచి కంపెనీలకు చెందిన బ్రాండ్ల మద్యం

మనకు కావాలంటే మార్కెట్‌లో లభించే మద్యం ధరల కంటే తక్కువకు లభిస్తాయని, మనకు బాగా తెలిసిన వ్యక్తులు అంటు నమ్మబ లికి కొత్త సీసాలో పాత సారా అన్నట్లుగా నకిలీ మద్యాన్ని నింపి అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్న ప్రభుద్ధాలు చాల మంది హైదారాబాద్ చుట్టు నకిలీ మద్యాం దందాకు తెర లేపారు. చివరకు వివిధ పబ్బుల్లోనూ , క్లబ్బుల్లోనూ బార్లలో ఖాళ్ళైన మద్యాం సీసాను సేకరించి వాటిలో స్వయంగా తయారు చేసిన నకిలీ మద్యాన్ని నింపి అమ్మకాలు జరుపుతున్న ముఠా గుట్టును ఎక్సైజ్ పోలీసులు హైదారాబాద్‌లో రట్టు చేశారు.

బార్డర్స్ నుంచి నకిలీ డిఫెన్స్ మద్యం..
తెలంగాణకు బార్డర్స్ రాష్ట్రాలుగా మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీలు ఉన్నాయి. ఏపీలో నిన్న మొన్నటి ఉన్న మద్యాం తాగేవారే లేరు. కర్ణాటక, మహారాష్ట్ర మద్యాం అంతగా తెలంగాణలో చెలమణి కష్టం. కర్ణాటకలో మద్యాం ధరలు తెలంగాణలో కంటే ఎక్కువ. మహారాష్ట్రలో తెలంగాణలో లభించే భారీ బ్రాండ్ల మద్యం లభించదు .దీంతో కొందరు వ్యక్తులు మహారాష్ట్ర నుంచి దేశీదారు తీసుక వచ్చి తక్కువ ధరలకుఅమ్మకాలు అక్కడక్కడ చేపడుతుంటారు. కాని..తెలంగాణ మద్యాం పై ప్రభావం తక్కువ.

దామగుండం అడవి పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో... బహుజన బతుకమ్మ గోడ పత్రిక ఆవిష్కరణ

పరిగి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):
వికారాబాద్ జిల్లా పూడూరు మండలం కేంద్రంలోని దామగుంలో 2900 ఎకరాల భూమిని నేవీ రాడర్ స్టేషన్ కొరకు అడవుల విధ్వంసాన్ని వ్యతిరేకిస్తూ, ఈ అడవిలో

రాడార్ స్టేషన్ ఏర్పాటుతో అడవి కి జరిగే పర్యావరణ నష్టాన్ని ఆపాలని వికారాబాద్ జిల్లా దామగుండం అడవి పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 6 వ తేదీన ఏర్పాటు చేయబోయే బహుజన బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరించారు. జేఏసీ చైర్మన్ దేవినోని గుడా వెంకటన్న, పుదూరు మాజీ ఎంపీపీ మల్లేశం, రైతు కూలీ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ మంచన్పల్లి సత్తయ్య చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసి కోఆర్డినేటర్లు సునంద బుగ్గన యాదవ్, రామన్న మాదిగ, ఎరన్ పల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, మంచన్పల్లి ఆనంద్, జంగయ్య,అరుణోదయ రాజు, దత్తు, సింగం, ఆనంద్, గట్టుపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీకి నిర్దిష్ట తేదిని ప్రభుత్వం ప్రకటించాలి

సకాలంలో మాఫీ చేయకపోతే వడ్డీని ప్రభుత్వమే భరించాలి.

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ ::

కోడంగల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్ ::
రూ.2 లక్షల పైన రుణం తీసుకున్న వ్యవసాయ రైతులకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి గంటి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల ప్రచారంలో దసరా లోపు రైతు భరోసాను అమలు చేస్తామని చెప్పిందని.. దానిని దసరా లోపే అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న వ్యవసాయ రైతులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా గాలికోదిలేసిందన్నారు. 2023 డిసెంబరు 9 వరకు రైతులకు ఉన్న రుణాలను వాటిపై ఉన్న వడ్డీతో సహా మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ మాఫీ చేయలేదన్నారు. వ్యవసాయ రైతుల వాటా ఎప్పుడు చెల్లించాలనే విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వము నిర్దిష్ట తేదీని ప్రకటించకపోవడంతో రైతులు అయోమయంలో ఉన్నారని అన్నారు. వ్యవసాయ రైతులు తీసుకున్న రుణాలను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లిస్తే వడ్డీ రాయితీ వస్తుందన్నారు. గడువు దాటితే రాయితీ పోవడంతో పాటు అధిక వడ్డీలు రైతులు భరించాల్సి వస్తుందన్నారు. సకాలంలో రుణాలను చెల్లిస్తే రుణమాఫీ జరిగి రెన్యువల్ చేసుకునే వెసులుబాటు రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రభుత్వము సకాలంలో రుణాలను చెల్లించకపోవడం, నిర్దిష్ట తేదీని ప్రకటించకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. రైతులు స్వచ్ఛందంగా రెన్యువల్ చేసుకునే స్థాయికి రాష్ట్ర ప్రభుత్వం దిగజార్చిందని మండిపడ్డారు . నేటికైనా రెండు లక్షలు ఆపైన రుణం తీసుకున్న వ్యవసాయ రైతులకు రుణమాఫీ చేసే తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి.. వారికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

ఉచిత దంత పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి
-స్టార్ కిడ్స్ స్కూల్ యజమాన్యం

పటాన్ చెరు సెప్టెంబర్28 (ప్రజాజ్యోతి)
ఉచిత దంత పరీక్షల సేవ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని స్టార్ కిడ్స్ స్కూల్ యజమాన్యం తెలిపారు. ఆదివారం రోజు ఉదయం అన్నారంలోని స్టార్ కిడ్స్ పాఠశాల ఆవరణలో ఇండో అమెరికన్ దంత వైద్యశాల (ఆసుపత్రి) ఆధ్వర్యంలో ఈ ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తారని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు.

పోషన మాస మహోత్సవాలకు మంచి స్పందన

-ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు
-తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలి
-తాండూర్ సిడిపిఓ కాంతారావు
-ఏసిడిపిఓ శ్రీలక్ష్మి

తాండూర్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి:-
పోషణ మాస మహోత్సవాలకు మంచి స్పందన లభించిందని తాండూరు సిడిపిఓ కాంతారావు, ఎసిడిపిఓ శ్రీలక్ష్మి వెల్లడించారు. తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో శనివారం నిర్వహించిన ఏడవ రాష్ట్రీయ పోషణ మాసం వేడుకలు స్థానిక అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి తాండూర్ సీడీపీఓ కాంతారావు, ఏసీడీపీఓ శ్రీ లక్ష్మి ,స్థానిక ప్రధానోపాధ్యాయుడు యాదయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు గర్భిణీలకు ఎసిడిపిఓ శ్రీలక్ష్మి

శ్రీమంతాలు నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు , 0-6 సంవత్సరాల లోపు పిల్లలకు అందవలసిన పోషణ ఆహారం తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిదంగా పుట్టిన బిడ్డ తక్కువ బరువుతో ఉంటే అట్టి పిల్లలకు అందించే పోషక ఆహారం పై తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల సూచనలు చేశారు . గర్భిణీలు, బాలింతలు,పిల్లలలో రక్తహీనత లేకుండా ఉండేందుకు పోషకాలతో కూడిన ఆహారాన్ని తప్పనిసరిగా రోజు తీసుకోవాలని తెలియజేసారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు అందించడం ఎంతో అవసరమని తల్లిపాల ఆవశ్యకతను

తెలియజేశారు. 18 ఏళ్ల లోపు బాలికలు శక్తివంతమైన మహిళలుగా ఉండేందుకు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం ఆరు నెలలు పైబడిన పిల్లలకు అన్నప్రాసన్న కార్యక్రమంతో పాటు అంగన్వాడి కేంద్రాలలో నమోదైన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు . అంతే కాకుండా ప్రతి అంగన్వాడి సెంటర్ పరిధి లోని గర్భిణీలు, బాలింతలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందేవిదంగా చూడాలన్నారు. 0-6 సంవత్సరాల లోపు పిల్లల యొక్క పోషణ స్తితిని ప్రతి నెల మానిటరింగ్ చేసేలా అంగన్వాడీ టీచర్లు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుశీల,రాణి ,పలువురు అంగన్వాడి టీచర్లు మహిళలు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు, సమరయోధుడు...

భగత్ సింగ్ 117 వ జయంతి
- స్వాతంత్ర ఉద్యమ భావజాలాన్ని యువతరంలో నింపిన స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్
-మంచనపల్లి శ్రీనివాస్

పరిగి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):
బ్రిటిష్ పార్లమెంటుపై బాంబు పేల్చి వారి గుండెల్లో గుబులు పుట్టించిన విద్యార్థి, యువకుడు ఢిల్లీ వీధులలో ఎర్ర కాగితాలు ఎగరవేసి ప్రజల్లో ధైర్యం నింపిన విప్లవ వీరుడు, భూమిలో తుపాకీ నాటి, ఎక్కువ తుపాకులు పుట్టాలని తండ్రితో చెప్పిన స్వతంత్ర విప్లవకారుడు భగత్ సింగ్ అని అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి, జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత మంచనపల్లి శ్రీనివాస్ అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వా వెన్నులో ఒణుకు పుట్టించిన 23 సంవత్సరాలకే బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసారని అన్నారు. భగత్ సింగ్ ను ఉరి తీసే ముందు బ్రిటిష్ వాళ్ళు అప్పటి అతివాదుల గురించి చెపితే వదిలేస్తామని చెప్పిన కానీ భగత్ సింగ్ ఒప్పుకోలేదు తాను ఊరి కంభం ఎక్కడాని అన్నారు. 1907/సెప్టెంబర్/ 28 నుండి 1931/మార్చి /23. అప్పట్లో పాకిస్తాన్లో ఉన్న పంజాబ్ రాష్ట్రం లయన్ జిల్లా బంగ్లా గ్రామంలో ఐరోపా విప్లవాన్ని చదివి చైతన్యమైన భగత్ సింగ్, భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో లాలజపతిరాయిని చంపిన బ్రిటిష్ పోలీస్ అధికారి డయ్యర్, ఇంగ్లాండ్ దేశానికి పోయి డయ్యర్ చంపేసి దేశభక్తి స్వతంత్ర సమరయోధ విప్లవకారుడు అని భగత్ సింగ్ ను కొనియాడారు. బ్రిటిష్ ప్రభుత్వము భగత్ సింగ్ ను అరెస్టు చేసి జైల్లో పెట్టి సమయంలో తల్లిదండ్రులు బ్రిటిష్ ప్రభుత్వాన్ని క్షమాభిక్ష అడిగారు. అట్టి క్షమాభిక్ష ను వ్యతిరేకించిన ధైర్యశాలి భగత్ సింగ్. ఒక్క భగత్ సింగ్ లక్షలాదిమంది భగత్ సింగ్ పుడుతారు అని నినాదం చేసిన యువ నాయకుడు దేశంలో లక్షలాదిమంది యువతకు విద్యార్థులకు భగత్ సింగ్ ఆదర్శంగా నిలిచాడని మంచనపల్లి శ్రీనివాస్ అన్నారు.

రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

-పంటలపై వచ్చే తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు
-అధిక వర్షాలతో పంటలపై అధిక ప్రభావం
-తాండూర్ వ్యవసాయ శాస్త్రవేత్త రాజేశ్వర్ రెడ్డి, తాండూర్ ఎడిఎ రుద్రమూర్తి

తాండూర్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి :-
రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను విధిగా పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాండూర్ ఎడిఎ రుద్రమూర్తి , తాండూరు

వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త రాజేశ్వర్ రెడ్డి రైతులకు సూచించారు. శనివారం రోజు మండలంలోని బెల్కటూరు, ఐనెల్లి, గౌతాపూర్ అనుబంధ గ్రామం గోపన్ పల్లి గ్రామాలలోన్ని పంటపొలాలను సందర్శించారు. అనంతరం అక్కడి రైతులతో మాట్లాడిన అధికారులు అధిక వర్షాలతో పంటలు పాడైపోవడమే కాకుండా అనుకొని తెగుళ్లు సోకాయని గుర్తించిన వ్యవసాయ అధికారులు వాటి నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు చేశారు. పంట దశను బట్టి నష్ట తీవ్రత ఉంటుందన్నారు . అంతేగాకుండ పంటల యందు చీడ పీడలు అధికమై నష్టం కలుగ జేస్తాయని పంట దిగుబడి తగ్గి నాణ్యత తగ్గడం వల్ల రైతుకు నికర ఆదాయం కూడ తగ్గుతుందన్నారు . జూన్ మాసంలో 64.6 మి.మి, జూలై మాసంలో 191.7 మి.మి వర్షపాతం నమోదయిందని చెప్పారు . మరో 4- 5 రోజుల వరకు భారీ వర్ష సూచనలు ఉన్నాయని . ఇప్పటికే చాలా వరకు పంటలు నీటి

ముంపుకు గురయ్యాయని చెప్పారు . అందువల్ల సరైన యజమాన్యం చేయడం వల్ల పంటలను అధిక వర్షాలనుండి కాపాడుకోవచ్చన్నారు. వర్షాధార పంట అయిన కంది, పత్తి పంటలో వర్షపు నీరు నిలువకుండా ఎప్పటికప్పుడు పొలం నుండి నీరు తీసివేయాలన్నారు అదేవిధంగా . 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను లీటరు నీటికి కలిపి ఆకులు, కాండం మొక్క మొదళ్లు బాగా తడిచేలా పిచికారి చేయాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులతో పైటోప్తోరా మాడు/ ఎండు తెగులుకు అత్యంత అనుకూలం. కావున తెగులు సోకినా పంట పై లీటరు నీటికి 2.5 గ్రా. మేటలాక్సిల్ 25 శాతం డబ్ల్యు. పి. మందును కలిపి పిచికారి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లు రైతులు పాల్గొన్నారు.

ఎన్నో సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరచుకున్న నిరుపేదల ఇండ్లు కూల్చి వేయడం సరికాదు...

హైడ్రా చేస్తున్న అరాచకాలతో నిరుపేద ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు....
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :
ఎన్నో సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరచుకొని ఉంటున్న నిరుపేదల ఇండ్లను కూల్చివేయడం రాత్రి సమయాలలో డ్రోన్లు పెట్టి వీడియోలు తీయడం

ప్రభుత్వానికి సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో హైడ్రా కూల్చివేతలు చేపడుతున్న భయానికే బుచ్చమ్మనే మహిళ ఉరి పెట్టుకొని చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాధితుల కుటుంభాన్ని పరామర్శించారు. అదేవిధంగా రాత్రి సమయాలలో డ్రోన్లతో వీడియోలు తీస్తున్నారని భయభ్రాంతులకు గురవుతున్న రాజీవ్ గాంధీ నగర్ కాలనీవాసుల తో కలిసి సమస్యలను తెలుసుకొని, ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దు అని అండగా నిలబడతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ హైడ్రా చేస్తున్న అరాచకాలతో పేద ప్రజల ప్రాణాలు బలవుతున్నాయని అందులో భాగంగానే బుచ్చమ్మ అనే మహిళ తన ముగ్గురు బిడ్డలకు పెళ్లిళ్ల కానుకగా ముగ్గురికి ఇంటి స్థలాలను కట్నంగా ఇచ్చిందన్నారు. అందులో ఇద్దరి కూతుర్లకు నల్లచెరువు సమీపంలో ఇండ్లు ఏర్పాటు చేసుకున్నారని వాటి చుట్టుపక్కల ప్రాంతాలలో షెడ్లను కూల్చివేయడంతో పాటు వారి బిడ్డలు ఉంటున్న ఇండ్లను కూడా ఖాళీ చేయాలని అధికారులు చెప్పారని, ఆ మనస్థాపంతో గత నాలుగు రోజులుగా మనోవేదనకు గురై శుక్రవారం రోజు ఉరేసుకొని చనిపోయిందని దానికి కారణం తన బిడ్డల ఇండ్లు కూల్చివేస్తే ఎక్కడ రోడ్డు పాలు అవుతారని మనస్థాపంతోనే చనిపోయిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు కనీస వివరాలు వాడకుండా తప్పుడు సమాచారాలను పై అధికారులకు ఇవ్వడం సరైన పద్ధతి కాదని చనిపోయిన కుటుంబాలకు అండగా నిలబడితే తమ కుటుంబంలో ఉన్న వారైనా మంచిగా ఉంటారని ఎమ్మెల్యే అన్నారు. రాజీవ్ గాంధీ నగర్ లో డ్రోన్లతో వీడియోలు తీసి రాత్రి సమయాలలో ప్రజలకు భయభ్రాంతులకు గురిచేస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకునే విధంగా స్థానిక కార్పొరేటర్ సభిహా గౌసిద్దిన్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, పగుడాల బాబురావు, మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్ మరియు నాయకులు పాల్గొన్నారు.

పారా హుసార్.. తస్మాత్ జాగ్రత్త..

దసరా పండుగ ముసుగులో డిపెన్స్, ఢిల్లీ మద్యం
కొనుగోలు చేసి మోసపోకండి .. అంటున్న ఎక్సైజ్ శాఖ
ఢిల్లీ గోవా, హర్యానా మద్యం పేరుతో ఘరానా మోసగాళ్లు
నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్‌శాఖ ఉక్కు పాదం

"నకిలీ" మద్యం అక్రమార్కులు హైదారాబాద్ చుట్టు వలలు పన్నుతున్నారు. డిపెన్స్, ఢిల్లీ, గోవా, హర్యానా మంచి మద్యం అంటూ అమ్మకాలకు తెర లేపుతున్నారు. వీరి ఉచ్చుపడి నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ కొనుగోలు చేసి చిక్కుల్లో పడ వద్దాని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ హెచ్చరిస్తుంది. పట్టుబడితే కేసులు, పరువు నష్టం, కల్తీ మద్యం తాగితే శరీరం గుల్లా, జేబులోని పర్స్‌కు చిల్లులు పడే అవకాశ ముంటుందని అధికారులు అంటున్నారు. దసరా పండుగ సందార్భంగా నాన్ డ్యూటి లిక్కర్ వినియోగంపై గట్టి నిఘా ఉందని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ చెపుతుంది. మద్యం ప్రియులు నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌పై 'బి కేర్ ఫుల్ " ఎక్సైజ్ శాఖ హెచ్చరిస్తుంది.

హైదారాబాద్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):
తెలంగాణలో పండుగోచ్చినా.. పబ్బమోచ్చిన చుక్కు..ముక్క లేనిదే నడువదు . ఇంటికి అల్లుడోచ్చినా.. చుట్టాలోచ్చినా, స్నేహితులోచ్చిన టీ కాఫీ కంటే ముందు గ్లాసుల్లో మద్యం పోయడమే అనవాయితీ. దసరా పండుగ వచ్చిదాంటే చాలు మద్యాం ప్రియులు పిల్ల దసరాతో మద్యాం తాగడం మొదలెట్టి..ఉతార్ దసరా దాకా మద్యాం సేవిస్తారు. బారసాల నుంచి మొదాలయ్యే దావత్‌లు చీర కట్టించే పంక్షన్ వరకు, పుట్టిన రోజు పండుగల నుంచి ఇంట్లో ఏ కష్టం వచ్చిన, సంతోషం వచ్చిన అందరిని మొప్పించేది ముక్క, చుక్కనే. మద్యాం, మాంసం తెలంగాణ సంస్కృతిలో ఒక భాగం. పల్లె నుంచి పట్టణాలదాక తెలంగాణ మద్యం సేవించడం, మర్యాద%-%, గౌరవంగా భావిస్తారు. దేశంలో ఉన్న రాష్ట్రాల్లో మద్యం అమ్మకాల్లో మొద%-%టి రెండో స్థానాల్లో పోటీ పడుతున్న రాష్ట్రం తెలంగాణ. ఒక్కడ మద్యం అమ్మకాలకు జోరు ఎక్కువనే. గాలోచ్చినప్పుడే వడ్లను తూర్పాల పట్టుకోవాలంటారు. ఈ తీరులోనే తెలంగాణలో మద్యం డిమాండ్‌ను గుర్తించిన

కొందరు అక్రమార్కులు మద్యం ప్రియులకు నకిలీ మద్యం అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకొవడానికి చాల మంది చాల రకాల కల్తీ మద్యాం అమ్మకాలకు దిగి ఎక్సైజ్ యంత్రానికి పట్టు బడుతున్న సంఘటనలు అనేకంగా ఉన్నాయి. కాని శతకోటి ఉపాయాలకు అనంత కోటీ మార్గాలు అన్నట్లుగా నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ (ఎన్‌డిపిఎల్)ను కట్టడి చేయడానికి ఎక్సైజ్ శాఖ అన్ని ప్రయత్నాలు చేస్తున్నా....కొందరు అక్రమార్కులు వివిధా మార్గాల్లో నకిలీ మద్యాం అమ్మకాలు చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు.

పాత బంగారు కంసాలి ఇంటికి చేరున్నట్లగా ఎన్‌డీపిఎల్ లిక్కర్‌ను ఎక్సైజ్ అధికారులు ఎక్కడిక్కడ అడ్డుకుంటూ అక్రమార్కుల పాలిటి సింహ స్వప్నం మవుతున్నారు.

హైదరాబాద్ కేంద్రాంగా..
దేశంలోని మహానగరాల్లో హైదారాబాద్ ఒకటి. అన్ని నగరాల్లో కంటే హైదారాబాద్‌లోభిన్న సంస్కృతి. అన్ని రాష్ట్రాలతోపాటు అన్ని దేశాలకు సంబంధించిన జనాలు సమ్మలితంగా కలిసి ఉంటారు. వీటికి తోడు ఐటి, ఫార్మా ఇండస్ట్రీ, పరిశ్రమలు, బిగేస్టు వ్యాపారాలు ఇలా ఒకటేమిటి మహానగరంలో లేనిది అంటు ఏమి లేదు . వీకెండు వచ్చిదాంటే చాలు హైదారాబాద్‌లో పని ఒత్తడి నుంచి సేదా తీరడానికి కావాల్సిన సౌకర్యాలన్ని అందరికి అందు బాటులో హైదారాబాద్‌లో ఉన్నాయి. ఇదే అదనుగా భావించిన అక్రమార్కులు విదేశీ మద్యం అంటూ, మంచి కంపెనీలకు చెందిన బ్రాండ్ల మద్యం

మనకు కావాలంటే మార్కెట్‌లో లభించే మద్యం ధరల కంటే తక్కువకు లభిస్తాయని, మనకు బాగా తెలిసిన వ్యక్తులు అంటు నమ్మబ లికి కొత్త సీసాలో పాత సారా అన్నట్లుగా నకిలీ మద్యాన్ని నింపి అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్న ప్రభుద్ధాలు చాల మంది హైదారాబాద్ చుట్టు నకిలీ మద్యాం దందాకు తెర లేపారు. చివరకు వివిధ పబ్బుల్లోనూ , క్లబ్బుల్లోనూ బార్లలో ఖాళ్ళైన మద్యాం సీసాను సేకరించి వాటిలో స్వయంగా తయారు చేసిన నకిలీ మద్యాన్ని నింపి అమ్మకాలు జరుపుతున్న ముఠా గుట్టును ఎక్సైజ్ పోలీసులు హైదారాబాద్‌లో రట్టు చేశారు.

బార్డర్స్ నుంచి నకిలీ డిఫెన్స్ మద్యం..
తెలంగాణకు బార్డర్స్ రాష్ట్రాలుగా మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీలు ఉన్నాయి. ఏపీలో నిన్న మొన్నటి ఉన్న మద్యాం తాగేవారే లేరు. కర్ణాటక, మహారాష్ట్ర మద్యాం అంతగా తెలంగాణలో చెలమణి కష్టం. కర్ణాటకలో మద్యాం ధరలు తెలంగాణలో కంటే ఎక్కువ. మహారాష్ట్రలో తెలంగాణలో లభించే భారీ బ్రాండ్ల మద్యం లభించదు .దీంతో కొందరు వ్యక్తులు మహారాష్ట్ర నుంచి దేశీదారు తీసుక వచ్చి తక్కువ ధరలకుఅమ్మకాలు అక్కడక్కడ చేపడుతుంటారు. కాని..తెలంగాణ మద్యాం పై ప్రభావం తక్కువ.

కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల్ అధ్యక్షునిగా పుప్పాల వినోద్ పటేల్

మల్లాపూర్ సెప్టెంబర్ 28,ప్రజాజ్యోతి:
కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మల్లాపూర్ మండల అధ్యక్షుడిగా పుప్పాల వినోద్,ఉపధ్యక్షుడిగా జకినపెల్లి రాములుని కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు నియమిస్తూ

నియామకాపత్రాలను అందించారు.ఈ సందర్భంగా ఉప్పల వినోద్ మాట్లాడుతూ తమ నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి కరంచంద్ కి, ఓబిసి సెల్ రాష్ట్ర కన్వీనర్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కి, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోనే ప్రసాద్ కి, జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ కి, జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు కి కృతజ్ఞతలు తెలిపారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

వీణవంక సెప్టెంబర్ 28:(ప్రజా జ్యోతి):
వీణవంక మండల కేంద్రానికి చెందిన గొట్టే భాగ్యమ్మ ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది.అయితే ఆమె కుమారుడైన గొట్టే సాగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల

2008-09 పదోవతరగతి బ్యాచ్ స్నేహితులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి కుటుంబానికి రూ.11,116 మరియు 25 కేజీల బియ్యాన్ని వాళ్ళ మిత్రుడైన సాగర్ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఓరం అభిషేక్, మారేపల్లి సత్యపాల్,తాళ్లపెల్లి కుమారస్వామి,తోట్ల రాకేష్,భోగం తరుణ్,కొండపాక శివ కుమార్, యార రాజు,శేఖర్,నీల ప్రభాకర్, జె.కుమారస్వామి,రాజ్ కుమార్, గోపి,యాసిన్,డి.రాజు,సుధాకర్, రవితేజ,వెంకటేష్,శ్రీనివాస్,కృష్ణాజీ, రాజేష్,తిరుపతి,సురేష్,తదితర మిత్రులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

జమ్మికుంట, సెప్టెంబర్28(ప్రజా జ్యోతి): ఏబీవీపీ అధ్యర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను స్థానిక ప్రవంతి జూనియర్ కళాశాల లో నిర్వహించరు.. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు గోస్కుల అజయ్ మాట్లాడుతూ 23 ఏళ్ళ వయస్సులో ఊరి తాడుని ముద్దడిన దేశ భక్తుడు దేశం కోసం అతి చిన్న వయస్సులో ప్రాణాలను ఇచ్చిన భారత మత పుత్రుడు భగత్ సింగ్ దేశం కోసం అనేక ఉద్యమాలు చేసి స్వాతంత్ర ఏ లక్ష్యం గా స్వాతంత్ర పోరాటం లో అనుచిత పోరాటం చేసి ప్రాణాలు అర్పిచాడు అని అతని జీవిత చరిత్ర ను ఆదర్శంగా

తీసుకుని నేటి యువత సమాజ సేవలో దేశ సేవలో అను నిత్యం దేశ అభివృద్ధి కోసం అందరు భాగస్వామ్యం కావాలి అని అన్నారు..ఈ కార్యక్రమం లో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు గోస్కుల అజయ్,నగర సంయుక్త కార్యదర్శి విష్ణు, గణేష్ నగర ఉపాధ్యక్షులు సాయి తేజ, చందు, అజయ్, ఫెరోస్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ కళాశాల హాస్టల్ సంఖ్యా పెంచాలని జిల్లా కలెక్టర్ కు వినతి

బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్.

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: నగరంలో ఉన్నటువంటి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ల సంఖ్యను పెంచుతూ విద్యార్థులకు ఎక్కువ సీట్లను కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు బీసీ

యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఉన్నటువంటి బీసీ సంక్షేమ కాలేజీ హాస్టళ్లలో బాయ్స్ మూడు,గర్ల్స్ నాలుగు హాస్టల్లో విద్యార్థులకు సీట్లు సరిపోవడం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. విద్యార్థులు సీట్లు దొరకక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంబీఏ, ఎంసీఏ,ఇంజనీరింగ్ ,వివిధ కోర్సులు చదివే విద్యార్థిని, విద్యార్థులకు సరిపడా సీట్లు అందుబాటులో లేకపోవడం వల్ల వివిధ గ్రామాల నుండి వస్తూ, పోవడం ప్రైవేట్ హాస్టల్లో డబ్బులు పెట్టి ఉంటూ తల్లిదండ్రులపై భారం పడుతుందన్నారు. గర్ల్స్ , బాయ్స్ హాస్టల్ల సంఖ్యని పెంచాలని, అలాగే ఇప్పుడు ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్లు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని వాటికి వెంటనే పక్కా భవనాలను నిర్మించాలని కోరమన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్,యువజన సంఘం ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఉమ మహేశ్వర్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 30 చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

సిఐటియు మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య,

సుల్తానాబాద్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)
ఈనెల 30న జరిగే జిల్లా కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శనివారం సుల్తానాబాద్ రైస్ మిల్లు కార్మికులతో కరపత్రం విడుదల చేశారు, ఈ సందర్భంగా సిఐటియు సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, ఇన్సూరెన్స్ కల్పించాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలని, వారాంతపు సెలవులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో సెప్టెంబర్ 30న చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ప్రాంతంలో ఉన్నటువంటి రైస్ మిల్లు ఆపరేటర్స్,గుమస్తాలు, లారీ డ్రైవర్స్, హమాలీలు, మహిళా కూలీలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. గత 10 సంవత్సరాలుగా టిఆర్ఎస్, బిజెపి నేడు కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాలు కార్మికులకు ఐదు సంవత్సరాలకు ఒకసారి జీవోలు సవరించి కనీస వేతనాలు పెంచాల్సిన బాధ్యతను విస్మరించి, కార్మికులకు ద్రోహం చేస్తున్నాయని అన్నారు. చట్టబద్ధమైన సౌకర్యాలు పిఎఫ్, ఈఎస్ఐ,8 గంటల పని విధానం, వారాంతపు సెలవులు తదితర ఏవి

కూడా అమలు చేయకుండా యాజమాన్యాలు కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నాయని, వీటిని అమలు చేయించాల్సిన కార్మిక శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నెలరోజులుగా ప్రచార క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, దీనికి ముగింపుగా సెప్టెంబర్ 30న కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాల్లో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నౌన్ల బ్రహ్మచారి, గుమస్తాల యూనియన్ అధ్యక్షులు మాతంగి రాజమల్లు, నాయకులు, పురం హరికిషన్ రావు, వేగోళం శంకర్, లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు. పోగుల తిరుపతి, జనరల్ సెక్రెటరీ. జంగా తిరుపతి, పూసాల సంపత్, స్వామి, కిరణ్, ఆసంపల్లి తిరుపతి, ఓదెలు, భరత్, శీను, రాజ్ కుమార్, మహేందర్, సుధాకర్ రావు. శ్రీనివాస్ , మల్లేష్ మంజూర్ బేగ్, ఇబ్రాహీం, అంజయ్య, రమేష్, మల్లేష్, ప్రసాద్, ఉపేందర్, ప్రశాంత్, శ్రీధర్, సంపత్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంచార్జ్ మండల విద్యాధికారిని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట, సెప్టెంబర్28(ప్రజా జ్యోతి):
ఇల్లందకుంట మండల ఇంచార్జి విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన రాముల నాయక్ ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగ రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని, పాఠశాలలో అన్ని రకాల వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఫీ,భోగం శ్యామ్,భోగం రాజు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లాలో హైడ్రా తరహా చట్టం తేవాలని జిల్లా కలెక్టర్ ను, ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డిని కోరిన డాక్టర్ పేట భాస్కర్

కోరుట్ల సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి
రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయంతో తీసుకవచ్చిన హైడ్రా తరహా చట్టం జగిత్యాల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. కోరుట్ల లోని మద్దెలచెరువు, తాళ్లచెరువు, కంచెరకుంట మరియు గొలుసుకట్టు కాలువలు, శిఖం భూములు బఫార్ జోన్ల

జిల్లాలో అమలు చేయాలని అనేక చెరువులు కుంటలు అన్యాక్రాంతం అవుతు కబ్జాదారుల కబంధ హస్తల్లో బందీగా మారాయని వాటిని కాపాడలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి లను కోరినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ తెలిపారు.శనివారం టిపిఎస్ జేఏసీ, కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ ఆద్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ బి సత్యప్రసాద్ ను, క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి లను కలిసి పలు స్థలాలు వాగు పరివాహక ప్రాంతాలు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని రక్షించాలని హద్దులు నిర్ణయించి కాపాడాలని కోరగ సానుకూలంగా స్పందించారని పేట భాస్కర్ పేర్కొన్నారు.
ఈకార్యక్రమంలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్అధ్యక్షులు చెన్న విశ్వనాథం, నాయకులు బట్టు సుదర్శన్, షాహిద్ మహ్మద్ షేక్, శనిగారపు రాజేష్,ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ముఖ్రామ్,ఎఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఆక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల తగు శ్రద్ధ వహించాలి

మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు

జమ్మికుంట,సెప్టెంబర్28(ప్రజా జ్యోతి):
పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్త

వహించాలని మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో వావిలాల పిహెచ్ సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రతినిత్యం కార్మికులు వివిధ రకాలైన డ్రైనేజీ పనులు చేస్తూ ఉంటారని, కార్మికులు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు వహిస్తూ పనులు చేయాలని, పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ కార్మికుల పైనే ఆధారపడి ఉందని పేర్కొన్నారు. అలాంటి కార్మికులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా జాగ్రత్తగా జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు. అనంతరం హుజరాబాద్ లో పనిచేస్తున్న డి.ఎస్.ఆర్.సి కౌన్సిలర్ బత్తుల బబిత మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పైన ప్రతి ఒక్కరు అవగాహనను కలిగి ఉండాలని, ఎయిడ్స్ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు చెడు వేసినాలకు దూరంగా ఉండాలని ఆమె తెలిపారు...అనంతరం హెచ్ఐవి ఎయిడ్స్ కు సంబంధించిన కరపత్రాన్ని పంపిణీ చేశారు.
హెచ్ఐవి ఎయిడ్స్ పైన సందేహాలు ఉన్నట్లయితే 1097 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి కనుక్కోవాలని తెలిపారు .ఈ సందర్భంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు...హుజూరాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు వైద్య శిబిరాన్ని పరిశీలించి కార్మికులకు సూచనలు ఇచ్చారు... ఈ వైద్య శిబిరంలో మున్సిపాలిటీ కమిషనర్ వైద్యులు ఫరహానుద్దిన్ ,చందన, మేనేజర్ రాజిరెడ్డి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రసాద్ గౌడ్, జమ్మికుంట హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, దిడ్డి నరేందర్, సూపర్వైజర్లు రత్నకుమారి, అరుణ, ఏఎన్ఎంలు మంజుల, వనజ రాధా, మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు...

రాజీ మార్గమే రాజ మార్గం

లోక్ అదాలత్ లతో సమ న్యాయం

జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్

సుల్తానాబాద్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)
రాజీ మార్గమే రాజ మార్గం అని, లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకుని మండల న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు అవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాల రాజీ తో కేసులు పరిష్కరించుకోవచ్చునీ, తద్వారా ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని అన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల భవిష్యత్తు కోల్పోతారని, వ్యయ్య ప్రయాసలకు గురికాకుండా ఉండేందుకు లోక్ అదాలత్ లలో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, సివిల్ కేసులకు సంబంధించిన 896 కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏపిపి శ్యాం ప్రసాద్, ఏజీపి ఆవుల లక్ష్మీరాజం, లోక్ అదాలత్ సభ్యులు ఆలూరి శ్రీనివాస రావు, సిఐ సుబ్బారెడ్డి, సుల్తానాబాద్, జూలపల్లి, శ్రీరాంపూర్ ఎస్సైలు శ్రవణ్ కుమార్, శ్రీధర్, వెంకటేష్ లతో పాటు పలువురు న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రామక్రిష్ణ డిగ్రీ మరియు పిజి కళాశాలల స్వాగతోత్సవవేడుకలు

కోరుట్ల సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి
కోరుట్ల పట్టణంలో రామక్రిష్ణ డిగ్రీ,పిజి కళాశాల లో తృతీయ మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవ

వేడుకలు "ఆవిష్కార్ 2024" ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామకృష్ణ కళాశాలల చైర్మన్ మరియు కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, మాస్ట్రో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజేష్ ,కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ భారీ, రామకృష్ణ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సకినాల రాజు ,డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు మరియు అధిక సంఖ్యలోవిద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

కొడిమ్యాల,సెప్టెంబర్ 28,(ప్రజాజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకుంటారని ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమేష్ బాబు

అన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు.అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంజీవ్,ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వేణు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, సమగ్ర అభివృద్ధి కోసం విద్యార్థులు కృషిచేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా హర్యానాలో జరిగిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు.జగిత్యాల కళాశాల ప్రిన్సిపాల్ నాగభూషణం,మల్యాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ,మల్యాల సబ్ ట్రెజరీ ఆఫీసర్ తిరుపతి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతి,జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధరణి ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

కొడిమ్యాల,సెప్టెంబర్ 28,(ప్రజాజ్యోతి):
తహసీల్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ధరణి ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని

శనివారం కొడిమ్యాల తహసీల్దార్ రమేష్ కు ధరణి ఆపరేటర్ కుమారస్వామి వినతిపత్రం అందజేశారు.ఏడు నెలలుగా పెండింగులో ఉన్న ధరణి ఉద్యోగుల వేతనాలను మంజూరు చేయాలని కోరాడు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి:
కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ నిధులు 15 లక్షల రూపాయలతో నిర్మించబోయే నూతన రెండు సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ , జగిత్యాల జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చీటీ వెంకట్రావు , పిఎసిఎస్ చైర్మన్ జగన్మోహన్ రావు , గోపాల్ , సంజీవ్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

పొంగులేటి ఇంటిపై ఈడి దాడులు సరికాదు

ఇల్లందు, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై బిజెపి ఈడీ దాడులు చేయించడం సరికాదని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఇల్లందు నియోజకవర్గంలోని కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, సహించలేని కేంద్ర ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తూ ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలను భయభ్రాంతులకు గురిచేయాలని, దీని ద్వారా బిజెపి పార్టీ లబ్ధి పొంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని

విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచితంగా ఈడి దాడులను నిర్వహించడం చాలా దురదృష్టకరమని తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకుందని, చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరంపై జరిగిన అవినీతిని, ఫోన్ టాపింగ్ కేసులను, అక్రమ సంపాదన కేసులపై దాడులు చేయలేక, కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్న ఈడి వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ భానోత్ నరసింహా నాయక్, మత్స్య శాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్ హెచ్ పిఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, నాయకులు శీలం పుల్లయ్య, మేకల మహేష్ బాబు, మేకల లక్ష్మీనారాయణ, రాయల నాగ శంకర్, దాసరి వెంకన్న, గుగులోతు కిషన్, గుండ్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ చింపిన వారిని శిక్షించాలి

చంద్రుగొండ, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీలు చింపిన టిడిపి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ను చట్టపరంగా శిక్షించాలని మాల

మహానాడు చంద్రుగొండ అధ్యక్షుడు బడుగు శంకర్ డిమాండ్ చేశారు. శనివారం మాలల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా కాళ్ళ మండలం వీరులపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పక్కన ఉన్న ఫ్లెక్సీని చించివేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బడుగు శంకర్ ,దాసరి రామారావు, రాయి రాజా, బాలకృష్ణ, గణేష్ ,లక్ష్మణరావు, ముక్తేశ్వరరావు ,వెంకటేష్, అరవింద్ ,వంశీ, మనోజ్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లడ్డు ప్రసాదములో కల్తీపై విచారణ చేపట్టాలి

చంద్రుగొండ ,సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి: తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో కల్తీపై చర్యలు తీసుకోవాలని దానిపై విచారణ చేపట్టాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన సనాతన ధర్మం కాపాడాలని కోరుతూ నిర్వహించిన ప్రదేశంలో చంద్రుగొండ మండల భక్తులు

పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భోగి కృష్ణ, కుక్కడపు రామారావు ,రవీందర్ రెడ్డి, భూపతి రమేష్ ,పవన్ కుమార్, రాంబాబు, శివయ్య తదితరులు

ప్రజా క్షేత్రంలో పొంగిలేటిని ఎదుర్కొనలేకనే ఈడీ దాడులు

సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి..

బూర్గంపాడు సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి

ప్రజాక్షేత్రంలో మంత్రి పొంగిలేటిని శ్రీనివాస్ రెడ్డిని ఎదుర్కొనలేక ఈడి రూపంలో మోడీ దాడి చేయించడం సిగ్గుచేటని బూర్గంపాడు మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి

వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ప్రజా నాయకుడుపేదల పక్షపాతి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజా ఆదరణ చూసి నివ్వెర పోయిన కేంద్ర పెద్దలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ప్రజల నుంచి దూరం చేయడం సాధ్యతరం కాదని మచ్చలేని నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. గత పది ఏళ్ల నుంచి ఒక్క బిజెపి నాయకుడి పైన ఈడి దాడులు జరగలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా నాయకులపై ఈడీ దాడులు జరిపించడం అసత్య ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని అందుకు ఉదాహరణ ఉద్యమ నాయకుడు జార ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరన్ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అని అన్నారు. ఎన్ని ఈడీ మోడీ దాడులు జరిగిన పొంగిలేటికి ప్రతిష్టకు భంగం కలగదు అని అన్నారు. ఈ అసత్య ఆరోపణల నుంచి కడిగిన ముత్యం వలె పొంగులేటికి కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతారని అని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అన్నారు..

రీజినల్ స్థాయి క్రీడ పోటీలు ప్రారంభం

ఇల్లందు, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక వైసిఓఏ

క్లబ్ లో రీజినల్ స్థాయి (మణుగూరు ఇల్లందు ఏరియా) క్రీడా పోటీలను ఏరియా జియం జాన్ ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యానికి ఎంతగానో తోడ్పడుతాయని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ రోజువారి విధులలో భాగంగా ప్రతిరోజు 30 నిమిషాల పాటు తప్పకుండా వ్యాయామం చేయాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. క్రీడల వల్ల క్రీడాకారులకు ఒక క్రమశిక్షణ ఏర్పడుతుందని, ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఈ క్రీడలను నిర్వహిస్తుందన్నారు. యువ ఉద్యోగులు క్రీడలపై మక్కువ చూపి క్రీడలలో రాణించి ఇల్లందు ఏరియాకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. క్రీడల వల్ల స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, డీజిఎం (పర్సనల్) జీవీ. మోహన్ రావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రతినిధ్య సంఘ నాయకుడు యాదగిరి, క్రీడల గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, క్రీడల సమన్వయకర్త రమేష్ సింగ్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

యు టర్న్...

- సొంత గూటికి చేరనున్న నేతలు..!
- బిఆర్ఎస్ పార్టీ నుంచి తిరిగి సిపిఐ మాతృ పార్టీలోకి...!
- నేడు కూనంనేని సమక్షంలో చేరిక...!
- యూనియన్ లోకి భారీగా చేరికలు...?

ఇల్లందు, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి: సాధారణంగా ఒక పార్టీలో ఉండి అప్పటి పరిస్థితుల వల్ల ఇతర పార్టీలోకి వెళ్లడం సర్వసాధారణం. కానీ ఆ పార్టీలో ఈమడ లేక అంతలా స్వేచ్ఛ లేకపోవడంతో ఇక వేరే ప్రత్యామ్నాయం లేక తిరిగి సొంత గూటికి వెళ్లడం జరుగుతుంది. ఇదే కోవలో గత మున్సిపల్ ఎన్నికలు, ఎమ్మెల్యే ఎన్నికలు, ఇతర సందర్భాల్లో సిపిఐ నుంచి బిఆర్ఎస్ లోకి వలసలు కొనసాగిన విషయం తేలిసిందే. కానీ ఆ బిఆర్ఎస్ పార్టీలో సరైన గుర్తింపు, ప్రాతినిధ్యం లేకపోవడంతో ఇక సొంత గూడైనా సిపిఐ పార్టీలో చేరెందుకు సిద్ధమయ్యారని తెలుస్తుంది. ఇక సింగరేణి కార్మికులు మేము సైతం అంటూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) లో భారీగా చేరేందుకు రెడీ అయ్యారని సమాచారం. నేడు పాత బస్టాండ్ వద్ద గల ఐత ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఐ ఇల్లందు జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా సమక్షంలో ఎర్ర జెండా కప్పుకొనున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఏ పార్టీలోకి వెళ్లినా కానీ అక్కడ పరిస్థితిల ప్రభావం వల్ల తిరిగి సొంత పార్టీలోకి రావడాన్ని ఆ పార్టీ వారిని ఆహ్వానించడంతో ఇల్లందులో కొంత రాజకీయ చర్చకు దారి తీయడం మాత్రం వాస్తవం. ఆ సిపిఐ పార్టీ వారికి ఎలాంటి ప్రాధాన్యత ఇస్తుందో వేచి చూడాల్సిందే.

ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో ఉత్తమ ఉపాధ్యాయడికి ఘనంగా సన్మానం

ఆళ్ళపల్లి. సెప్టెంబర్28.ప్రజాజ్యోతి

ఆళ్ళపల్లి మండలం జాకారం మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తున్న మహమూద్ పాషా ఇటీవల హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ అమృతరావు ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు శనివారం ఆళ్ళ పల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో అవార్డు గ్రహీత పాషా ని శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సంధ్భంగా ఎస్ ఐ.రతీష్ మాట్లాడుతూ %%% తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మూడు రాష్ట్రాలకు చెందిన వెయ్యి మంది ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డు ఇస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పాషా మాత్రమే ఎన్నిక కావడం సంతోషకరమని పేర్కొన్నారు . జాకారం పాఠశాలలో అంకిత భావంతో పనిచేస్తూ ,

ఏజెన్సీలో ఆదివాసీ పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న పాషా లాంటి వారు నూటికో కోటికో ఒకళ్ళు వుంటారని, నైతిక విలువల్లో ఎవరెస్ట్ అంత గొప్ప వారని , అలాంటి పాషా ఆళ్ళపల్లి మండలం లో ఉండటం అభినందనీయమని అన్నారు . అయన చేస్తున్న ప్రకృతి , పర్యావరణ సేవలకు గాను ప్రపంచ పర్యావరణ సంస్థ వారు తెలంగాణ స్టేట్ గ్రీన్ రేంజర్ కో ఆర్డినేటర్ గా నియమించడం హర్షణీయమని కొనియాడారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆళ్ళపల్లి ఏ ఎస్ ఐ వెంకటరెడ్డి, వెంకటేశ్వరరావు, హెచ్ సి క్రిష్ణమూర్తి, రాజేశ్వరరావు, చంద్రశేఖర్, పీ సీ ఎం శ్రీనివాస్, ఉపేందర్ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి ఇంట్లో ఈడి దాడులు బీజేపీ రాజకీయ కుట్ర

– పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు

పాల్వంచ, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి : తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఈడి దాడులు కేవలం బీజేపీ ఆడుతున్న రాజకీయ కుట్ర అని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు విమర్శించారు. శనివారం పాల్వంచ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో నూకల రంగారావు కాంగ్రెస్ నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ..ఈడీ

దాడులు బీజేపీ రాజకీయ కుట్ర అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న పెద్దలపై దాడులు చేసి బీజేపీ భయపెట్టాలని చూస్తుందని, బీజేపీ వ్యతిరేక పక్షాలపై నిరంతరం ఈడి దాడులు చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కర్ణాటకలో కూడా బీజేపీ ఇదే తరహాలో ముందుకు సాగిందని, డీకే శివప్రసాద్ పై కూడా ఇలానే దాడులు ప్రయోగం చేశారు అని తెలిపారు. కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లను కూడా వదలకుండా కేంద్రంలోని బీజేపీ ఈడి దాడులు చేయించింది అని తెలిపారు. ఈడీ దాడులతో కాంగ్రెస్ కు ఏ విధమైన నష్టం జరగదని, రానున్న హర్యానా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ తో గెలవడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు శ్రమిస్తున్నట్లు నూకల రంగారావు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎల్డిఎమ్ కోర్దినేటర్ బద్ది కిషోర్, ఎస్సీ సెల్ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు పెంకి శ్రీనివాసరావు, పాల్వంచ రూరల్ ఓబిసి అధ్యక్షుడు కట్టా సోమయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాము నాయక్, మైనారిటీ కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ దస్తగిరి, నాయకులు సాంబయ్య, చాంద్, హుస్సేన్ నాయక్, జల్లారపు నాగేశ్వరరావు, వేమా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా..!

–కన్నెత్తి చూడని రెవెన్యూశాఖ అధికారులు...?
–ఇసుక రవాణాకు పోలీసులు కొమ్ము కాస్తున్నారా...?

టేకులపల్లి, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి : టేకులపల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకే కాకుండా ఇల్లందు, కొత్తగూడెం పట్టణాలకు అక్రమ ఇసుక తరలింపు జోరుగా

కొనసాగుతుందనే ప్రచారం జరుగుతుంది. మండలంలోని బొమ్మనపల్లి, శంభునిగూడెం, సంపత్ నగర్, కిష్టారం, గంగారం పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుక రవాణా ట్రాక్టర్ లతో కొనసాగుతుందనే సమాచారం. ఇంతలా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే అటు వైపు రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు దృష్టి సారించకపోవడంతో అక్రమాదారులు తమదైన శైలిలో అక్రమ దందాను కొనసాగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అధికారులకు మంచి, చెడ్డ ఇసుక అక్రమ రవాణాదారులు ఏమైనా లోపాయికారి ఒప్పందం చేసుకున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు ట్రాక్టర్లు పట్టుకొని నామమాత్రపు కేసులు పెట్టడం, దానివల్ల త్వరగా బయటపడటం వల్ల మమ్మల్ని పట్టుకుంటే వెంటనే బయటికి వస్తాం లే అనే ధోరణిలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ప్రతిరోజు తెల్లవారుజామున 3 గంటల నుండి ఒకేసారి 30 నుంచి 50 ట్రాక్టర్లు ఇసుక అక్రమ దళారులు తరలించడం ప్రజానీకాన్ని ఆశ్చర్యపరుస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ కార్యాలయం, పోలీస్ స్టేషన్ల ముందు నుంచే ఈ ట్రాక్టర్లు వెళ్తుంటాయనేది వాస్తవం. అటు బొమ్మనపల్లి వద్ద ఫారెస్ట్ చెక్ పోస్ట్ ముందు నుంచి వస్తున్న కానీ వారు సైతం దృష్టి సారించడం లేదనే ఆపవాదు లేకపోలేదు. ఇలా పలు శాఖల బాధ్యులు నిర్లక్ష్యంగా, చూసి చూడనట్లుగా వ్యవహరించడం వల్ల ఇక వీటి రవాణాకు కళ్లెం వేసే వారెవ్వరూ లేరా అని మండల ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా గతంలో కంటే ఇసుక రేటును పెంచి అమ్మడంతో సామాన్య ప్రజలు ఇసుకను కొనాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి ఇంటి నిర్మాణాలు చేపట్టే వారు ఇబ్బందులు గురికాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

జాషువా జీవిత పోరాటాలకు స్ఫూర్తి

ఇల్లందు, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి: మహా కవిత పోరాటాలకు స్ఫూర్తిదాయకమని కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ

ప్రొఫెసర్ బన్న అయిలయ్య పేర్కొన్నారు. శనివారం ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, జాషువా సాహిత్య వేదిక ఖమ్మం, ఇల్లందు, టేకులపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,ఇల్లందు సాహితి జూనియర్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రం జాషువా జయంతి వేడుకలను కళాశాలలో ఏర్పాటు చేయడం గర్వకారణమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు సాహిత్య ప్రేరణకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. గుర్రం జాషువా జీవితం అవమానాలతో ప్రారంభమై అందనంత అందలాన్ని అలంకరించిన మహాకవి అని విద్యార్థులు చిన్న చిన్న విషయాలకే నేడు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అది జీవితం కాదని, సమాజంలో బలహీన వర్గాల కుటుంబంలో జన్మించిన జాషువా తల్లిదండ్రులు కానీ జాషువా కానీ ఆనాడు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. కానీ వారు ఆనాటి సమాజాన్ని ఎదిరించి మహనీయులుగా నిలిచినటువంటి నేపథ్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు భవిష్యత్తు కోసం పునాదులను నిర్మించుకోవాలని కొనియాడారు. జాషువా అన్నట్లు సుకవి జీవించు ప్రజల నాలుకలందు అనే వాక్యం ఆయన జీవితానికి సార్థకత తీసుకువచ్చిన పదమని తెలిపారు. అసమానతలు లేని సమాజాన్ని చూడాలన్న జాషువా కోరిక నెరవేరే కాలం ఇంకా

దూరంలోనే ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. జాషువా జీవితం విద్యార్థులకు మార్గదర్శకం, సమాజ శ్రేయస్సు కొరకై విద్యార్థులు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. వై. చిన్నప్పయ్య, పరకాల తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ మోరె జాషువా, ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. రామలింగేశ్వరరావు, సాహితీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంసి. నాగిరెడ్డి, జాషువా సాహిత్య వేదిక అధ్యక్షుడు మువ్వా శ్రీనివాసరావు, కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్. విజయకుమారి, జాషువా సాహిత్య వేదిక సభ్యులు జయ వాసు, షేక్ నయీమ్ పాషా, కొండ్రు బ్రహ్మం, పి. సుధారాణి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

30న పిసి జ్యువెలర్స్ లిమిటెడ్ బోర్డు సమావేశం

జూబ్లీహిల్స్, సెప్టెంబర్28(ప్రజాజ్యోతి) :
పిసి జ్యువెలర్ లిమిటెడ్ భారతదేశంలో అగ్రగామిగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆభరణాల రిటైల్ రంగంలో ఒకటిగా నిలిచిన సంస్థ బోర్డు సభ్యులు సెప్టెంబర్ 30న సమావేశం కానున్నారని ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం వారు హైదరాబాద్ లో మాట్లాడుతూ.. ప్రస్తుత ఈక్విటీ షేర్ల విభజన, డైరెక్టర్ల బోర్డు ద్వారా నిర్ణయించబడుతుందని, కంపెనీ మెమోరాండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పు ఉంటుందని తెలిపారు. కంపెనీ సమర్పించిన వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటిఎస్) ప్రతిపాదనకు కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తన ఆమోదాన్ని తెలియజేసినట్లు కంపెనీ ప్రకటించిందని, కంపెనీ బకాయిలు చెల్లించడానికి ఓటిఎస్ ని ఎంచుకుందని, ఆమోదించబడిన ఓటిఎస్ నిబంధనలు ,షరతులు సెటిల్మెంట్ కింద చెల్లించవలసిన నగదు ఈక్విటీ భాగాలు, సెక్యూరిటీల విడుదల,తనఖా పెట్టిన ఆస్తులు మొదలైనవి ఉంటాయని పేర్కొన్నారు. ఆదాయపు పన్ను శాఖ నుండి రూ. 67.54 కోట్ల వాపసు సెప్టెంబర్ 06న తన ఖాతాలో జమ చేయబడిందని కంపెనీ నివేదించినట్లు పేర్కొన్నారు. రూ.2705 కోట్ల వరకు నిధుల సమీకరణకు బోర్డు ఆమోదం తెలిపిందని గతంలో కంపెనీ ప్రకటించిందన్నారు.

30న స్టాక్ విభజనను స్పిల్ బోర్డు సభ్యుల పరిశీలన

ఖైరతాబాద్, సెప్టెంబర్28(ప్రజాజ్యోతి) :
కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ రంగంలో ప్రముఖ పేరొందిన సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ ఈక్విటీ షేర్ల సబ్-డివిజన్ స్ప్లిట్ ప్రతిపాదనను పరిశీలించేందుకు సెప్టెంబర్ 30న తమ బోర్డు సమావేశమవుతుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల కంపెనీ ఒక కొత్త అనుబంధ సంస్థ సుదర్శన్ మావెన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ ను చేర్చిందని,ఈ అనుబంధ సంస్థ ప్రధాన లక్ష్యం అన్ని రకాల ఔషధాలు, ఆరోగ్య సంరక్షణ, ఆయుర్వేద ఆహార సప్లిమెంట్ ఉత్పత్తులను తయారు చేయడం, రూపొందించడం, ప్రాసెస్ చేయడం, అభివృద్ధి చేయడం, మెరుగుపరచడం, దిగుమతి చేయడం, ఎగుమతి చేయడమని పేర్కొన్నారు. జూలైలో కంపెనీ ప్రమోటర్లకు కన్వర్టిబుల్ వారెంట్ల జారీ ద్వారా నిధుల సమీకరణకు కంపెనీ ఆమోదం తెలిపిందన్నారు. సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్ లిమిటెడ్ (స్పిల్), రసాయన, ఔషధ పరిశ్రమలలో ప్రముఖ పేరుగా ఎదిగిందని, దాని ప్రమోటర్లు, హేమల్ మెహతా, సచిన్ మెహతా నేతృత్వంలో సమిష్టిగా 25 సంవత్సరాల పరిశ్రమ అనుభవాన్ని కలిగి ఉన్నారని, స్పిల్ స్పెషాలిటీ కెమికల్స్, బల్క్ డ్రగ్స్‌లో బలమైన పునాదిని ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. సమగ్ర రసాయన ఔషధ కంపెనీని సృష్టించడం కోసం వారి దృష్టి సంస్థ వృద్ధికి ఆజ్యం పోసిందని, విశ్వసనీయత,నూతన ఆవిష్కరణలతో ఖ్యాతి కాంచిందని పేర్కొన్నారు.

ఎలక్ట్రానిక్ మాడ్యూల్స్ ఆర్డర్ అందుకున్న అపోలో మైక్రో సిస్టమ్స్

జూబ్లీహిల్స్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి) : ఎలక్ట్రానిక్ మాడ్యూల్స్ సరఫరా చేయడానికి అపోలో మైక్రో సిస్టమ్స్ ఆర్డర్ అందుకుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మిషన్ క్రిటికల్ అప్లికేషన్స్ కోసం కఠినమైన కస్టమ్ బిల్ట్ ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ అండ్ సాఫ్ట్‌వేర్ పరిష్కారాల రూపకల్పన, అభివృద్ధి, అసెంబ్లి పరీక్షలలో అగ్రగామి సంస్థగా, ప్రాచండ్ మునిషన్ హార్డ్‌వేర్ (ఎంప్టీ) ఉత్పత్తికి సంబంధించి టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ కోసం షార్ట్‌లిస్ట్ చేయబడినదని పేర్కొన్నారు. ఇటీవల, ఎకనామిక్ ఎక్స్‌ప్లోసివ్ లిమిటెడ్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నుండి రూ. 4.70 కోట్ల విలువైన ఆర్డర్లు అందాయి. అదనంగా, మునిషన్స్ ఇండియా లిమిటెడ్ నుండి జిఎన్ సికిట్ కోసం సంస్థ అత్యల్ప బిడ్డర్ (ఎల్1)గా ప్రకటించబడిందని, ఇది రూ. 72.26 కోట్ల ప్రాజెక్ట్. ముందుగా, సంస్థ భరత్ డైనమిక్స్ లిమిటెడ్ నుండి రూ. 10.90 కోట్ల విలువైన ఆర్డర్ పొందినట్లు ప్రకటించారు. ఈ ఆర్డర్ కింద అత్యాధునిక సాఫ్ట్‌వేర్ డిఫైన్ చేయబడిన యూనివర్సల్ హోమింగ్ సిస్టమ్ కోసం హేవీ వెయిట్ టార్పెడోస్ తయారవుతుందని పేర్కొన్నారు.

సూపర్‌పాడ్స్ ఇమ్మర్సియో టిడబ్ల్యూఎస్ పరిచయం చేసిన మివి

బంజారాహిల్స్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి) : ప్రముఖ భారతీయ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ మివి ఆడియో పరికరాల పరిశ్రమలో మొట్టమొదటిసారిగా సైలెంట్ యాడ్ ఫిల్మ్ హియర్ క్లియర్ ను ప్రారంభించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చిత్రం ద్వారా, మివి తమ తాజా ఫ్లాగ్‌షిప్ టిడబ్ల్యూఎస్ ,సూపర్‌పాడ్స్ ఇమ్మర్సియో తో తదుపరి స్థాయి స్పష్టతకు అప్‌గ్రేడ్ అయ్యేలా వినియోగదారులను ఆకర్షిస్తూ నక్క వలె స్పష్టంగా వినండి అనే సందేశాన్ని ప్రచారం చేస్తుంది. తమ తాజా ఫ్లాగ్‌షిప్ శ్రేణి టిడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్‌లు, సూపర్‌పాడ్‌లను విడుదల చేయటంతో, ప్రీమియం టిడబ్ల్యూఎస్ కేటగిరీలో 10శాతం మార్కెట్ వాటాను సాధించాలని మివి లక్ష్యంగా పెట్టుకుందని ప్రతినిధులు పేర్కొన్నారు. మివి హియర్ క్లియర్ ప్రచారం డాల్బీ ఆడియో ద్వారా ఆధారితమైన సూపర్‌పాడ్స్ ఇమ్మర్సియో ద్వారా అసాధారణమైన ధ్వని స్పష్టత, లీనమయ్యే అనుభవాన్ని అందిస్తుందని, మునుపెన్నడూ వినని సౌండ్ క్లారిటీకి అప్‌గ్రేడ్ అయ్యేలా వినియోగదారులను ప్రోత్సహిస్తుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

ఎన్ ఎస్ కే కే స్కూల్ యాజమాన్యం వరద బాధితుల పిల్లల కోసం 5000 పాఠ్యపుస్తకాలు అందజేత...

వరద బాధితులకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలి...

- ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

బాలానగర్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :
బాలానగర్ లోని ఎన్ ఎస్ కే కే హై స్కూల్ యాజమాన్యం వరద బాధితుల పిల్లల కోసం రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖకు 5000 పుస్తకాలు స్టేషనరీ సామాన్లు అందజేయడం అభినందనీయమని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి ఆదేశాల మేరకు యూత్ రెడ్ క్రాస్ (వై ఆర్ సి) కన్వీనర్ మణిదీప్ ఆధ్వర్యంలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ చొరవతో బాలానగర్ లోని ఎన్ ఎస్ కే కే హై స్కూల్ యాజమాన్యం ఇటీవల తెలంగాణ లోని ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, ఆంధ్రాలోని విజయవాడ లో సంభవించిన వరదలలో నష్టపోయిన వరద బాధిత పిల్లల కోసం 5000 పుస్తకాలు, స్టేషనరీని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖకు అందజేశారు. దీనిలో భాగంగా గత కొన్ని రోజుల నుండి హైదరాబాద్ లోని మొత్తం స్కూల్, కళాశాలల నుండి వరద బాధితుల పిల్లల కోసం రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ పుస్తకాలు, స్టేషనరీ ని సేకరిస్తున్నారు. మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సేవా భావం తో ఈ కార్యక్రమంలో భాగమైన ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ఎన్ ఎస్ కే కే పాఠశాల యాజమాన్యం, పాఠశాల హెడ్ మాస్టర్ సునీధ, మరియు సెక్రటరీ బాబుకు రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో రెడ్ క్రాస్ తో సేవా కార్యక్రమాలను చేయాలని హైదరాబాద్ జిల్లా శాఖ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరొకసారి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసింది.

జాతీయ లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకుని సత్వరం పరిష్కరించుకోవాలి: జిల్లా సేవాధికార సంస్థ చైర్మన్ కే.కుశ

గద్వాల సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జాతీయ లోక్ అదాలత్ ల సేవలను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను చట్టబద్ధంగా,శాంతియుతంగా సత్వరం పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా న్యాయమూర్తి కె. కుశ ప్రజలకు సూచించారు.శనివారం గద్వాల కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా న్యాయమూర్తి కె.కుశ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ,జాతీయ లోక్ అదాలత్ ను ఒక పండుగలా భావించాలనీ,అందరూ తమ పెండింగ్ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని ప్రజలకు తెలిపారు.లోక్ అదాలత్ వేగంగా,తక్కువ ఖర్చుతో,రెండు పక్షాల మధ్య అంగీకారంతో వివాదాలను పరిష్కరించేందుకు ఉత్తమ వేదికని తెలిపారు.ఇరవై ఏళ్ళ తరబడి కోర్టులో కొనసాగే వివాదాలను రాజీ ద్వారా తక్షణమే పరిష్కరించుకోవచ్చని వివరించారు.కోర్టు వ్యవస్థపై పెండింగ్ కేసుల భారం తగ్గించడంలో జాతీయ లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ప్రధానంగా వ్యవసాయ భూముల కొనుగోలులో వచ్చే వివాదాలు గురించి వివరిస్తూ, భూమి కొనుగోలు చేసే ముందు సర్వే చేయించడం,అలాగే రిజిస్ట్రేషన్ పూర్తి చేయించడం చాలా ముఖ్యమని తెలిపారు. భూమి కొనుగోలు విషయంలో అవగాహన లేకపోవడం వలన చాలా మంది వివాదాల్లో తలెత్తుతున్నాయని అందువల్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.“చట్టాలపై అవగాహన లేకపోవడం మినహాయింపు కాదని” అన్నారు.లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ప్రజలకు వివిధ సేవలు అందిస్తున్నామని,ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ కు నివేదన పంపి, అవసరమైన సహాయం అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. జిల్లా కోర్టు పరిధిలో ఏర్పాటు చేసిన ఈ-సేవా కేంద్రంలో ప్రజలు ఫోన్ ద్వారా వారి కేసు స్థితిని తెలుసుకోవచ్చని,కోర్టుకు ప్రతిసారి వచ్చే అవసరం లేదని వివరించారు. కోర్టు సమాచారాన్ని సులభంగా ప్రజలకు అందించే ఈ సదుపాయం ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటివరకు 5,200 కి పైగా కేసులు విజయవంతంగా పరిష్కరించడం జరిగిందని,ఈ విజయానికి పోలీసు,బార్ అసోసియేషన్, బ్యాంకు ప్రతినిధులు ఎంతో సహకరించారని తెలిపారు.లోక్ అదాలత్ వేదిక ద్వారా ప్రజలు తమ వివాదాలను చట్టపరంగా, శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అనంతరం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో వివాహ సమస్యలు, డబ్బు వివాదాలు,మరియు రాజీ ద్వారా పరిష్కారమైన కేసుల వారికి ప్రత్యేక అవార్డులు అందజేశారు. రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబానికి రూ.8,85,000 రూపాయల పరిహారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి పూజిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ డి. ఉదయ్ నాయక్,బార్ అసోసియేషన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రఘు రామ్ రెడ్డి,సెక్రటరీ షాఫీహుల్లా,పబ్లిక్ ప్రాసిక్యూటర్ వినోదాచారి,సి.ఐ నాగేశ్వర్ రెడ్డి, న్యాయవాదులు,కక్షిదారులు,కోర్టు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వ నమోదు లక్ష్యం చేరుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలో 50లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యంగా పెట్టుకోగా.. లక్ష్యానికి మించి చేయాలని దిశానిర్దేశం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి 77 లక్షల ఓట్లు, 8 ఎంపీ సీట్లు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. 77లక్షల ఓట్లు వచ్చినప్పుడు 50 లక్షల సభ్యత్వం అంత కష్టమేమీ కాదని.. అన్ని వర్గాలను కలిసి సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయని స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదుతో పాటు స్థానిక సమస్యలపై పోరాటం చేయాలని దిశా నిర్దేశర చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం తీసుకోవాల్సిన అంశాలపై జేపీ నడ్డా ఆరా తీసినట్టు సమాచారం. అలాగే ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని నడ్డా సూచించారు. పార్టీ లైన్ దాటకుండా ఎప్పటికప్పుడు.. అధిష్ఠానం నిర్ణయానికి అనుగుణంగా పనిచేయాలని నడ్డా హితవు పలికారు. పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలకు అవకాశం లేదని నడ్డా హెచ్చరించారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నేతలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని జేపీ నడ్డా ఆదేశించారు. అత్యధిక సభ్యత్వ నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయని నడ్డా స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం అంశాలపై ఆరా తీశారు. ఈ సమావేశానికి రాష్ట్ర సభ్యత్వ ఇన్‌చార్జి అరవింద్ మీనన్, సంస్థగత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, బండి సంజయ్, లక్ష్మణ్, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, కాటిపల్లి వెంకట రమణారెడ్డి హాజరయ్యారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జేపీ నడ్డాపై ఎంపీ ఈటల రాజేందర్ అసహనం వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదులో టైం గడువు విధించడం సరికాదని ఈటల రాజేందర్ అన్నారు పార్టీ అధిష్ఠానం ఇచ్చిన టార్గెట్ పూర్తి చేస్తామని ఈటల రాజేందర్ తెలిపారు.

హెజ్‌బొల్లా అధినేత అబ్బాస్ అల్ ముసావి హతం

మొదటిపేజీ తరువాయి..

ఇప్పుడు ఆ సంస్థ తీవ్ర చిక్కుల్లో పడింది. పలువురు ప్రముకులు కూడా ఇందులో హతం అయ్యారు. మరోపక్క లెబనాన్ ప్రభుత్వంలో నస్రల్లా ఎలాంటి పదవులు చేపట్టనప్పటికీ.. ఆ దేశ విధానాల రూపకల్పనలో అతడికి కీలకపాత్ర. తిరుగులేని నేతగా చెలామణీ అయిన అతడికి వారసుడు ఎవరు..? అనే చర్చ మొదలైంది. ఇజ్రాయెల్‌పై పోరాడే విషయంలో ఇరాన్, హెజ్‌బొల్లా కలిసే ముందుకువెళు న్నాయి. దాంతో తదుపరి అధిపతి ఈ రెండువర్గాల ఆమోదం ఉన్నవ్యక్తే ఉంటారని తెలుస్తోంది. ఆ గ్రూప్ రాజకీయ వ్యవహారాలను పర్యవేక్షించే హషీమ్ సఫీద్దీన్ నస్రల్లాను వారసుడిగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయని అంతర్జాతీయ మీడియా కథనాలు తెలిపాయి. అతడు హెజ్‌బొల్లాకు చెందిన జిహాద్ కౌన్సిల్ సభ్యుడు. అన్నింటికి మించి నస్రల్లా బంధువు. నాయకత్వ బాధ్యతలను అప్పగించేందుకు వీలుగా నస్రల్లా అతడిని తీర్చిదిద్దినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అలాగే ఇద్దరిలోనూ పోలికలు ఉంటాయట. అతడిని 2017లో అమెరికా ఉగ్రవాదిగా ప్రకటించింది. ఇదిలా ఉంటే.. 1992లో అప్పటి హెజ్‌బొల్లా అధినేత అబ్బాస్ అల్ ముసావిని ఇజ్రాయెల్ దళాలు హతమార్చడంతో గ్రూప్ పగ్గాలు చేపట్టినప్పుడు నస్రల్లా వయసు 32 ఏళ్లే. అతడి నాయకత్వంలో హెజ్‌బొల్లా ఇంతలా బలపడి ఉంటుందని బహుశా అప్పుడు ఇజ్రాయెల్ మిలిటరీ దళాలు ఊహించకపోవచ్చు. 2006లో లెబనాన్‌లో 34 రోజుల పాటు జరిగిన యుద్ధంలో ఇజ్రాయెల్ వెనుదిరగడంలో అతడు కీలక ప్రాత పోషించాడు. అప్పటి నుంచే ఇజ్రాయెల్‌కు బద్ధ శత్రువుగా మారాడు. గాజాలో కాల్పుల విరమణ జరిగే దాక.. ఇజ్రాయెల్‌పై తమ దాడులు ఆగవని ఇటీవల నస్రల్లా ప్రకటన చేశాడు. నస్రల్లాను అంతమొందించేందుకు ఇజ్రాయెల్ అనేకసార్లు ప్రయత్నించి.. తాజాగా విజయం సాధించింది. అతడి మరణాన్ని తాజాగా హెజ్‌బొల్లా కూడా ధ్రువీకరించింది.

గోలి శంకర్ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించిన మున్సిపల్ చైర్మన్

మావల సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)
బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త గోలి శంకర్ మృతి కార్య కర్తలను తీవ్ర మనస్థాపానికి గురి చేసిందనీ మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ అన్నారు. శని వారం మహాలక్ష్మి వాడాలో ఏర్పాటుచేసిన పెద్దకర్మ కార్యక్రమంలో గోలి శంకర్ ను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తో పాటు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ గోలి శంకర్ చిత్రపటం వద్ద పూలను సమర్పించి ఆయనను స్మరించుకున్నారు.గోలి శంకర్ తో ఉన్న స్నేహపూర్వ సంబంధాన్ని స్థానికులతో పంచుకొని బాద సప్త హృదయంతో నివాళుల ను అర్పించారు. ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటని గోలి శంకర్ అమర్ హై అంటూ ని నాదాలు చేస్తూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రోకండ్ల రమేష్ , ఇజ్జగిరి నారాయణ రంగినేని శ్రీనివాస్, పందిరి భూమన్న, దమ్మ పాల్, కొండా గణేష్. చిన్నసాయి, బుచ్చక్క తదితరులు పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ల అందజేత

నందిగామ, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):
మహిళా అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మహిళలకు ఆర్థిక పురోగతి సాధించే విధంగా తన వంతు సహకారం అందిస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. చిలుకూరు మహిళా ప్రాంగణం వారి ఆధ్వర్యంలో షాద్ నగర్ మహిళలకు గత మూడు నెలలుగా టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులలో ఆలియా సుల్తానా బేగం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించి వారికి సర్టిఫికెట్ల ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉమెన్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, టీజీ డబ్ల్యూ సి డి సి మేనేజర్ విజయశ్రీ, చిలుకూరు మేనేజర్ శైల కుమారి, ఆలియా సుల్తానా, న్యాయవాది సబియా సుల్తానా ఈ కార్యక్రమంలో శిక్షణ పొందినమహిళలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక పురోగతి సాధించే విధంగా స్వయం ఉపాధి రంగంలో అవకాశాలు వెతుక్కుంటూ ఇలాంటి గొప్ప అవకాశాలను సద్వినియోగం చేసుకున్న తీరు మంచిదని అన్నారు. మహిళలు ఆర్థిక పరిపుష్టి కలిగితేనే సమాజం బాగుపడుతుందని అన్నారు.

అన్ని సేవలు కలిపి డిజిటల్ కార్డులు

మొదటిపేజీ తరువాయి..

కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలున్నింటినీ కార్డు వెనుక పొందుపర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ డేటా ఆధారంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం కుటుంబాలను నిర్ధారిస్తామని పేర్కొన్నారు. అక్టోబర్ 2వ తేదీ నుండి పైలెట్ ప్రాజెక్ట్‌గా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ కార్డులోనే రేషన్, ఆరోగ్య, ఇతర పథకాలకు సంబంధించి లబ్దిదారుల వివరాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతి కుమారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఇతర అధికారులు పాల్గొన్నారు.

యాదాద్రి విమానగోపురానికి బంగారు తాపడం

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు బంగారు తాపడం పనుల బాధ్యతలను స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ పనులు స్వామి బ్రహ్మోత్సవాల నాటికి ముందే 2025 మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పనులను నిరంతరం పర్యవేక్షించేందుకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ చైర్‌పర్సన్‌గా, దేవాదాయ శాఖ డైరెక్టర్ కన్వీనర్‌గా ప్రభుత్వ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్ సలహాదారు, వైటీడీఏ ఉపాధ్యక్షుడు జి.కిషన్‌రావు, యాదగిరిగుట్ట దేవస్థాన కార్యనిర్వహణాధికారి, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ బంగారు తాపడం పనులను పర్యవేక్షిస్తూ సూచనలు, సలహాలివ్వనున్నారు. ఈ మేరకు బంగారు తాపడం పనులు, ఈ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు సంబంధించి రెండు వేర్వేరు ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయ అభివృద్ధి, విస్తరణ పనుల నిమిత్తం భూసేకరణకు అనుమతులను మంజూరు చేస్తూ మరో జీవో జారీ చేసింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967